02-08Pg1exHMNWJQEBPCKLT.qxd:02-08Pg1exHMNWJQEBPCKLT.qxd 1/1/02 7:05 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

2-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 182 పేజీలు: 12 వెల: 6.50





# అన్నదాతకు డబుల్ సంక్షేమం
# రెట్టింపు సంతోషం

బాబు సూపర్ 6



**సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా**
**'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకానికి నేడు శ్రీకారం**
**రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ**

గౌ॥ భారత ప్రధాని
## శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో...

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
## 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం ప్రారంభం

**వేదిక**
దర్శి, ప్రకాశం జిల్లా


**తేదీ & సమయం**
02 ఆగస్టు, 2025, 1 PM

అన్నదాత సుఖీభవ

అర్హులైన ప్రతి రైతుకు
**ప్రతి ఏటా**
**రూ.20,000**
**ఆర్థిక సహాయం**

నేడు మొదటి విడతలో
**రూ.7,000 జమ**
2వ విడత మరో రూ.7,000,
3వ విడత రూ.6,000

**గతంలో ఇచ్చిన రూ.13,500 కంటే రూ.6,500 ఎక్కువ**



**అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనం**

2-8pg2exHMNWJQET.qxd:2-8pg2exHMNWJQET.qxd 1/1/02 7:56 AM Page 1





శుక్రవారం హెలిప్యాడ్ నుంచి గూడెంచెరువు ప్రజావేదిక వద్దకు ఆటోలో బయలు దేరిన సిఎం చంద్రబాబు

# 2029కి స్టీల్‌ప్లాంట్ పూర్తి

>> సీమలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసి ఉద్యాన హబ్‌గా మారుస్తామన్నారు. శనివారం రైతు ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులను జమచేయనున్నట్లు ప్రకటించారు. ఈ రకరంగా అన్నదాతను అన్ని విధాల ఆదుకుంటున్నామని, ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ఆలోచించుకోవాలని కోరారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రాన్ని ఏమైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలికని, నిలబెట్టడం చాలా కష్టమని జగన్ హయాంలో విధ్వంసం జరిగిందన్నారు. పది లక్షల కోట్లు అప్పు చేశాడే తప్ప రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. జగన్ ఘరానా మోసగాడని విమర్శించారు. గాడిలో పెట్టడంతోపాటు సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. పి4 విధానం ద్వారా పేదలకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ల పంపిణీ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. గతంలో ఒక్క నెలలో పింఛను తీసుకోకుంటే రద్దు చేసేవారని, తమ ప్రభుత్వంలో అలా చేయడం లేదని ఇంటి దగ్గర అందుబాటులో లేనివారిని ఎక్కడున్నా వెతికి వారికి ఇచ్చే బాధ్యత తీసుకుంటున్నామన్నారు. పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో జాతీయ రహదారుల్లో గుంతలు కూడా పూడ్చలేదని, తాము అధికారంలోకి వచ్చాక రూ.2000 కోట్లతో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామన్నారు. ఏడాదిలో రూ.2000 కోట్లు రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు చెప్పారు. ఈ నెల 7వ తేదిన చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్‌కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేది నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని స్త్రీశక్తి పథకం ద్వారా అమలు చేసి మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కొవ్వూరు మహిళా ఎమ్మెల్యేపై అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమర్ధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని మందలిం చాల్సింది పోయి రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు, కార్యకర్తలు తప్పు చేస్తే వారిని మందలించాలని, సమర్ధిస్తే వారు మరింతగా రెచ్చిపోతారని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో ప్రజాసేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. అంతకుముందు హెలికాప్టర్ దిగి ఆటోలో ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, కం దుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, వరదరాజులరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, పలువురు నేతలు అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

>> ప్రకటించింది. ఆగస్టు 21 లోపు నామినేషన్ల సమర్పించవచ్చని ఈసీ ప్రకటించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ ఆగస్టు 7, నామినేషన్ల సమర్పణకు తుది గడువు ఆగస్టు 21, నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఆగస్టు 22, నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఆగస్టు 25, పోలింగ్ సెప్టెంబర్ 9 (ఉదయం 10 నుంచి సాయంత్రం 5వరకు), కౌంటింగ్‌తోపాటే ఫలితాలను వెల్లడిస్తారు. కాగా సెప్టెంబర్ 9 ఎలక్టోరల్ కాలేజ్ ఖరారు. మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎలక్టోరల్ కాలేజీ జాబితా ఖరారైనట్టు ఇప్పటికే ఇసి ప్రకటించింది. అలాగే నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఇసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. త్వరలోనే ఎలక్టోరల్ కాలేజీ జాబితా ప్రకటిస్తామని తెలిపింది. ఇక ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహణకుగాను రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పిసి మోడీ ఇటీవల నియమితులయ్యారు. న్యాయ మంత్రిత్వ శాఖను సంప్రదించడంతో పాటు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సమ్మతి మేరకు ఇసి నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్ సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు ఇదిలా ఉండగా, ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డిఎ కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. జెడియు నేత, కేంద్రమంత్రి రామ్‌నాథ్ ఠాకూర్‌ను ఎంపిక చేసే అవకాశాలున్నట్లు ప్రచారం మొదలైంది. అయితే, దీన్ని బిజెపి విశ్వసనీయ వర్గాలు తోసిపుచ్చాయి. తదుపరి ఉప రాష్ట్రపతిగా బిజెపి చెందిన నేతనే ఎన్నుకోనున్నట్లు వెల్లడించాయి. విపక్షాలు కూడా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్ట నున్నాయని ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ అనూహ్యంగా పదవికి రాజీనామా చేశారు. కాగా బీహార్‌నుంచే వచ్చిన ప్రస్తుత రాజ్యసభ ఉపఛైర్మన్ హరివంశ్‌నారాయణ్‌కే పదవి దక్కుతుందని చెపుతున్నారు. బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కేంద్రం ఈనిర్ణయం తీసుకోవచ్చని బలంగా వినిపిస్తోంది. బిజెపి వర్గాలనుంచి అయితే ఈసారి ఖచ్చితంగా బిజెపికి చెందిన వారినే ఎన్నుకోవాలని పట్టుదలతో ఉన్నట్లు పేర్కొంటున్నారు. రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ ధన్‌ఖడ్ ముందుగానే వైదొలిగారు. అనారోగ్య కారణాలతో తప్పుకుంటున్నట్లు రాష్ట్ర పతికి లేఖరాసిన ఆయన తక్షణమే రాజీనామా అమల్లోకి వచ్చేలా చూడాలని కోరారు. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదం లభించగా తాజాగా ఇసి ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది.

# భగవంత్ కేసరి

>> గ్రఫీలో హనుమాన్ సినిమా అవార్డు దక్కించుకోగా, ఉత్తమ గేయరచయితగా బలగంలో 'ఊరు పల్లెటూరు' పాటకుగాను కాసర్ల శ్యామ్ అవార్డును సొంతంచేసుకున్నారు. ఉత్తమ తమిళ చిత్రంగా పార్కింగ్‌కు అవార్డు వరించింది. తొలుత నాన్ ఫీచర్ చిత్రాల కేటగిరీ అవార్డులను కేంద్రం ప్రకటించింది.

ఉత్తమ మ్యూజిక్ దర్శకత్వంలో తమిళచిత్రం వాతి జివి ప్రకాష్‌కుమార్.

ఉత్తమ నేపథ్యయ సంగీతం : యానిమల్ హర్షవర్ధన్ రామేశ్వర్

బెస్ట్‌మేకప్: సామ్‌బహదూఊర్ (హిందీ) శ్రీకాంత్ దేశాయ్

బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్: 2018: ఎవ్విర్‌వన్ ఈజ్ ఏ హీరో (మళయాళం) మోహన్‌దాస్

బెస్ట్ ఎడిటింగ్: పూక్కాలమ్(మలయాళం)మిథున్ మురళి

బెస్ట్ సౌండ్ డిజైన్: హింది యానిమల్‌లో సచిన్ సుధాకరన్, హరిహరన్‌మురళీధరన్

బెస్ట్ స్క్రీన్‌ప్లే ఒరిజినల్: బేబి(తెలుగు) సాయిరాజేశ్ నీలం

బెస్ట్ స్క్రీన్‌ప్లే(ఒరిజినల్) పార్కింగ్(తమిళ్) రామ్‌కుమార్ బాలకృష్ణన్

ఉత్తమ సంభాషణలు: సిర్ఫ్‌ఏక బందా కాఫీహై(హిందీ) దీపక్ కింగ్రానీ

ఉత్తమ సినిమాటోగ్రఫీ: దికేరళ స్టోరీ(హిందీ) వసంతను మొహపాత్రో

ఉత్తమ నేపథ్యగాయని: జవాన్‌లో (చెలియా పాటకు శిల్పారావు

ఉత్తమ నేపథ్యగాయకుడు : బేబి (పివిఎన్ఎస్ రోహిత్)

బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్: గాంధీ తాత చెట్టు(సుకృతివేణి), జిప్సీ(మరాఠి)కబీర్‌ఖండారి నాల్-2, త్రిషథోసర్, శ్రీణివాస్ పోకలే, భార్గవ్ జగ్‌దీప్‌లు ఎంపికయ్యారు.

ఉత్తమ సహాయ నటి: ఉల్లుకు(మళయాళం) ఊర్వశి, నష్(గుజరాతి) జానకీ బోడివాలా

ఉత్తమ సహాయనటుడుగా పూకానకలం(మలయాళం), విజయరాఘవన్, పార్కింగ్(తమిళం), ముత్తుపెట్టాయ్ సోముభాస్కర్‌లను వరించింది.

ఉత్తమ బాలలచిత్రం: నాల్ (మరాఠి)

ఉత్తమ జాతీయ సమగ్రత సామాజిక విలువలచిత్రం: శామ్ బహాదూర్(హిందీ)

ఉత్తమ ప్రజాదరణ చిత్రం: రాకీ ఔర్ రాణికి ప్రేమ్‌కహానీ(హిందీ)

ఉత్తమ పరిచయ దర్శకుడుగా : ఆత్మపాంప్లెట్(మరాఠి)చిత్రం ఆశిష్ బెండే

ఉత్తమ ఫీచర్ ఫిలింగా : 12త్ ఫెయిల్

ఇక నాన్‌ఫీచర్ ఫిలింకేటగిరీలో క్రానికల్ ఆఫ్ ప్యాటీమాన్ మళయాళచిత్రం నేకల్, ఒడియాచినరతం ది సీ అండ్‌సెవెన్ విలేజెస్, కన్నడ చిత్రం సన్‌ఫ్లవర్స్ వోర్‌ది ఫస్ట్‌వన్స్‌టునో బెస్ట్ స్క్రిప్ట్ అవార్డును సొంతంచేసుకున్నాయి. బెస్ట్ వాయిస్ ఓవర్‌కు ది సేక్రెడ్ జాక్ ఇంగ్లీషు చినరతం, బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్ హిందీచినరతం ది ఫస్ట్ ఫలిమ్, ఇంగ్లీషు చిత్రం బెస్ట్ ఎడిటింగ్‌కు మూవీంగ్‌ఫోకస్,బెస్ట్ సౌండ్ డిజైన్‌కు హిందీచిత్రం దుందగిరి కేపూల్, బెస్ట్ సినిమాటోగ్రఫీకి తమిళ చిత్రం లిటిల్ వింగ్స్, బెస్ట్ డైరెక్షన్ విభాగంలో హిందీ చిత్రం ది ఫస్ట్ ఫిలిమ్, బెస్ట్ ఎడిటింగ్‌లో ఇంగ్లీస్ చిత్రం మూవింగ్ ఫోకస్,బెస్ట్ ఆర్ట్, కల్చర్ చిత్రంగా ఇంగ్లీష్ చిత్రం టైమ్‌లెస్ తమిళనాడు, బెస్ట్ బయోగ్రాఫికల్ సినిమాగా ఒడిశాకు చెందిన మాబావు, మాగావ్, లెంటినో ఓవో ఎలైట్ అన్‌ది ఈస్టన్ హారిజన్(ఇంగ్లీష్), ఉత్తమ పరిచయ దర్శకుడుగా మిజో చిత్రం మావ్ ది స్పిరిట్‌డ్రీమ్స్ ఆఫ్ చెరా, బెస్ట్ నాన్‌ఫీచర్‌ఫిలిమ్‌గా ఫ్లవరింగ్‌మ్యాన్ హిందీచిత్రానికి దక్కాయి.

## మెగా డీఎస్సీ ఫైనల్‌కీ విడుదల

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదలైందని డీఎస్సీ కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో కీని అందుబాటులో ఉంచారు. అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు.విషయం నిపుణుల బృంద ఈ అభ్యంతరాలను క్షణంగా పరిశీలించి తుదికీని రూపొందించినట్లు కన్వీనర్ తెలిపారు. ఫైనల్ కీపై ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించడంలేదని పేర్కొన్నారు.

# తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ శ్రీవారి దర్శనం కోసం శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతిభవనం సముదాయం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రి బసచేసి శనివారం వేకువజామున స్వామివారిని దర్శించుకోనున్నారు.



శుక్రవారం తిరుమల విచ్చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలుకుతున్న అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

# ఇక ఎప్పటికప్పుడే గోవిందుని దర్శనం

>> దర్శనం కల్పించే సౌకర్యం శుక్రవారం నుండి మొదలైంది. ఉదయం 10గంటలనుండి 800 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసిన తరువాత శ్రీవాణి కౌంటర్లు మూసివేస్తారు. అలాగే రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు జారీఅవుతాయి. ఈ టిక్కెట్ పొందిన భక్తులందరికీ సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌నుండి అనుమతిస్తారు. ఈ నూతన ప్రయోగాత్మక విధానం శుక్రవారం సాయంత్రం విజయవంతంగా అమలుచేశారు. ఉదయం 9.30గంటలకు కొందరు భక్తులు తిరుమలలోని అన్నమయ్యభవనం సమీపంలోని శ్రీవాణి టిక్కెట్లు జారీ కౌంటర్ వద్దకు వచ్చారు. వీరందరినీ 10గంటలకు అనుమతించడంతో సాఫీగా ,సులభంగా క్యూలైన్లలో చేరుకుని టిక్కెట్లను అందుకున్నారు. మధ్యాహ్నం 1గంటకే 800 టిక్కెట్లు జారీఅయ్యాయి. నూతన విధానం బావుందని, భక్తులు కూడా ప్రశాంతంగా,సాఫీగా వచ్చి టిక్కెట్లు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. తొలిరోజు శుక్రవారం ఉదయం భక్తులను అనుమతించే విధానం,కౌంటర్లలో సిబ్బంది టిక్కెట్లు జారీని స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షించారు. భక్తులకు చిన్నపాటి అసౌకర్యం లేకుండా నూతన కౌంటర్లు,నూతన విధానం చక్కగా అమలుచేసేలా చూస్తున్నారు .ఇది వరకు ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న శ్రీవాణి టిక్కెట్ల భక్తులను ఉదయం 10.15గంటలకు అనుమతించి మధ్యాహ్నం 12గంటల వరకు దర్శనం చేయించేవారు. ఇప్పుడు నూతన విధానంలో ప్రయోగాత్మకంగా ఉదయం టిక్కెట్లు అందుకున్న భక్తులకు సాయంత్రం ఏడుకొండలస్వామి దర్శనం చేయించేలా అమలుచేస్తున్నారు. ఏరోజుకారోజు శ్రీవాణి టిక్కెట్లు జారీచేస్తారు. వారందరికీ సాయంత్రం 4.30గంటలకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పిస్తారు. 10గంటల నుండి టిక్కెట్లు జారీముగిసే వరకు అందుబాటులో ఉన్న శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్ల సమాచారాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేస్తున్నారు.

# కొత్త ఎక్సైజ్ విధానంపై చర్చలు

>> కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ప్రస్తుతం అమలులో ఉన్న 2022-25 బార్ పాలసీపై సమగ్రంగా వివరించారు. ప్రస్తుత పాలసీ క్రింద రాష్ట్రంలో 840 స్టాండలోన్ బార్లు, 50 స్టార్ హోటల్స్, మైక్రోబ్రూరీస్ లాంటి సంస్థలకు లైసెన్సులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే 44 బార్ లైసెన్సులు గడువు ముగిసిన తర్వాత రిన్యువల్ కాలేదని తెలియజేశారు. పక్కటి రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ మరియు కేరళల బార్ విధానాలపై పోలికలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. సాధారణ పరిపాలన (రాజకీయం), ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా వివిధ సంఘాల నుంచి వచ్చిన అభిప్రాయాలను మంత్రులకు వివరించారు. రాష్ట్ర వైన్ డీలర్లు, స్టార్ హోటల్‌ల అసోసియేషన్‌లు, హోటల్ యజమానుల సమాఖ్యల నుండి వచ్చిన వినతులను సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు. గతంలో పాటించిన బార్ లైసెన్సింగ్ విధానాలు, వాటి ప్రభావం, కొత్త విధానాల్లో ఆర్థిక ప్రయోజనాలు ఎలా ఉండబోతున్నాయన్నదాని గురించి వివరించారు. ఎక్సైజ్‌శాఖ మరింతగా ఆలోచించి, పాలసీ రూపకల్పనను ముందుకు తీసు కెళ్తుందని ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. తదుపరి సమావేశంలో నూతన విధానాన్ని సమీక్షించి, తుది నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు. ఈ సమావేశానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అదనపు కమిషనర్ దేవకుమార్, జాయింట్ కమిషనర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

02-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.7.23
విశాఖ పూర్తి
వర్జ్యం : ఉ.9.57-11.44
దు.శె.5.49-7.28
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** తండ్రి తరపు నుండి ఆస్తి లాభం పొందే సూచన, కోర్టు వివాదాలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ఆటంకాలు తొలుగుతాయి.

**మిథునం:** కష్టానికి ఫలితం దక్కుతుంది. పెండింగ్ పనులు పూర్తికాగలవు. పట్టుదలతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణాలు వాహనాలు కొనుగోలు ప్రయత్నాలు సాగిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**కన్య :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** షేర్లు, భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** కొత్త ఒప్పందాలలో తొందరపాటు వద్దు. కుటుంబసభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** వ్యవహారాలు నిదానంగా పూర్తిచేస్తారు. సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగులకు కొంత ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**మీనం :** నూతన పరిచయాలు పెరుగుతాయి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన ధైర్యంతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 3 కీలక జాతీయ రహదారులు అనుసంధానం

>> గురించి బందరు ఎంపీ బాలశౌరి స్పెషల్ రిపోర్టుని రూపొందించి కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి వివరించారు. కృష్ణా జిల్లాలో ప్రస్తుతం అత్యంత ప్రమాదకర రహదారి అంటే గుడివాడ కంకిపాడు మధ్య ఉన్నదే. ఎన్‌హెచ్‌లు 165, 65, 216ఈ మూడు నేషనల్ హైవేలను కలిపే అత్యంత కీలకమైన రహదారి ఇది. గుడివాడ నుంచి విజయవాడకు వెళ్లేందుకూ ఈ రహదారి ఎంతో ముఖ్యం. ప్రస్తుతం ఇక్కడున్న ఇరుకైన రోడ్డుకి పక్కనే పంట కాలువ ఉండడం తో, ఎప్పుడూ దెబ్బతింటూనే ఉందనీ, నిత్యం వేలాదిమంది ప్రజలు తల్లడిల్లుతున్నారని కేంద్ర మంత్రి గడ్కరీకి ఎంపీ బాలశౌరి వివరించారు. అందుకే ఇక్కడ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అలైన్‌మెంట్ సర్వే సైతం పూర్తయిందనీ, వీలైనంత త్వరగా పీఎం గతిశక్తి పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఎంపీ బాలశౌరి కోరారు గుడివాడపట్టణ పరిధిలో 216బీ నేషనల్ హైవే విస్తరణ పనులకు ఈ వార్షిక ప్రణాళికలో 18.50కోట్ల రూపాయల అంచనాతో ఇప్పటికే ప్రతిపాదనలు పెట్టామనీ, వాటిని సైతం మంజూరు చేయాలంటూ గడ్కరీకి ఎంపీ బాలశౌరి విజ్ఞప్తి చేశారు. విస్తరణ జాప్యంతో వాహనదారులు నిత్యం కష్టాలు పడుతున్నారని వివరించారు. అదే విధంగా మచిలీపట్నం పోర్టు నుంచి విబీ65 జాతీయ రహదారి వరకు ప్రతిపాదించిన 18.5కిలోమీటర్ల 6 లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు 350 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గుడివాడలో విబీ165, విబీ 216బీ మధ్య అనుసంధానానికి మరో 28.53 కోట్ల రూపాయలతో డీపీఆర్‌ను మోర్త్‌కు సమర్పించామని దానిని సైతం మంజూరు చేయాలని కోరారు.మచిలీపట్నం, మంగినపూడి బీచ్‌మధ్యలో 11.07 కిలోమీటర్ల రోడ్డుని 4వరుసలుగా విస్తరించడంతో పర్యాటకానికి ఊతం ఏర్పడుతుందని ఎంపీ బాలశౌరి వివరించారు. మచిలీపట్నం పోర్టు పూర్తయితే దానికి అనుసంధానంగా 350 కోట్ల రూపాయలతోప్రతిపాదించిన 18.5 కిలోమీటర్ల 6వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి చాలా అవసరమని ఎంపీ బాలశౌరి వివరించారు. 7 అండర్‌పాస్‌లు, 4పైవంతెనల నిర్మాణం దీనిలో భాగంగా చేపట్టనున్నారు. వీటిలో ఫ్లైఓవర్ బీచ్ రోడ్డులో నిర్మించనున్నారు.

# అన్నదాతా సుఖీభవ పథకానికి నిధులు జమ

>> 831.51కోట్ల రూపాయలను రైతులకు సాయంగా అందించనుంది. అంటే ఆగస్టు 2వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.7,000 జమ చేస్తాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అందించే సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 అందిస్తామని కూటమి ఎన్నికల వేళ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. పీఎం కిసాన్ పథకంలో ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ కింద మరో రూ.14,000కలిపి అందజేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం మొదటి రెండు విడతల్లో రూ.5,000 చొప్పున, మూడో విడతలో రూ.4,000 ఇవ్వనుంది. అన్నదాతా సుఖీభవ్‌కు సంబంధించి 59,750 వినతులు నమోదు కాగా 58,464 అప్లికేషన్ లను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాల నివృత్తికి ప్రభుత్వం 155251 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో తీసుకొచ్చింది.

# ప్రకాశం బ్యారేజ్‌కి వరద ఉధృతి

>> జలాశయం గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా గురువారం రాత్రి 8 గంటలకు 297.72 టిఎంసిలుగా నమోదైంది. సాగర్ నుంచి పులిచింతలకు 2,09,404 క్యూసెక్కుల నీరు వస్తోంది. అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీకి వరద తీవ్రత కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 2,65,909 క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు విడుదల చేస్తున్నారు.కృష్ణానదిలో వరద స్థిరంగా కొనసాగుతోందని, ముప్పేమీ లేదని, అయినా జిల్లా అధికార యంత్రాంగాన్ని, నదీ పరివాహకంలోని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని కలెక్టర్‌లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతోందని, రానున్న రెండు రోజుల్లో ప్రకాశంబ్యారేజీకి మూడు లక్షల క్యూసెక్కుల నీరువచ్చే అవకాశం మాత్రమే ఉందని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మొద్దని హితవు పలికారు.

## రిమాండ్ పొడిగింపు

>> ఎక్కడెక్కడ కలిశారో అక్షాంశాలు, రేఖాంశాలతో సహా తేల్చింది. ఈ వివరాల్ని ప్రాథమిక అభియోగపత్రంలో పొందు పరిచింది. మద్యం డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి రాజ్ కెసిరెడ్డి, ఆయన అనుచరులు ప్రతినెలా 50 నుంచి 60కోట్ల రూపాయలు వసూలు చేసి ఎంపీ మిథున్ రెడ్డి,విజయసాయిరెడ్డి, గోవిందప్ప బాలాజీలకు అందజేసే వారని, వారు ఈ డబ్బులను అప్పటి సీఎం జగన్ కు చేర్చేవారని సిట్ అభియోగపత్రంలో వెల్లడించింది. అందులో భాగంగానే మిథున్‌రెడ్డి, గోవిందప్పబాలాజీ, విజయ సాయిరెడ్డిలు రాజ్‌కెసిరెడ్డితోనూ, ఆయన నిర్వహించే ముడుపులవసూళ్ల నెట్‌వర్క్ సభ్యులతోనూ భేటీ అవుతుండేవారని సిట్ ప్రాథమిక చార్జీషీట్‌లో స్పష్టం చేసినట్లు సమాచారం.

## 'అన్నవరా'నికి గ్రహణం?

>> పౌష్టి కాహారం, మౌలిక సదుపాయాలు అరకొరగా ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో గల కిర్లంపూడి సత్రంలో ఈ నెల 25తేదీ నుండి మైసూరు దత్తపీఠం ఆధ్వర్యంలో నవకోటి దత్త యాగం నిర్వహిస్తున్నారు. ఈ యాగంలో వేద విద్యార్థులు పాల్గొంటున్నారు. ఆహారం అక్కడే తీసుకొని తిరిగి పాఠశాలలోనే బస చేస్తున్నారు. బుధవారం వారు తీసుకున్న ఆహారంలో మిరియాల చారు వికటించడంతో 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడంతో తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. గత ఏడాది జులై నెలలో వేద పాఠశాల చుట్టూ గడ్డి మొలవ కుండా గడ్డి మందు పిచికారీ చేసినప్పుడు ఆ వాసనకు కొందరు వేద విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన అప్పట్లో సంచలనమైంది.

**కోలుకుంటున్న వేద విద్యార్థులు: దేవాదాయ కమిషనర్, చైర్మన్, ఈఓ పరామర్శ:** తుని ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుచున్న వేధ విద్యార్థుల ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు డిఎం అండ్ హెచ్వో జె. నరసింహ నాయక్ తెలియజేసారు. రాష్ట్ర దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ శుక్రవారం తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న వేధ విద్యార్థులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసారు. మెరుగైన వైద్య సేవలు అందజేయాలని డాక్టర్లకు సూచించారు.అక్కడే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రు లను ఓదార్చి ధైర్యం చెప్పారు. విద్యార్థులకు అందజేసే ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ద వహించాలని ఈఓకు సూచించారు. అనంతరం సత్యగిరి పైగల వేద పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందుచున్న సదుపాయాలు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీర్ల సుబ్బారావు,ఆర్జెసి త్రినాధరావు తదితర అధికారులు ఉన్నారు.

**చైర్మన్ పరామర్శ:** దేవస్థానం చైర్మన్ రాజా ఐవి రోహిత్ శుక్రవారం తుని ఏరియా ఆసుపత్రి లో ఉన్న వేద విద్యార్థులను పరామర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.అన్నవరం దేవస్థానంలో అధికారుల పర్యవేక్షణ కొరవడటం తోనే రోజుకో సమస్య బయటపడి గ్రహణం పట్టినట్లు తయారవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా ఈవో పాలన పర్యవేక్షణ కొరవడటం వల్లనే ఈవిధంగా తయారయ్యిందని గతంలో ఎన్నడూ ఆలయంలో అప్రతిష్టకు గురైన సంఘటనలు పెద్దగా కనిపించడంలేదని కానీ ప్రస్తుతం గత రెండు నెలలుగా రోజు కో సమస్య అన్నట్లుగా బయటపడుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో జరిగిన సంఘటనలపై స్థానిక ప్రజాప్రతినిధి,జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా మంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా అధికారులు స్పందించక పోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

# కుట్రలు తిప్పికొట్టాలి

### ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మంచి చేసేలా పాలన అందించాల్సిన బాధ్యత మాది.. దాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ అధ్యక్షులు, జోనల్ కోఆర్డినేటర్లు, రైతుసంఘం నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్సులో రేపు ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ పథకంతో పాటు సుపరిపాలనలో తొలిఅడుగు వంటి అంశాలపై పార్టీ యంత్రాంగానికి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. సింగపూర్ పర్యటన విశేషాలను వివరించారు. వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.."చెప్పిన విధంగా హామీలు అమలు చేస్తున్నాం. శనివారం నుంచి అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం అమలు చేస్తునామన్నారు.

## బనకచర్లను అడ్డుకొని తీరుతాం

### కేంద్రం సపోర్టు ఉన్నదనే లోకేష్ మాటలు: హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 1:** కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి అని ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏదో లోపాయికారి ఒప్పందం చేసుకున్నందువల్ల వారు మాట్లాడటం లేదని ఆయన ఆరోపించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవట్లేదని పేర్కొన్నారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామన్నారు. గోదావరి -బనకచర్ల అజెండాలో ఉంటే తాము ఉమ్మడి రాష్ట్రాల సమావేశానికి రాబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి లేఖ రాస్తే, ముఖ్యమంత్రి, అధికారులు మాత్రం ఇటీవల హాజరయ్యారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి... మొదటి అంశమే బనకచర్ల ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొని, కమిటీ వేయడానికి అంగీకరించారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ధైర్యం చూసుకొని లోకేశ్ బనకచర్ల కట్టి తీరుతామని చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బనకచర్లపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మౌనం కారణంగానే చంద్రబాబు బనకచర్లపై బుల్డోజింగ్ విధానంతో వెళుతున్నారని విమర్శించారు. మేం బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతుంటే, అసలు బనకచర్ల కడితే కదా అడ్డుకునేది అని రేవంత్ రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నట్లుగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బనకచర్లపై లోకేశ్ బరితెగించి మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి గురు దక్షిణ చెల్లించే పనిలో ఉండగా, ఢిల్లీలో పీఠాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీ మౌనంగా ఉంటోందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఏపీ అడ్డుకోలేదని లోకేశ్ అంటున్నారు. కానీ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చంద్రబాబు 7సార్లు లేఖలు రాశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చిల్లు పెడతామంటే చూస్తూ ఊరుకోమన్నారు.

## 70 దేశాలకు సుంకాలు పెంచిన ట్రంప్ పాకిస్థాన్‌కు తగ్గింపు!

**వాషింగ్టన్, ఆగస్టు 1:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. దాదాపు 70 దేశాలపై ఉన్న సుంకాలను పెంచారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఇందులో సిరియాపై అత్యధికంగా 41 శాం టారిఫ్‌ను విధించారు. కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ఇప్పటికే ఉన్న 10 శాతం సుంకాలకు అదనంగా 40 శాతం జత చేశారు. ఇక, భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించారు. అయితే, పాకిస్థాన్ దిగుమతులపై 29 శాతంగా ఉన్న టారిఫ్‌లను 19 శాతానికి తగ్గించడం గమనార్హం. ఇక జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై 10 శాతంసుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.పరస్పర సుంకాల నేపథ్యంలో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన సుంకాలను సవరించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి.

2-8Pg3exHMNWJQET.qxdo/p:2-8Pg3exHMNWJQET.qxd 1/1/02 8:07 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
2-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 182 పేజీలు: 12 వెల: 6.50

పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

సప్తగిరుల్లో పచ్చదనం పెంపుపై దృష్టి 5లో


ఉత్తమ నటులు: షారుఖ్ ఖాన్ (జవాన్)


ఉత్తమ నటుడు: విక్రాంత్ మస్సే (12 ఫెయిల్)


ఉత్తమ నటి : రాణి ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే)


ఉత్తమ దర్శకుడు: సుదీప్తో సేన్ (ది కేరళ స్టోరీ)

## ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి

### టాలీవుడ్‌కు 7 జాతీయ అవార్డులు

71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** కేంద్ర ప్రభుత్వం 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను ప్రకటించింది. జాతీయ ఉత్తమ చిత్రంగా 12త్‌ఫెయిల్‌ను ఎంపికచేసింది. జాతీయ ఉత్తమనటుడి అవార్డుకుగాను ఇద్దరికి ప్రకటించింది. షారూక్‌ఖాన్‌కు జవాన్ చిత్రానికిగాను లభించింది. అలాగే 12త్ ఫెయిల్ చిత్రంలో హీరో విక్రాంత మస్సేకు


ఉత్తమ తెలుగు చిత్రం: భగవంత్ కేసరి


ఉత్తమ యాక్షన్ స్టంట్ కొరియోగ్రఫీ: హనుమాన్


ఉత్తమ బాలనటి: సుకృతి వేణి (గాంధీతాత చెట్టు)

ఉత్తమ నటుడి అవార్డులు వరించాయి. ఉత్తమనటిగా హిందీచిత్రం మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వేలో నటించిన రాణిముఖర్జి ఎంపికయ్యారు. ఉత్తమ తెలుగుచిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్‌కేసరికి అవార్డు వరించింది. ఉత్తమ యాక్షన్ స్టంట్ కొరియో >>2


మారిన శ్రీవాణి టికెట్ల జారీ

## ఇక ఎప్పటికప్పుడే గోవిందుని దర్శనం

**తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఆలయం లోపల మరింత దగ్గరగా (కులశేఖరపడి–మొదటిద్వారం వద్దనుండి)దర్శనం చేసుకునే సదుపాయం శ్రీవాణి బ్రేక్‌దర్శనాల టిక్కెట్ భక్తులకు కల్పిస్తోంది. 10,500 రూపా యలు చెల్లించి అందుకున్న ఈ టిక్కెట్లతో ఏరోజుకారోజే భక్తులకు >>2



## సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

### షెడ్యూలు విడుదల చేసిన ఇసి

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9నఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ నిర్వ హించనున్నట్లు పేర్కొంది. ఈమేరకు వచ్చే నెల 9న ఉదయం 10నుంచి సాయం త్రం 5 వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపింది. ఇందుకోసం ఆగస్టు 7న ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు >>2

# 2029కి స్టీల్‌ప్లాంట్ పూర్తి

### సీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

15 నుండి మహిళలకు ఉచిత బస్సు

కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లు

జమ్మలమడుగు ప్రజావేదిక సభలో సిఎం చంద్రబాబు


శుక్రవారం గూడెంచెరువుగ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్న సిఎం చంద్రబాబు

**కడప, ఆగస్టు1, ప్రభాతవార్త బ్యూరో:** వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. శుక్రవారం జమ్మలమడుగు మండలం గూడెంచెరువులో పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం గతంలో ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారని, సీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఇతర ప్రాంతాలవారు ఇక్కడకికి వచ్చేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు. గత మహానాడులో ప్రకటించిన విధంగా స్టీల్‌ప్లాంట్ నిర్మాణం పనులు జిందాల్ సంస్థ ఆధ్వర్యంలో మొదలుపెట్టామని, 2029 నాటికి పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. మొదటి విడతలో రూ.450 కోట్లు, రెండవ విడతలో 11850 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. దీని ద్వారా కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతా యన్నారు. సీమలో ప్రస్తుతం వర్షాలు తక్కువగా ఉన్నప్పటికి జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయని తెలిపారు. గండికోట ప్రపంచంలోనే సుందరమైన ప్రాంతమని, రూ.80కోట్లతో పనులు ప్రారంభించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని, ఒంటిమిట్ట, పెద్దదర్గా, గండికోట కారిడార్ ఏర్పాటు చేసి పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతామని సిఎం స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆలోచన విధానంతోనే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం కలిగిందన్నారు. హెచ్‌ఎంఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్, ఎస్ఆర్‌బిసి, తెలుగుగంగ ప్రాజెక్టులను తెలుగుదేశం పార్టీ హయాంలోనే చేపట్టామని తెలిపారు. సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, గ్రీన్‌ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పనున్నట్లు తెలిపారు. రూ.3800 కోట్లతో 3900 క్యూసెక్కుల నీటిని హంద్రీనావా కాలువలకు అందిస్తామని చెప్పారు.2014–19 మధ్య కాలంలో నీటి పారుదల రంగానికి రూ.12200 ఖర్చు చేశామన్నారు. శ్రీశైలం దగ్గర నుండి సముద్రంలోకి వెళ్లే నీటిని వినియోగించుకుంటే ఏపి,తెలంగాణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గోదావరినది ద్వారాఏడాదికి 2000 టిఎంసిల నీరు సముద్రంలోకి వృధాగా పోతుందని, వీటిని వినియోగంలోకి తీసుకొస్తే ఉభయరాష్ట్రాలకు ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అంతేగాక రాయల >>2

### 3 కీలక జాతీయ రహదారులు అనుసంధానం

## రూ.600కోట్లు కేటాయింపునకు కేంద్రం అంగీకారం

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలకమైన మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి రూ.600కోట్లతో అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం తెలిపారు.దీంతో దశాబ్దాలుగా కృష్ణాజిల్లాలో అత్యంత కీలక రహదారులకు మోక్షం లభించనున్నది.,కంకిపాడు నుంచి గుడివాడ మధ్యలో 27 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే పనులు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద 600కోట్ల రూపాయలతో నిధులను ఈ రహదారి కోసం మంజూరు చేసేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం తెలిపారు. విజయవాడ నుంచి గుడివాడకు చేరుకునేందుకు అత్యంత కీలకమైన ఈ రోడ్డు ప్రాధాన్యం >>2

# ప్రజాప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు

### మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెనకేసుకొస్తున్న జగన్: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాక, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి, ఆనాటి ప్రతిపక్ష పార్టీ నేతలను, సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసి, 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓటమి చెందటం వలన ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికి మతి భ్రమించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు.ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒకప్రకటన విడుదల చేసారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందిస్తూ ఉంటుంటే అది చూసి ఓర్వలేక, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వంపై జగన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను లూటీ చేసి, వేల కోట్లు దోచుకున్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు తన అసలైన రూపాన్ని మరోసారి బయటపెట్టారని అన్నారు. రాష్ట్ర మంత్రుల ఇళ్లపై దాడులు చేయండి అనే పిలుపు ఇచ్చిన జగన్ హత్యా రాజకీయాలకే ప్రాతినిధ్యం వహిస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో జరిగిన విపరీతమైన అవినీతిని ప్రజలు మర్చిపోలేరని, ప్రభుత్వ శాఖలన్నింటినీ తన దొంగ రాజకీయాలకు వాడుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకునే దిశగా రాజకీయ అరాచకాన్ని ప్రోత్సహిస్తున్నాడని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలను వెనక్కి తొక్కి, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, ఉద్యోగాలు, అభివృద్ధిని మట్టికరిపించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికీ గుర్తుండిపోయే దాడుల రాజకీయాలను జగన్ రెడ్డి ప్రోత్సహించాడని,అందుకే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసారని అన్నారు. గతంలో విశాఖ స్టీల్ ఫ్యాక్టరీను కాపాడిన కార్యకర్తలపై దాడులు చేయించి, హిందూపురం, మంగళగిరి, భీమవరం తదితర చోట్ల ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయించిన గుండా జగన్ రెడ్డి అని మండిపడ్డారు. మీడియా, సోషల్ మీడియా వేదికల్లో ప్రజల స్వేచ్ఛను అణచివేతకు గురిచేసిన సంగతి ప్రతిఒక్కరికి గుర్తు ఉన్నాయని, ఇప్పుడూ అదే ముద్రతో తిరిగి దాడుల రాజకీయాన్ని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు అని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డికి, ఆయన పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారు. కూటమిని గెలిపించి, అభివృద్ధికి, సంక్షేమానికి ఓటు వేశారు. అయినా తన పరాజయాన్ని జీర్ణించుకోలేని జగన్, ఇప్పుడు అశాంతిని రెచ్చగొట్టే కుట్రలు చేస్తుండటం దురదృష్టకరం. జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని పరిస్థితి తలెత్తుతుందన్నారు. అవినీతి పరులను, దొంగలను, బెట్టింగ్ ఆడే వారిని, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హతలేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, అవినీతి చేసి జైలు లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయిముఠా నాయకులను, రౌడీషీటర్లను, మదమెక్కిస్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారంలేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు.

## అన్నదాతా సుఖీభవ పథకానికి నిధులు జమ

### 46.85లక్షల మంది రైతులకు లబ్ధి

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** పీఎం కిసాన్‌అన్నదాతా సుఖీభవ్ర పథకాన్ని ఆగస్టు 2వ తేదీన అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రకాశంజిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు ఈస్కీమ్‌ని ప్రారంభిస్తారు. రాష్ట్రంలోని 46లక్షల 85వేల 838 మంది రైతులు ఈ స్కీమ్‌ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్రవాటాగా ఒక్కో రైతుకు రూ. 5,000చొప్పున మొత్తం 2,342.92కోట్ల రూపాయలు రైతులఖాతాల్లో ప్రభుత్వం నేరుగా జమచేయనుంది. అర్హులైన రైతులందరికీ అన్నదాతా సుఖీభవ అందాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతో ఆగస్టు 2వ తేదీన గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు,మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలస్థాయిలో కార్యక్రమం పండుగ వాతావరణం ఉండనుంది. అన్నదాతా సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒకరోజు ముందే మనమిత్రద్వారా సందేశాలు వస్తాయి. ఇప్పటికే రైతుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది. వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబర్ తప్పుగా ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలి. జాబితాలో రైతుపేరు లేకపోయినట్లయితే వ్యవసాయ కేంద్రాల్లో సహాయకులను సంప్రదించాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని 46లక్షల 85వేల 838 మంది రైతులు పీఎం కిసాన్‌అన్నదాతా సుఖీభవ పథకాన్ని ద్వారా లబ్ధిపొందనున్నారు. ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.7,000జమ,దీనికితోడుగా కేంద్ర ప్రభుత్వం పీఎంకిసాన్ పథకంకింద మొదటి విడతగా రూ.2,000 చొప్పున >>2


శుక్రవారం నూతన ఎక్సైజ్ పాలసీపై అధికారులతో చర్చిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## కొత్త ఎక్సైజ్ విధానంపై చర్చలు

### 31తో ముగుస్తున్న ప్రస్తుత పాలసీ గడువు

**విజయవాడ, ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత బార్‌పాలసీ గడువు ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో, నూతన ఎక్సైజ్ విధానంపై మంత్రుల బృందం శుక్రవారం ఒక కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరి ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయం నుంచి హైబ్రిడ్ మోడ్‌లో జరిగిన ఈ సమావేశంలో రాబోయే కొత్తబార్ పాలసీ రూపకల్పన పై లోతైన చర్చ జరిగింది. సమావేశానికి ఎక్సైజ్, ఖనిజ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సెర్ప్ మరియు ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆరోగ్య, >>2

# 'అన్నవరా'నికి గ్రహణం?

### వేద విద్యార్థులకు అస్వస్థత రెండోసారి

### కొరవడిన అధికారుల పర్యవేక్షణ

### దేవస్థానం సమస్యలపై స్పందించని 'పెద్దలు'



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 1 ప్రభాతవార్త:**అన్నవరం శ్రీరమా సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే దేవస్థానానికి గ్రహణం పట్టిందా అన్నట్లు ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శానిటరీ కాంట్రాక్టర్ నకిలీ చలాన్లతో మోసగించి దేవస్థానానికి అపకీర్తి తేవడం,టోల్ గేటు కాంట్రాక్టర్ నుండి జిఎస్టీతో పాటు లక్షలాది రూపాయలు లీజు సొమ్మువసూలు చేయకుండా తాత్సరం చేయడం, ఈఓకు, సిబ్బందికి నడుమ సమన్వయం కొరవడటం,కొందరు సిబ్బంది నిబంధనలకు తిలోదకాలిచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరించడం చూస్తుంటే ఈపరిణామాలు దేనికి దారితీస్తాయోనని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో స్మార్త ఆగమపాఠశాల విద్యార్థులపై అధికారులకు శ్రద్ధకొరవడిందని విమర్శలు వస్తున్నాయి. వారు తీసుకునే >>2

### లిక్కర్‌స్కాం నిందితుల

## రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో లిక్కర్ స్కాం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. ఈ నెల 13వ తేదీ వరకు రిమాండ్ విధిస్తున్నట్లు తెలిపింది. ఈ కేసులో ఇప్పటి వరకు 12 మంది నిందితులను అరెస్టు చేశారు. అంతకుముందు నిందితుల రిమాండ్ నేటితో ముగియడంతో విజయవాడ జిల్లా జైలు నుంచి తొమ్మిది మందిని కోర్టులో హాజరుపరిచేందుకు సిట్ అధికారులు జిల్లా జైలు నుంచి కోర్టుకు తీసుకు వెళ్లారు. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, పైలా దిలీప్, వెంకటేష్ నాయుడు, బూనేటి చాణక్య, బాలాజీ గోవిందప్ప, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి నిందితులుగా ఉన్నారు. విజయవాడ జిల్లా జైలు నుంచి తొమ్మిది మంది నిందితులు, గుంటూరు జిల్లా జైలు నుంచి ఇద్దరు, రాజమండ్రి జైలు నుంచి మిథున్ రెడ్డిని కోర్టులో హాజరుపరిచేందుకు అధికారులు తీసుకువెళ్లారు. కోర్టు వీరి రిమాండ్‌ను పొడిగించింది.ఈ కేసు లోని నిందితులు, ముడుపులు వసూలు చేసే ముఠా సభ్యులతో ఎప్పటికప్పుడు భేటీ అయ్యేవారని సిట్ నిగ్గు తేల్చింది. జగన్ సన్నిహితుల్లో మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, గోవిందప్ప బాలాజీ, సీఎంవో మాజీ కార్యదర్శి కె. ధనుంజయరెడ్డి, ఓఎస్డీ పి. కృష్ణమోహన్‌రెడ్డిలు ఉన్నారు. వీరంతా తరచూ సమావేశమయ్యేవారని టెక్నికల్,సైంటిఫిక్ ఆధారాలతో సిట్ నిర్ధారించింది. ఏయేతేదీల్లో, ఎవరెవరు >>2



## ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి

**విజయవాడ ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ ప్రకాశంబ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 2,65,909 క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ అన్నిగేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి నుంచి బాపట్ల జిల్లా రేపల్లే వరకు కృష్ణా తీరప్రాంత గ్రామాల్లోని పొలాల్లోకి నీరు ప్రవేశించింది. సాయంత్రానికి వరద ప్రవాహం కొంతమేరకు తగ్గుముఖం పట్టడం వల్ల అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. సాగర్ 26క్రస్టు గేట్లను ఎత్తి 2,43,829క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ >>2

02-08pg7exHMNWJQETKR.qxdO/P:02-08pg7exHMNWJQETKR.qxd 1/1/02 7:52 AM Page 1



# 1,950 ఇందిరమ్మ ఇళ్లు రద్దు

## కేటాయించిన సెక్రటరీలపై వేటు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారికి ప్రభుత్వం భారీ షాకి చ్చింది. 1,950 మంది ఇళ్లను రద్దు చేసింది. వీరంతా బెస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తిచేసి, తొలివిడత ఆర్థిక సాయం రూ.లక్ష కోసం దరఖాస్తుచేసుకున్న సమయంలో ప్రభుత్వం వీరి ఇళ్లను రద్దు చేసింది.వీరి స్థానంలో కొత్త వారికి ఇళ్లను కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పేదవారి సొంతింట కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే.తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించగా ప్రస్తుతం అవన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఒకేసారి పెద్ద సంఖ్యలో గృహ ప్రవేశం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా. కొన్నిచోట్ల అనర్హులకు ఇళ్లు దక్కుతున్నాయి. గ్రామాల్లో పంచాయతీ కార్య దర్శులు చేస్తున్న తప్పులతో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నట్లు అధికారులు గుర్తించారు.హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో 1,950 మందిఅనర్హులు ఇందిరమ్మ ఇళ్లు పొందినట్లు వెల్లడైంది.బెస్‌మెంట్ పూర్తయిన తరువాత.. మొదటి విడతలో భాగంగా రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ 1,950 మంది అనర్హులను గుర్తించారు.దీనిపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ.. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇండ్లను రద్దు చేసి..వీరికి బదులు కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.ఇందుకు బాధ్యులైన సెక్రటరీలను సస్పెండ్ చేశాలని తెలిపారు.ఈ పథకానికి సంబందించి మొదడి విడతలో.సొంత జాగా ఉండి ఇల్లు లేని వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని ఏండీ గౌతమ్ తెలిపారు.అయితే తాజాగా చేపట్టిన తనిఖీల్లో అనర్హులుగా గుర్తించిన ఈ 1950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి.బెస్‌మెంట్ వరకు నిర్మించి వదిలేసిన వారని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు వీరి ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి దశల వారీగా పలువురు అధికారులు. ఆపై కలెక్టర్ ఆమోదం తెలిపిన తర్వాతే .. లబ్ధిదారులకు బిల్లలు చెల్లిస్తున్నామన్నారు.ఐనప్పటికి కొన్ని చోట్ల తప్పులు జరిగి..అనర్హులు కూడా ఇళ్లు పొందారన్నారు.రానున్న రోజుల్లో ఇలాంటి తప్పులు జరగకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామని గౌతమ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన నియమ నిబంధనల గురించి ఒక సర్క్యులర్ జారీ చేశారు.ఇందిరమ్మ మొబైల్ యాప్‌లో ఫొటో క్యాప్చర్ సమయంలో సెక్రటరీలు తప్పులు చేస్తున్నారని దీనిలో పేర్కొన్నారు.ఇందరిమ్మ ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో జరగాలని.. కచ్చితంగా రెండు రూమ్‌లు, కిచెన్,బాత్రూం నిర్మించాలని సూచించారు. పునాదికి ముందు వైపు, పక్కల వెంట,పై నుంచి ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు దశల వారీగా హౌసింగ్ ఏఈలు తనిఖీ చేయాలని ఆదేశించారు.

## భూదాన్ కేసులో తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా నాగారంలో భూదాన్ భూముల వివాదంపై కమిషన్ వేయాలా...? వద్దా...? అనేదానిపై తా ము త్వరలో తేలుస్తామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు దీనిపై తీర్పురు రిజర్వ్ చేసింది. మహేశ్వరం మండలం నాగారంలో సర్వే నంబర్ 181, 182, 194, 195 నంబర్లలో గల భూదాన్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఇప్పటి కే హైకోర్టులో వేరు వేరుగా పిటిషన్లు దాఖలవడం తెలిసిందే. ఈ సర్వే నంబర్లలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో పాటు కొందరు వ్యాపారులు అ క్రమంగా తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. దీనిపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారించి భూదాన్ భూముల్లో గోల్‌మాల్ జరిగిందని నిర్ధారించడంతో పాటు ఈ మేరకు హైకోర్టుకు నివేదిక కూడా ఇచ్చింది. అంబర్‌పేట్‌కు చెందిన బిర్లా మహేష్, పడమటి తాండ నివాసి రాములు భూదాన్ భూముల్లో అక్రమాలపై చాలా కాలం నుంచి పోరాడుతూ ఇదే విషయమై న్యాయస్థానాలను ఆశ్రయించడం తెలిసిందే. ఇక్కడ జరుగుతున్న భూకబ్జాలపై అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటి షన్లపై జస్టిస్ లక్ష్మణ్ విచారించి దీనిపై తీర్పును రిజర్వ్ చేశారు. ఇక్కడ అక్రమాలు జరుగుతున్న దానిపై ఎలా చేయాలనే దానిపై తాము త్వ రలో నిర్ణయం తీసుకుంటామని న్యాయమూర్తి తెలిపారు.

## బిల్డింగ్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), ఆగస్టు 1, ప్రభాతవార్త:** పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో విద్యార్థిని సరిగా చదవడం లేదని ఉపాధ్యాయులు సిబ్బంది మందలించడంతో మనస్తాపం చెందిన విద్యార్థిని బిల్డింగ్‌పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కెపిహెచ్బి కాలనీలోని మంజీర ట్రినిటీహోమ్స్‌లో నివాసముంటున్న ఆకుల హరి నారాయణమూర్తి కుమార్తె లాస్య ప్రియ (13) కాలనీలోని అడ్డగుట్టలోని నారాయణ హైస్కూల్‌లో 9వతరగతి చదువుతోంది. ఆమె ఎప్పటిలాగే గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లిం దని, ఆ తర్వాత పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు ఫోన్ చేసి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం గురించి నాలుగు గంటలకు తెలియజేసిందని పేర్కొన్నారు. లాస్య ప్రియ తల్లిదండ్రులు సమావేశానికి హాజరయ్యారు. పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాల ఉపాధ్యాయులు లాస్య ప్రియ బాగా చదవడం లేదని చదువుపై దృష్టి పెట్టడం లేదని సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులను ఆమెకు కౌన్సెలింగ్ ఇవ్వమని కోరారు. పాఠశాల నుండి వచ్చిన తర్వాత లాస్య తీవ్ర మనస్థాపానికి గురైంది. అదేరోజు తల్లిదండ్రులు నిద్రించగా మధ్యరాత్రి 17వ అంతస్తు నుండి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో విద్యార్థిని పైనుంచి పడడంతో శరీర భాగాలు రెండు ముక్కలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కెసిఆర్‌లా మోసం చేయడం లేదు

### ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** గతంలో కెసిఆర్ ప్రభుత్వం లాగా మేము మోసం చేయడం లేదు,ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజా పాలనాలో ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖీ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై వినతులు స్వీకరించి సంబం ధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్ళానని తెలిపారు. నా నియోజకవర్గంలో కూడా పల్లె బాట కార్యక్రమం మొదలు పెట్టానని తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకునేలా ఇప్పటికే 20 గ్రామాలు తిరిగానని వివరించారు. రాజకీయ ఎత్తులు, జిత్తులు అట్లాంటివి పట్టించుకోనని ఆమె తెలిపారు. నా టార్గెట్ మొత్తం ప్రజలకు మేలు చేయా లనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నా అని అన్నారు.పాలకుర్తి కోడల్నీ, ఆడపడుచురాలిని ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయడమే నా టార్గెట్. విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు.




శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ పిసిసి చీఫ్ విహెచ్

## బిసి రిజర్వేషన్‌తో ముస్లింలకు లబ్ధి ప్రచారం పచ్చిఅబద్ధం

### ఢిల్లీలో ఆగస్టు 5 నుంచి 7 వరకు జరిగే ధర్నాకు ముఖ్యమంత్రి రేవంత్ హాజరు

### పిసిసి మాజీ చీఫ్ హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ తో ముస్లింలకు మాత్రమే లబ్ధి అనేది పచ్చి అబద్ధమని మాజీ పిసిసి చీఫ్, మాజీ ఎంపి హనుమంతరావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఇంకెంతకాలం ఇందిర పార్క్ వద్ద ధర్నాలు, ప్రెస్ మీట్‌లు తాడోపేడో తేల్చుకోనేందుకు ఢిల్లీకి వెళ్దాం రండి అని బిసి సంఘాల నేతలను కాంగ్రెస్, ఇతర రాజకీయ పక్షాలకు పిలుపునిచ్చారు.గతంలో ఎన్నడూ జరగని విధంగా జంతర్ మంతర్ వద్ద బిసి ధర్నా జరగాలి. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని తీసుకుందాం ఇప్పుడు విస్మరిస్తే ఎప్పటికీ కాదు.

ఈ అదృష్టాన్ని బీసీలు చేతులారా చెడగొట్టు కోవద్దు అందుకే అందరం కలసి పోరాటం చేయాలి. దేశ వ్యాప్తంగా బిసి రిజర్వేషన్ నినాదం కావాలి తెలంగాణలో 42శాతం రిజర్వేషన్ ఎట్లాగైనా అమలు అవుతుంది. ఈ నెల 5,6,7 తేదీలలో బిసి రిజర్వేషన్ కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్నామని ప్రకటించారు.సిఎం రేవంత్ రెడ్డి కూడా ఆ ధర్నాలో పాల్గొంటారు.

## భూపాలపల్లి బైపాస్‌రోడ్డు వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు

### కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కోరిన వరంగల్ ఎంపి కడియం కావ్య

### త్వరలో డిపిఆర్‌ను తయారుచేసి టెండర్ పనులు పూర్తి



కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి వినతిపత్రం అందజేస్తున్న వరంగల్ ఎంపి కడియం కావ్య

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరడంతో ఎట్టకేలకు నిధులు మంజూరు చేశారు. భూపాల పల్లి పట్టణంలో ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్ హెచ్ 353సి మీద తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగి పోతున్నాయని ఎంపి కావ్య కేంద్ర మంత్రికి వివరించారు. గత మూడు సంవ త్సరాల్లో 576 రోడ్డు ప్రమాదాలు జరగడంతో దాదాపు 233 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించ డానికి భూపాలపల్లి పట్టణాన్ని దాటి వెళ్లే ప్రత్యేక బైపాస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. రూ.250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డులో, రూ.175 కోట్లు నిర్మాణ పనులకు, రూ.75 కోట్లు భూసేకరణకు విని యోగించలని ఈ నిధులను 2025-26 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఎంపి కడియం కావ్య విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు స్పందించిన కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు ఇస్తామని తెలియజేసారు. అందుకు సంబంధించిన డిపిఆర్ ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వివరణాత్మక లేఖ ద్వారా కేంద్ర మంత్రి... వరంగల్ ఎంపీ కడియం కావ్యకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ ప్రజల ఎన్నో యేళ్ల సమస్య తీరనుందని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య, ప్రజల భద్రతో పాటు ప్రయాణ దూరంలో లాభం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైన ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్

### మొదటిరోజు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 93 శాతం హాజరు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి శుక్రవారం నుంచి పేస్ రికగ్నేషన్ అటెండెన్స్(ముఖ గుర్తింపు హాజరు) ప్రారంభమైంది. ఇప్పటికే దీనిని గత ఏడాది డిసెంబర్‌లో పైలట్ ప్రాజెక్టుగా పెద్దపల్లి జిల్లాలో ప్రారం భించగా.. ఆగస్టు 1(శుక్రవారం) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ఆగస్టు 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించాలని పాఠశాల విద్య శాఖ నిర్ణయించిన నేపథ్యంలో శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ముఖ గుర్తింపు హాజరును ప్రారంభించినట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులతోపాటు బోధనేతర సిబ్బందికి శుక్రవారం నుండి ముఖ గుర్తింపు హాజరును అమల్లోకి తీసుకొచ్చిందని అధికారులు స్పష్టం చేశారు.

విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 24973 ఉండగా .. అందులో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కలిపి 1,28,760 మంది ఉన్నారని తెలిపారు. వారిలో శుక్రవారం ముఖము గుర్తింపు హాజరు ఆప్ ద్వారా 96,327 (75శాతం) మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 89,922 (93.3శాతం) మంది తమ హాజరును ముఖ గుర్తింపు హాజరు యాప్ ద్వారా నమోదు చేయడం జరిగిందని అధికారులు ప్రకటించారు.

## అనుముల అన్నదమ్ముల కోసమే ఫార్మా భూముల్లో ఫ్యూచర్ సిటీ: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 1:** కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అన్న నిజం ఫార్మా సిటీ భూముల వ్యవహారంతో మరోసారి తెలిసిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర అవసరాలకు వాటిని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉందన్న అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య అని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మా భూములు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ రాక్షసత్వాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీని రేవంత్‌రెడ్డి నిర్మిస్తు న్నారని కెటిఆర్ విమర్శించారు. అడుగడుగునా అన్నదాతలు మర్లవడుతున్నా, ఏకంగా ఎంఎల్ఎల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్‌కి బుద్ధి రావడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు.

ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయ స్థానా లను మోసం చేసిందని అన్నారు. ఫార్మా సిటీ రద్దయితే తమ భూములు తిరిగి వస్తాయని ఆశ పడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కెటిఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది.

లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా..రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందని కెటిఆర్ అన్నారు. అబద్ధపు హామీలు ఇవ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, సిగ్గులేకుండా భూ కబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని మండిపడ్డారు. అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్ నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కు తింటున్నాయని చెప్పారు. దోస్తులకు దోచి పెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భూములు తిరిగి ఇచ్చేవరకు రైతుల పక్షాన బిఆర్‌ఎస్ ఉద్యమిస్తుందని కెటిఆర్ స్పష్టం చేశారు.

## పటిష్ట మేధోసంపత్తి హక్కులతో రైతుల ఆవిష్కరణలను కాపాడుకోవాలి

### తెలంగాణ ఉద్యాన వర్సిటీ విసి డాక్టర్ దండా రాజిరెడ్డి

**హైదరాబాద్ (అత్తాపూర్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** రైతుల ఆవిష్కరణలను బల మైన మేధోసంపత్తి హక్కులతో కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. నెలకు కనీసం ఒక పేటెంట్ దాఖలు చేయాలని విశ్వ విద్యాలయం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులను కోరారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ (టిజిసిఓఎస్‌టి), తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఐపిఆర్ విభాగం సంయుక్తంగా 'ఉద్యాన రంగంలో ఆవిష్కరణలు, మేధో సంపత్తి హక్కుల'పై జాతీయ వర్క్‌షాప్‌కు శుక్రవారం రాజేంద్రనగర్ లోని కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్‌లో జరిగింది. భారత ప్రభుత్వ పర్యావరణం, అడవులు, సైన్స్ టెక్నాలజీ విభాగం, తెలంగాణ ప్రభుత్వ సైన్స్ టెక్నాలజీ విభాగం ఆర్థికంగా మద్దతు ఇస్తున్నాయి. వర్సిటీ ఆధ్వర్యంలో బాలానగర్ సీతాఫలం, ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ జరుగుతుందని ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు. ఉద్యాన పురోగతి నైతిక రక్షణ లో మేధో సంపత్తి హక్కులు ప్రధాన పాత్ర వహిస్తాయని సైన్స్, చట్టం, సమాజ జ్ఞానాన్ని అనుసం ధానించడానికి పేటెంట్లని మరింతగా ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. విశ్వ విద్యా లయం పరిధిలోని పరిశోధకులు, విద్యార్థుల పేటెంట్‌యోగ్యమైన ఆవిష్కర ణలకు ఆర్థిక సహాయాన్ని వర్సిటీ అందిస్తుందని ప్రకటించారు. ఆవిష్కం ణలను రక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది. దీనివల్ల రైతులకు సాధికారత లభిస్తుందనిఖి అని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. ఐపీ రిజల్యూట్ గ్రూప్ లీగల్, ఐపీఆర్ హెడ్ శుభజిత్ సాహా పేటెంట్లు, భౌగోళిక సూచికలు, ఉద్యాన రంగంలో వాటి ప్రయోజ నాలపై జాతీయ సదస్సులో కీలకోప న్యాసం చేశారు.భారతదేశంలో విజయవంతమైన భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ పంటలు, ఉత్పత్తుల కేస్ స్టడీలను ఆయన వివరించారు. మేధోమదన ఆధా రిత రక్షణ విధానాలు, గ్రామీణ ఆర్థిక అభ్యున్నతి, జీవ వైవిధ్య పరిరక్షణ, సాంప్రదాయ పంటలకు బ్రాండ్ గుర్తింపునకు ఎలా దోహదపడతాయో వివరించారు.

## మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

### ప్రభుత్వానికి పండితుల అసోసియేషన్ల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిగిలిపోయిన భాషా పండి తులకు పదోన్నతులు కల్పించాలని భాషా పండితుల అసోసియేషన్స్ డిమాండ్ చేస్తున్నాయి. పాఠశాల విద్య శాఖ రాష్ట్రం లోని ఉపాధ్యాయులకు పదోన్నతుల కోసం షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో గతంలో భాషా పండితుల నుంచి స్కూల్ అసిస్టెంట్స్‌గా ఉన్నతీకరించగా.. వారిలో మిగిలిపోయిన మరో 1000 మందికి పదోన్నతులు కల్పించాలని సం ఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించినందుకు ప్రభుత్వానికి స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎస్ఎల్‌టిఎ) తెలంగాణ కృతజ్ఞతలు తెలిపింది. 2024లో పదోన్నతి పొందలేక మిగిలిపోయిన భాషా పండితులందరికీ పదోన్నతి కల్పించాలని ఎస్ఎల్‌టిఎ టిజి రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గౌరీ శంకర్ రావు డిమాండ్ చేశారు. మిగిలిన సబ్జెక్ట్స్ పరంగా కొన్ని సమస్యలు తలెత్తినా, మనోవేదనకు గురయ్యే భాషా పండితులకు మాత్రం తక్షణమే పదోన్నతి కల్పించాలన్నారు. విభజనకు ముందున్న జిల్లా కేంద్రాల్లో ఏర్పడ్డ ఇబ్బందులను సరిచూసి మిగిలిపోయిన భాషా పండితులకు వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులకు వివిధ

స్థాయిలలో పదోన్నతులకు పచ్చజెండా ఊపుతూ షెడ్యూల్ విడుదల చేయడం పట్ల రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ(ఆర్‌యుపిపి టిజి) హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 1000 మంది భాషాపండితుల పోస్టుల ఉన్నతీకరణకు సంబంధించిన ఫైల్‌ను త్వరగా పరిష్కరించి.



సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

## బనకచర్లను తాకట్టు పెట్టింది గత ప్రభుత్వమే

### వారి తప్పులు బయటపడతాయనే సర్కారుపై ఆరోపణలు

### బిఆర్‌ఎస్‌పై పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మండిపాటు

**పరిగి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు, కెటిఆర్ లపై టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు.. జనహిత పాదయాత్ర లో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో కార్యకర్తలతో సమావేశం అనంతరం పిసిసి మహేష్ కుమార్ గౌడ్ పత్రికా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన బీసీల రిజర్వేషన్లకూ, బిఆర్‌ఎస్ పార్టీకి, కవితకు సంబంధం ఏంటని అన్నారు. రిజర్వేషన్లు, కులగణనలతో దేశానికి రోల్‌మోడల్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని, సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధతను చాటాడని, చారిత్రా త్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. బనకచర్ల విషయంలో ముమ్మాటికీ గత పాలకులదే తప్పిదమని స్పష్టం చేశారు. కేసీఆర్, హరీశ్‌రావులు కలిసి బనకచర్లను ఆంధ్ర కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాజకీయాలు చేసి ఆంధ్ర పాలకులకు మేలు చేశారని, వారు చేసిన తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు... తాకట్టు పెట్టిన వాటాను వెనక్కి తేవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే బీఆర్‌ఎస్ నాయకులు బురదజల్లుతున్నారుని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో 2014 నుండి మొన్నటి వరకు గత పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా వివరించాడని మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు.. బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఈ నేపథ్యంలో కేంద్రానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామన్నారు.. బీఆరెస్స్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయనే, ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని, బిఆర్‌ఎస్ నేతల చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. బనకచర్ల విషయంలో బీఆరెస్స్ ప్రభుత్వం తప్పు చేసిందని, సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు.

## అడ్వాన్స్ పేమెంట్.. 'డిస్కౌంట్ల మోసం

### నిజామాబాద్ జిల్లాలో ఓ ఫర్నిచర్ దుకాణం నిర్వాకం

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉత్పత్తుల విక్రయాల్లో ఎన్నో రకాల మోసాలు వెలుగుచూస్తున్నాయి. జిమిక్కులతో అమాయకులను బురిడీ కొట్టించి లాభపడుతున్నారు. అయితే ఇలాంటి మోసమే శుక్రవారం నిజా మాబాద్ జిల్లాలో వెలుగుచూసింది. ఆర్మూర్‌టౌన్ నిజాంసాగర్ కెనాల్ పక్కన జిరాయత్‌నగర్‌కు వెళ్లే రోడ్డులో ఓ ఫర్నిచర్ దుకాణం ఉంది. అడ్వా న్స్ పేమెంట్ చేసిన వారికి ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్ తదితర గృహోపకరణాలు 40 శాతం డిస్కౌంట్ అని బ్యానర్లు, కరపత్రాలతో కొంతకాలంగా ప్రచారం చేశారు. దీంతో ఆకర్షితులైన ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి డబ్బులు చెల్లించి ఆర్డర్ చేశారు. డెలివరీ తేది వచ్చిన సామాగ్రి రాకపోవడంతో కస్టమర్లు గందరగోళంలో పడ్డారు. దీంతో దుకాణం వద్దకు వచ్చేసరికి తాళం వేసి ఉంది. ఓనర్‌కు ఫోన్ చేసిన స్విచ్ఛాఫ్ ఉంది. రోజులు గడిచిన షాప్ తెరవక పోవడంతో బాధితులందరు కలిసి ఆర్మూర్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సిఐ సత్యనారాయణగౌడ్ తెలిపారు.

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన బిఆర్‌ఎస్

### ఉపఎన్నికలు వస్తాయని హరీశ్, కెటిఆర్ కొత్తనాటకం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర బిఆర్ ఎస్ పార్టీదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. శుక్రవారం విలేఖరులతో సిఎల్‌పిలో మాట్లాడుతూ కాంగ్రెస్,టిడిపి,వై ఎస్ ఆర్ సిపి,బిఎస్‌పి చివరికి కమ్యూనిస్ట్ పార్టీ ఎంఎల్ ఏ లను బెదిరించి,ప్రలోభ పెట్టి అవినీతి డబ్బు తో కొనుగోలు చేసిన నీచులు బిఆర్‌ఎస్ నేతలు అని మండిపడ్డారు. కెటిఆర్,హరీష్ రావు రాష్ట్రం లో కొత్త డ్రామాకు తెర తీశారని విమర్శించారు ఉప ఎన్నికలు వస్తాయి అని అంటున్నారు రాష్ట్రంలో ఉపఎన్నికలు రావు బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల లో 60 మంది ప్రతిపక్ష ఎంఎల్‌ఏ లను కొనుగోలు చేసిన నీచచరిత్ర కెసిఆర్ ది..అప్పుడు రాని ఉపఎన్నికలు ఇప్పుడు ఎలా వస్తాయి? అని మేడిపల్లి సత్యం సందేహం వ్యక్తంచేశారు. పార్టీ పిరాయింపు లకు బ్రాండ్ అంబాసిడర్ బిఆర్ ఎస్ పార్టీ అని వ్యాఖ్యానించారు.పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే అర్హత ఆపార్టీకు లేదని అన్నారు.మీరు చేసిన ఫిరాయింపుల పైన ముందు కెసిఆర్ ముక్కు నేలకు రాసి మరీ క్షమాపణ చెప్పాలని అన్నారు.ఒక వేళ ఉప ఎన్నికలు వచ్చినా అన్ని సీట్లు మేమే గెలుస్తామని చెప్పారు.పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ లు పోయినట్లు ఉప ఎన్నికలు వస్తే బిఆర్ ఎస్‌కు అదే జరుగుతుంది.మా సిఎం రేవంత్ రెడ్డి గేట్లు ఓపెన్ చేస్తే మీ కుటుంబం లోని ముగ్గురు నలుగురు తప్ప ఎవరూ బిఆర్‌ఎస్‌లో మిగలరని అన్నారు.

మిగిలిన షేర్‌హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్
స్కూటర్స్ ఇండియా లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ), కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599
నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్, గోమ్తీ నగర్,
లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: ఫోన్ నం: 0522-3119593
వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscootersindia@gmail.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ పబ్లిక్ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్ PA") ఆగస్టు 17, 2024న BSE లిమిటెడ్ ("BSE") నుండి స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") యొక్క స్వచ్ఛంద డీలిస్టింగ్‌కు సంబంధించి ... నవంబర్ 16, 2024 మరియు జనవరి 04, 2025 మరియు ఏప్రిల్ 05, 2025 తేదీలలో "ఎగ్జిట్ ఆఫర్ PA"తో పాటు ... రూ.31.78/ ... జూన్ 05, 2024 నాటి 2024060551 నంబరు నోటీసు ద్వారా ... జూన్ 20, 2024 నుండి BSE నుండి డీలిస్ట్ చేయబడిందని BSE తెలియజేసింది ... జూన్ 20, 2024 నుండి జూన్ 19, 2026 వరకు లేదా SEBI అనుమతించే ... రూ.31.78/ ... ఏప్రిల్ 21, 2025 నాటి SEBI లెటర్ నెం. SEBI/HO/CFD/RAC/DCR2/P/OW/2025/11275/1 ప్రకారం ... (అంటే జూన్ 19,2025 వరకు) తగ్గించారు. దయచేసి గమనించండి.
... www.scootersindialimited.com ... www.skylinerta.com ... www.corporateprofessionals.com ...

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : ఆగస్టు 02, 2025
ఎక్వైరర్ తరఫున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)

02-08Pg5exHMNWJQE.qxd OK:02-08Pg5exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1





# పెన్షన్ విధానంలో దేశానికే ఆదర్శం ఆంధ్రప్రదేశ్

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**శ్రీకాకుళం, ఆగస్టు 1, (ప్రభాతవార్త ప్రతినిధి) :** రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ పెన్షన్ విధానం అమలు చేస్తోందని జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రునివలస గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి కుటుంబం సుఖంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నెల నెలా పింఛన్లు అందిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం గొప్ప సేవలందిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారమే ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో నెలకు సుమారు రూ. 2,700 కోట్లు, సంవత్సరానికి రూ.33,000 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు.

# పోలీస్ కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

## - ఫలితాలు ప్రకటించిన హోం మంత్రి అనిత

## - విశాఖపట్టణానికి చెందిన గండి నానాజీ 168 మార్కులతో ప్రథమ స్థానం



పోలీస్ కానిస్టేబుళ్ల ఫలితాలు ప్రకటిస్తున్న హోంమంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో 6100 కానిస్టేబుళ్ల భర్తీకి సంబంధించిన తుది ఫలితాలను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె. మీనా, అడిషనల్ డీజీపీ ఎన్. మధుసూదన రెడ్డి పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్స్ (స్త్రీ, పురుషులు), 2520 ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ (పురుషులు) నియామ కాలకై నిర్వహించిన పరీక్షల్లో విశాఖపట్టణానికి చెందిన గండి నానాజీ 168 మార్కులతో ప్రథమ స్థానంలో, విజయనగరానికి చెందిన జి. రమ్య మాధురి 159 మార్కులతో ద్వితీయ స్థానంలో, రాజమండ్రికి చెందిన మెరుగు అచ్చుతారావు 144.5 మార్కులతో తృతీయ స్థానం సాధించారని హోం మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ మొత్తం 5,03,486 మంది అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా 4,59,182 మంది ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరిలో 95,208 మంది అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షలకు అర్హత సాధించారన్నారు. 13 కేంద్రాల్లో నిర్వహించిన శారీరక సామర్థ్య పరీక్షల్లో 95,208 గాను 38,914 మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు క్వాలిఫై అయ్యారన్నారు. 10.07.2025న విడుదలైన తుది రాత పరీక్షా ఫలితాల్లో 33,921 మంది అభ్యర్థులు అర్హత సాధించారన్నారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరతను అధిగమించడానికి ఈ నియమాక ప్రక్రియ ఎంతగానో దోహదం చేస్తుందని హోం మంత్రి అన్నారు. సెలక్ట్ అయిన 6100 మంది అభ్యర్థులకు సెప్టెంబర్ మొదటివారం నుండి ట్రైనింగ్ మొదలవుతుందని హోం మంత్రి తెలిపారు, పోలీస్ శాఖలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడానికి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు హెం మంత్రి శ్రీమతి అనిత వెల్లడించారు. 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన నియామక ప్రక్రియలో 1,063 మంది మహిళలు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్ సైట్ అందుబాటులో ఉంటుందని, వివిధ క్యాటగిరీలకు సంబంధించిన కటాఫ్ మార్కులు కూడా వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయన్నారు.

# తిరుమల సమాచారం

## గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మాణం

### - ఐదెకరాల స్థలం కేటాయింపునకు సిఎం హిమంత్‌బిస్వశర్మ అంగీకారం



**తిరుమల.ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** అస్సాం రాష్ట్రం గౌహతిలో టిటిడి శ్రీవారి ఆలయం నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుకు ఆ రాష్ట్ర సిఎం హిమంత్ బిస్వా శర్మ అంగీకరించారు. శుక్రవారం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, గౌహతిలో ఆరాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఐదెకరాల స్థలం కేటాయించడంతోబాటు ఆలయ నిర్మాణానికి అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని సిఎం హామీ ఇచ్చారని తెలిపారు. తమ రాష్ట్రరాజధానిలో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించేందుకు స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడుకు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు పాలకమండలికి అస్సాం సిఎం కృతజ్ఞతలు తెలిపారు. కామాఖ్యఅమ్మవారి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆచార్య డాక్టర్ జివిఆర్ శాస్త్రి పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.25లక్షలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 25లక్షలు రూపాయలు విరాళం ఇచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన పి.శ్రీకాంత్ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 25లక్షలు రూపాయలు విరాళాల డిడిని శుక్రవారం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి తిరుమలలో అందజేశారు.

## 16న కృష్ణాష్టమి వేడుకలు - ఆలయ మాడవీధుల్లో ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిధిన ఈ పర్వదినం జరుగుతుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని పురాణాల కథనం. ఈ నేపధ్యంలో కృష్ణాష్టమిని అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఈనెల 16వతేదీ శనివారం ఉదయం గోగర్భమ్డ్యామ్ ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేస్తారు. ప్రసాద నివేదిన జరుగుతుంది. స్థానిక యువకులు ఉట్టి కొట్టడం పరిపాటి. తిరుమల స్థానికులు అన్నదానం చేస్తారు. ఆ తరువాత శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి ఆలయం ముందుకు వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన ఉట్లోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఉట్లనుయువత ఉత్సాహంగా కొట్టడాన్ని స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా 16వతేదీ ఆలయంలో జరిగే పలు సేవలు రద్దయ్యాయి.

## తిరుపతిలో అధిక శబ్దాలిచ్చే పరికరాలు ధ్వంసం



**తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ప్రశాంతవాతావరణం కల్పించేందుకు పోలీసుశాఖ అన్ని చర్యలు తీసుకుందని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఇటీవల తిరుపతిలో ద్విచక్రవాహనాలు, బుల్లెట్‌లు, కార్లు, జీపులకు అధిక శబ్దాలిచ్చే సైలెన్సర్లు, హారన్లు అమర్చుకుని ఇబ్బందిపెడుతున్న వాటిని పట్టుకుని శుక్రవారం ధ్వంసం చేశారు. మోటారువాహనాల చట్టానికి విరుద్దంగా అధిక శబ్దాన్ని సృష్టించే సైలెన్సర్లు, హారన్లు అమర్చుకున్న వాహనాలను గుర్తించి వాటిని తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణమాచారి, సిఐలు సంజీవకుమార్, భాస్కర్‌నాయక్,సుబ్బరామిరెడ్డి సిబ్బంది చర్యలు తీసుకున్నారు. చాలామంది వాహనదారులు తమ పొరబాటును గుర్తించి స్వచ్ఛందంగా ఇలాంటి వాటిని తొలగించుకున్నారని ఎస్పీ తెలిపారు. పట్టుబడిన వాహనాలకు చెందిన పరికరాలను ఏఆర్ పోలీసు గ్రౌండ్‌లో నిర్వీర్యం చేశారు.

## జూలైలో పెరిగిన హుండీ ఆదాయం - రూ.130కోట్లు

**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామికి వరుసగా జూలై నెలలోనూ కానుకల రూపంలో హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డు చేకూరింది. సుమారు 130 కోట్ల రూపాయల ఆదాయం నమోదైంది. జూలైనెలకు సంబంధించి గత 31రోజుల హుండీ ఆదాయం 129.48కోట్లు దాటడం విశేషం. గత ఏడునెలల్లో జూలైలోనే అధికంగా చేకూరింది. గత ఏడాది జులైలో 125కోట్ల రూపాయలు హుండీ ద్వారా ఆదాయం రాగా, 2023 జూలైలో 139.45కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శ నానికి తిరుమలకు భారీగా తరలి వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి భారీగానే చేరాయి. ప్రతిరోజూ సరాసరి 3.50-4కోట్లురూపాయలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 28న 5.44 కోట్లు రూపాయలు, 14న 4.72కోట్లు,10, 4.54కోట్లు,31 4.66కోట్లు 8న 4.33కోట్లు, 7న 4.43కోట్లు, 6న 4.39కోట్లు, 29న 4.89కోట్లు రూపాయలు,

23న 4.55కోట్లు, 22వతేదీ 4.42కోట్ల రూపాయలు ఇలా వరుసగా సరాసరి రోజుకు 4కోట్లరూపాయలు దాటిన రోజులే ఎక్కువ.గతనెలలో 16న ఆణివార ఆస్థానం ప్రత్యేక పర్వదినం.

సహజంగా వేసవిసెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లు రూపాయలవరకు నమోదవుతుంది.

ఇక భక్తుల విషయానికి వస్తే గత నెలలో సరాసరి 23.63లక్షల మంది భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

# గత ప్రభుత్వం తొలగించిన 1.20 లక్షల పింఛన్ల పునరుద్ధరణ

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా అన్ని వ్యవస్థలు నీర్వీర్యం అయ్యాయని, ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండలం తులసిపేట గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఇంటి ఇంటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. రూ.35 నుంచి ప్రారంభమైన పింఛను నేడు రూ.4 వేలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. 64 లక్షల మందికి రూ.34 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 1.20 లక్షల మందికి వితంతు పంఛన్లను తొలగించిందని, వాటిని నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పునరుద్ధరించామని తెలిపారు. వివిధ కారణాల రీత్యా కొన్ని తిరస్కరణ అయ్యాయని, వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి మంజూరు చేయడం జరుగుతందని హామీ ఇచ్చారు. ఒక్కరోజే 1.09 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, సంక్షేమ పథకాలతో దుసుకుపోతున్న కూటమి ప్రభుత్వం మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరేలా రూ.3,156 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేలు, కేంద్ర ప్రభుత్వం 2,000, మొత్తం 7,000 నేరుగా రైతుల ఖాతాలోకి వేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌లలో స్థలాల వేలం

## - ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** అసంపూర్తిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్(ఎంఐజీ లేఔట్) ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పలుచోట్ల ప్రారంభించిన లేఔట్లలో ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులపై యథావిధిగా లాటరీ తీసి స్థలాలు(ప్లాట్లు)కేటాయించనున్నారు. మిగిలిన స్థలాలు వాణిజ్య విధానంలో వేలం ద్వారా ప్రజలకు విక్రయించాలని నిర్ణయించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తూ పురపాలక పూట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో మొత్తం 74 ప్రాజెక్టులు ప్రతిపాదించగా వీటిలో 36 ప్రారంభమయ్యాయి. మిగిలిన 38 ప్రాజెక్టుల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రారంభమైన ప్రాజెక్టుల్లోనూ 29% స్థలాలే లాటరీలో కేటాయించారు. ప్లాట్లు దక్కించుకున్న వారి నుంచి 23% మొత్తమే వసూలైంది. వార్షికాదాయ పరిమితి రూ.18 లక్షలుగా నిర్ణయించడం, లాటరీ విధానంలో స్థలాల కేటాయింపు, ఒక వ్యక్తికి ఒకే స్థలం లాంటి కారణాలు ప్రాజెక్టు అమలుకు ప్రతిబంధకాలుగా మారినట్లు గుర్తించారు.

# పరిశుభ్రమైన భారతావనే రైల్వే లక్ష్యం

## - రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం గుప్తా



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1,ప్రభాతవార్త** పరిశుభ్రమైన భారతావని సాధించ డమే రైల్వే ప్రధాన లక్ష్యమని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం 11వ వార్షికోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచ్ఛరైలు-స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం రాయలసీమ జిల్లాలతో పాటు గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ప్రారంభించామన్నారు. ముందుగా డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా రైల్వే సిబ్బందిచే స్వచ్ఛత అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఇఎన్‌హెచ్ఎం జితేంద్ర కుమార్, సీనియర్ డిఎంఇ(సిఅండ్ డబ్ల్యు) మణికుమార్ వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### కోయిలకుంట్ల, ప్రొద్దుటూరులలో నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా నాందేడ్-ధర్మవరం-నాందేడ్ మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు శుక్రవారం నుంచి కోయిలకుంట్ల, ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్లలో స్టాపింగ్/ హాల్టింగ్‌ను కల్పిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# జగన్ తప్పు తెలుసుకోకపోతే ప్రజలు రోడ్లమీద తిరగనివ్వరు

## - ఘాటుగా విమర్శించిన తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి




**తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రజలు గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి పాలనను చీత్కరించుకుని 11సీట్లకు పరిమితం చేసినా ఇప్పటికీ ఆయనకు బుద్ధిరాలేదని ,తన వ్యవహారశైలిని మార్చుకోపోతే ప్రజలు రోడ్లపైకూడా తిరిగనివ్వరని తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి విమర్శించారు. గత ఐదేళ్ళపాలనలో చేసిన పాపాలు ఊరికేపోవని అన్నారు. అవినీతి పరులను, దొంగలను, సంస్కారం లేని వ్యక్తులను వెనుకేసుకొచ్చే జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ,కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. గురువారం జగన్ నెల్లూరు పర్యటన,తదనంతరం పరిణామాలతో సంస్కారం లేకుండా పూనకం వచ్చినట్లు విసిగిచెంది వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. సిఎం చంద్రబాబు పాలనదక్షత, పారదర్శకపాలన గురించి వైసిపికి ఏం తెలుసని వ్యంగ్యంగా విమర్శించారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో మీడియాప్రతినిధులతో తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి మాట్లాడారు. ఒక మహిళ ఎమ్మెల్యేని అసభ్యకరంగా మాట్లాడి వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్‌రెడ్డిని ,ఒక తల్లిని అనరాని మాటలు అనిన వల్లభనేని వంశీని పరామర్శించడానికి జగన్ వెళ్ళడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళేమన్నా గాంధీ నెహ్రూలా అని ప్రశ్నించారు. తన కారుక్రిందపడి మృతిచెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్ ,అరెస్టయిన గంజాయి ముఠాలనాయకులను, రౌడీషీటర్‌లను ,మదమెక్కి స్త్రీలను అవమానపరిచేలా మాట్లాడే సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణం నుండి మల్టీనేషనల్ కంపెనీల వరకు గత ఐదేళ్ళలో వైసిపి నాయకులు కలెక్షన్‌లు వసూలుచేశారని ఆరోపించారు. 2019 నుండి 2024వరకు ప్యాలస్‌లో కూర్చుని తెరల వెనుక పరిపాలన సాగించిన జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రాన్ని దోచుకోని దాచుకోవడం తప్ప ప్రజల కష్టాలు తెలియవన్నారు. వేలకోట్లరూపాయలు మద్యంస్కామ్‌లో కుంభకోణంలో వాటాలు వేసుకుని వైసిపి నాయకులు పంచుకున్నారన్నారు.

# సప్తగిరుల్లో పచ్చదనం పెంపుపై దృష్టి!

## - రూ.4కోట్లు దశలవారీగా నిధులు విడుదల

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పర్యా వర ణాన్ని పరిరక్షించుకు నేందుకు.. .పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియం త్రించేందుకు సప్తగిరులను మరింత పచ్చదనం పెంపొందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికే శేషాచలం



కొండల్లో తిరుమల,తిరుపతిప్రాంతంలో విస్తరించిన అటవీప్రాంతం పూర్తిగా రకరకాల ఔషదమొక్కలు, పండ్లు,వివిధ మొక్కలను టిటిడి సంరక్షిస్తోంది. ఇంకా ఈ పచ్చదనం మరింతగా పెంపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు తిరుమలకొండలు మరింత పచ్చగా కనిపించేలా అవసరమైన వివిధ రకాల మొక్కలు నాటుతున్నారు. తిరుమలకొండలు వేసవికాలంలోనూ చల్లటి వాతావరణం ఉండేది. అయితే గత దశాబ్ధంకాలంగా మార్చి,ఏప్రిల్, మే,జూన్ నెలల్లోనూ తిరుమలకొండపై పర్యావరణం కాలుష్యం పెరిగి విపరీతమైన వేడి ఉంటుంది. కొండపై కూడా 40డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. భక్తులు ఈ వేడికి ఇబ్బందులు పడుతారు. అలాంటిది పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు, చెట్లు ఉండాలని సిఎం ఆలోచన. టిటిడి,ప్రభుత్వ అటవీశాఖలు సంయుక్తంగా తిరుమల,తిరుపతిలో విస్తరించిన అటవీప్రాంతాన్ని పచ్చగా ఉంచేందుకు బాధ్యతలు చేపట్టాయి. ఇప్పటికే తిరుమలకొండల్లోని అడవులు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో పచ్చదనంగా ఉన్నాయి. ప్రస్తుతం 68.14శాతం ఉన్న పచ్చదనాన్ని 80శాతానికి పెంచాలని ఐదునెలల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటనలో టిటిడి అధికారులకు నిర్దేశం చేశారు. సిఎం ఆశయాలకనుగుణంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తిరుమల అడవులను పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు. దశలవారీగా పచ్చదనం పెంపొందించడానికి 2025-26 వార్షిక సంవత్సరానికి 1.74కోట్లు రూపాయలు నిధులు విడుదలయ్యాయి. ఇంకా రానున్న మూడేళ్ళలో 2026-27 సంవత్సరానికి 1.13కోట్లు, 2027-28 సంవత్సరానికి మరో 1.13కోట్ల రూపాయలు ఇలా మొత్తం 4కోట్ల రూపాయలు అటవీశాఖకు నిధులు విడుదలవుతాయి. ఈ నిధులతో టిటిడి అటవీశాఖ పచ్చదనం పెంపొందించేలా చూస్తారు.

# పేదరిక నిర్మూలనలో స్వచ్ఛంద సంఘాలు భాగస్వాములు కావాలి

## జీరో పావర్టీ, పీ4లో మేము సైతమంటూ ముందుకొచ్చిన రోజ్ సొసైటీ..

**విజయవాడ.ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ పేదరిక నిర్మూలన మహాయజ్ఞమైన పీ4లో మేమూ భాగస్వాములమవుతామని.. తమ బాధ్యతగా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, ఆ కుటుంబాలకు అండగా ఉంటామంటూ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ముందుకొచ్చారు. శుక్రవారం సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి పీ4 విధానం విశిష్టతను వివరించారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని, 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్నివిధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమాజం అండతో ఎదిగిన వారు సామాజిక బాధ్యతగా తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే గొప్ప ఆలోచనతో బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకొస్తున్నా రన్నారు. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటికే 4,279 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చి 33,505 కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు.

# రూ.7కోట్లతో గిరిప్రదక్షిణ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ నిధులతో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని శ్రీకాళహస్తి ఆలయాన్నితిరుమల తరహాలో తీర్చి దిద్దుటకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రెండు కీలకమైన రోడ్ల నిర్మానానికి భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధియే అజెండాగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని గతంలో ఐదేళ్ళు పరిపాలించిన నాయకుడు రూ.20కోట్లు చేయని పనులకు రూ.49కోట్లతో దిగమింగటానికి ప్రణాళికలు రచించుకున్నారని అయితే ముక్కంటీశుడు ఆయనను ఓడించి తన నిధులను కాపాడుకున్నారని సుధీర్‌రెడ్డి విమర్శించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ నిధులతో రెండు రోడ్ల నిర్మానానికి శుక్రవారం భూమి పూజా కార్యక్రమాలను ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా జాతీయ రహదారి నుంచి స్వర్ణముఖీ తీరాన సుమారు 2.45 కిలో మీటర్లు రోడ్డును శివం టు శివం రోడ్డుగా నిర్మించనున్నట్లు వివరించారు. ఈ రోడ్డు పనులకు రూ.19 టెండర్ అంచనాలతో చేపట్టుటకు శాసనసభ్యుడు సుధీర్ంరెడ్డి శంకు స్థాపన చేసారు.


pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A - స్థిరాస్తి/ల యొక్క ఈ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఈ-వేలం-విక్రయ ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయం: గురజాడ స్కూల్ ఎదుట, లక్ష్మీనారాయణ నగర్, రింగ్ రోడ్, అనకాపల్లి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531001

HOU/VSKP/0722/1008437 ... రూ.22,67,660.80 07.03.2025 ... రూ. 27,37,000 ... 2,73,700 ... 10.09.2025 ... 10,000 ... 11.09.2025

ప్రదేశం: విశాఖపట్నం, తేదీ: 01.08.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

02-8Pg6exHMNWJQET.qxd:02-8Pg6exHMNWJQET.qxd 1/1/02 7:13 AM Page 1



# బాలకృష్ణకు సిఎం సహా పలువురు అభినందన

విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి: అనిల్ రావిపూడి దర్శకత్వంలో నట సింహం నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర హీరో నందమూరి బాలకృష్ణకు పలువురి ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చిత్రం 2023, అక్టోబర్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. హీరో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్, శ్రీలీల ప్రధాన తారాగణంగా నటించారు. ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. తెలుగు సినీ హీరో, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమాకు 2023 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. నాడు ప్రేక్షకాదరణ పొందిన ఈ చిత్రానికి ఇప్పుడు అవార్డులు కూడా రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ గారికి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం.లోకేష్ ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ. 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం. బాలా మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న భగవంత్ కేసరికి నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా బాలా మామయ్యకు, డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. భగవంత్ కేసరి చిత్రం ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడంపై ఆ చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. భగవంత్ కేసరి చిత్రం అటు ప్రేక్షకాదరణ.. ఇటు అవార్డులు రెండు అందుకుందని తెలిపారు. హీరో బాలయ్య బాబు మమల్ని ఎంతో సపోర్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు. కథను నమ్మి మేము చేసిన ఈ ప్రయత్నానికి గుర్తింపు లభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సినిమాను బాధ్యతగా చేస్తామని.. కానీ ఇప్పుడు అది మరింత పెరిగిందన్నారు. ఈ అవార్డు మా ఉత్సాహాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఓ బ్లాక్ బస్టర్ హిట్.

# తండ్రి పోలీస్ - ముగ్గురు కుమారులు పోలీసులుగా ఎంపిక



పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన సోదరులు (ఫైల్‌ఫోటో)

**గుత్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ఒక అరుదైన సంఘటన చోటుచేసుకుంది. తండ్రి ఆశయాలను నెరవేర్చే రీతిన, కుమారులు సైతం ఆయన దారిలోనే వెళ్లి తన తండ్రి ఆశయాలను సాధించిన గొప్ప ఘనత ఆ కుమారులకు దక్కింది. వివరాల్లోకి వెళితే...గుత్తి పట్టణంలోని జెండా వీధిలో నివాసముంటున్న మహబూబ్ దౌలా తొలుత ఏఆర్ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ముగ్గురు కుమారులు మహమ్మద్‌అలీ, మహమ్మద్‌గౌస్, మహమ్మద్‌సమీర్‌లు పట్టుదలతో తాము సైతం పోలీస్ శాఖలో చేరి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నారు. తండ్రి ఆశయ సాధనకు అనుగుణంగానే వారు శ్రమించారు. చివరకు శుక్రవారం విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక ఫలితాల్లో ఆ ముగ్గురు సోదరులు ఉత్తీర్ణత సాధించి పోలీస్ శాఖలో ఉద్యోగాలకై ఎంపికయ్యారు. ఒకే కుటుంబంలో ముగ్గురు సోదరులు పోలీస్ శాఖలో ఏకంగా ఎంపిక కావడం గుత్తి పట్టణంలో సంచలనం సృష్టించింది.

పలువురు నిరుద్యోగులు నిరాశతో తమకు ప్రభుత్వ కొలువులు రావన్న ఆవేదనతో తమ జీవితాలను వెళ్లబుచ్చుతున్న వారు ఈ ముగ్గురు సోదరులను చూసి స్ఫూర్తిదాయకంతో పట్టుదలతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలంటూ పలువురు పట్టణ ప్రముఖులు సూచిస్తున్నారు. వారి ఎంపిక పట్ల పలువురు అభినందిస్తున్నారు. ప్రస్తుతం ఆ కుటుంబం ఉద్యోగరీత్యా జిల్లా కేంద్రంలో స్థిరపడింది. భవిష్యత్తులో ఆ ముగ్గురు సోదరులు పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి పదవులను చేపడతారన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# బిజెపి అడుగులకు మడుగులొత్తుతున్న డబుల్ ఇంజన్ కూటమి సర్కార్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



జగ్గయ్యపేటలో జరిగిన జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలో ప్రసంగిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ.

**జగ్గయ్యపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ కూటమి సర్కార్ కేంద్రంలోని బిజెపి అడుగులకు మడుగులొత్తుతూ ప్రజావ్యతిరేక పరిపాలన చేస్తున్నారని భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆరోపించారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం జరిగిన జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత వందలాది మంది పార్టీ కార్యకర్తలు, మహిళలతో ఎర్రజెండాలు చేతపట్టి పట్టణ ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు జిల్లా పార్టీ కార్యదర్శి దోనెపూడి శంకర్ అధ్యక్షత వహించారు. సభలో జాతీయ నాయకులు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ జెన్ని విల్సన్, ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర, స్థానిక నేతలు అంభోజి శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు, పోతుపాక వెంకటేశ్వర్లు, నీలకంఠ శివప్రసాద్, మెటికల శ్రీనివాసులు, మాశెట్టి రమేష్ బాబు, భోగ్యం నాగులు, మహ్మద్ అసదుల్లా, కరీం సిపిఐ కార్మిక సంఘాల నాయకులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేని పార్టీ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. కేంద్రం ప్రజల నడ్డివిరిచి అంబాని, ఆదానిలకు సంపదను దోచిపెడుతుందన్నారు. చిల్లర వర్తక వ్యాపారాలు, చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని నిందించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆదాని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అదే బాటలో నడుతుందని ఇది సిగ్గుచేటని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతాన్ని పారిశ్రామిక క్యారిడార్‌గా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కొందరు మాత్రం ఆదానీ కారిడార్‌గా ప్రకటిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారంటూ విమర్శించారు.

## నీటి పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నీటి పన్ను బకాయిలపై వడ్డీ రూ.85.81 కోట్లను ఒకేసారి మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భూ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఎఫ్‌ఎసి) జి.జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 సంవత్సరం వరకూ సాగునీటి పన్నులకు సంబంధించిన బకాయిలపై వడ్డీని రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.గత ఏడాది రెండు తరుణాల్లో ఎదుర్కొన్న నష్టాల రీత్యా సాగునీటి పన్ను మినహాయింపును ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ దిశలో చర్యలు తీసుకుంటామని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వాగ్దానం చేసారు.ఆ మేరకు సాగునీటి పన్నును రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కోనలో వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ

**పెంచలకోన(రాపూరు, నెల్లూరు), ఆగస్ట్ 1, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి శుక్రవారం స్వర్ణ గరుడోత్సవ సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రంతో పాటు ఈ వారం శ్రావణ మాసం కావడంతో ఉదయం ఆదిలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు, పూలంగీ సేవ, ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఆలయం ముందు కుంకుమ పూజ నిర్వహించారు. తెల్లవారుజామున నృసింహ స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికింంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మధ్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలోపెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన,వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులున్నారు..స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# అపోలో యూనివర్సిటీకి అంతర్జాతీయ గుర్తింపు



**చిత్తూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త:** చిత్తూరు అపోలో యూనివర్సిటీకి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. అపోలో యూనివర్సిటీకి అంతర్జాతీయ స్థాయిలో ఐఎస్ఓ 21001:2018 సర్టిఫికేట్ జారీ అయ్యింది. చిత్తూరు అపోలో యూనివర్సిటీతో పాటు తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని అపోలో నర్సింగ్ కళాశాలకు సైతం ఈ సర్టిఫికేట్ లభించింది. ఈ సర్టిఫికేట్ విద్యాసంస్థల నిర్వహణ నాణ్యతకు సంబంధించిన అత్యంత ప్రతిష్టాత్మక గుర్తింపు. చిత్తూరు అపోలో యూనివర్సిటీ లోని డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం సర్టిఫికేట్ హ్యాండోవర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. బిఎస్ఐ ఇండియా డైరెక్టర్ ఎం.మహేష్ మల్పధక్ ఐఎస్ఓ 21001:2018 సర్టిఫికేట్లను యూనివర్సిటీ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పోతురాజు, చిత్తూరు అపోలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి, చెన్నై అపోలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యశక్తిలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్‌భట్ మాట్లాడుతూ అపోలో యూనిర్సిటీ ఆధునిక విద్యా ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో విశ్వసనీయతను చాటుకుందని, ఐఎస్ఓ సర్టిఫికేట్ పొందడం ద్వారా తమ విద్యా, పరిపాలన విధానాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వున్నాయని నిరూపించుకున్నామన్నారు. ప్రస్తుతం నాక్ అక్రిడిటేషన్ ప్రక్రియలో వున్నామని, వచ్చే ఏడాది జూన్ నాటికి నాక్ గుర్తింపు పొందే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అపోలో నాలెడ్జ్ సిఇఓ శివరామకృష్ణన్ వర్చువల్‌గా మాట్లాడుతూ ఈ సర్టిఫికేట్ అపోలో యూనివర్సిటీకి గౌరవం మాత్రమే కాక బాధ్యతను కూడా పెంచిందన్నారు.

## టిడిపి పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదు: పల్లా

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాలకొండ నియోజకవర్గ నాయకుల నిరక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం విశాఖపట్నం పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన పార్టీనేతల పనితీరుపై సమీక్షా సమావేశంలో, పార్టీ కీలక కార్యక్రమాలపై నేతల ప్రవర్తనను ఆయన తీవ్రంగా విమర్శించారు. టీడీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు "సుపరిపాలనతొలి అడుగు" వంటి కార్యక్రమాల్లో పాలకొండ నేతల నిరక్ష్యం వ్యవహరించారని పల్లా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత స్వార్థం కోసం గ్రూప్ రాజకీయాలు చేస్తే, అధినాయకత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదని, ఇది కార్యకర్తల పార్టీ.. ప్రతి ఒక్కరు పార్టీ విధానాల్ని గౌరవిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జి పాలకొండ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతాన్నికి కృషి చేయాలని ఆదేశించారు.

## వైకాంగ్రెస్ నేత జగన్ పట్ల సిఎం చంద్రబాబు సంయమనం పాటిస్తున్నారు - బిజెపి ఎంపి సిఎం రమేష్

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబును,ఎన్డీఏ ప్రభుత్వాన్నివిమర్శించే నైతిక హక్కు వైకాంగ్రెస్ పార్టీ నేత జగన్‌కు లేదని భారతీయ జనతాపార్టీ ఎంపీ సిఎం రమేష్‌చంద్రబాబు జగన్ లాంటి కక్ష సాధింపు వ్యక్తిత్వం కాదన్నారు. ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్ అని విమర్శించారు. వైకాంగ్రెస్‌పార్టీ కక్ష సాధింపు జాబితా పంపుతానని,జగన్ చదువుకోవాలని ఎద్దేవా చేశారు. 'చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు. పెద్దిరెడ్డిపై సిఎంకు కక్షసాధింపు ఉంటే ఎప్పుడో చర్యలుండేవి. ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు.వైకాపా పాలనలో కూటమి నాయకులు,కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. చంద్రబాబు,పవన్‌ను బయటకు రాకుండా అడ్డుకున్నారు. వైకాపా నాయకులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే సిఎం పిలుపే కారణం.వైకాపా హయాంలో జరిగిన ప్రతి అవినీతిపై సిఎం చంద్రబాబు విచారణ జరిపించాలి. రాష్ట్రంలో పోలీసు సిబ్బంది సరిపోకపోతే సిబీఐ,ఈడీ సహకారం కోరతాం.

## మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం : మంత్రి ఆనం

**ఆత్మకూరు (నెల్లూరు), ఆగస్టు 1, ప్రభాతవార్త :** మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు మంచి భవిషనయత్‌ను అందించి ఈప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా మెగా జాబ్‌మేళాను నిర్వహించామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి ఆనం సారధ్యంలో మెగా జాబ్‌మేళాను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలనతో జాబ్‌మేళాను ప్రారంభించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కెంపెనీల చుట్టూ తిరగకుండా కంపెనీలే మనముందుకొచ్చి ఉద్యోగాలి చ్చేలా మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టామని, ఇంతటి గొప్ప సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. జిల్లాలో ఇంత పెద్ద జాబ్‌మేళా గతంలో ఎప్పుడూ జరగలేదని, ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశామన్నారు. రెండు రోజులపాటు ఈ జాబ్‌మేళా ను నిర్వహిస్తామన్నా రు. సుమారు 90 కిపైగా రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని, సుమారు 3వేలకు పైగా యువతీ యువకులు రిజిష్ట్రేషన్లు చేసుకొని జాబ్‌మేళాలో పాల్గొంటున్నార న్నారు. నిర్దిష్ట ప్రక్రియల మేరకు ఎంపికలు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్, స్పాట్ రిజిస్ట్రేషన్‌లు, విద్యార్థతల పరిశీలన, కంపెనీల ఎంపిక, ఇంటర్వ్యూలు, స్పాట్ అపాయింట్‌మెం ట్‌లు వంటి దశల వారీగా ఎంపిక పూర్తిచేస్తున్నార న్నారు. మెట్ట ప్రాత నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం గుండ్రా సతీష్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. జాబ్‌మేళాకఉ వచ్చిన ప్రతి ఒక్కరికి ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గొప్ప సంకల్పంతో ఈ జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. పదేపదే జాబ్‌మేళాపై తనతో మాట్లాడుతూ ఎక్కువ కంపెనీలు వచ్చేలా కృషి చేశారని, అధికారులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి అందరిని సమన్వయం చేసుకుంటూ అన్నీ తానై ముందఉకు నడిపించారన్నారు. నిరుద్యోగ యువత అందరూ మన ఇంటి ముందుకు వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ పొందాలని పిలుపునిచ్చారు. సుమారు 30కిపైగా కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయని ప్రతి ఒక్కరూ ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యారంగంలో నూతన సంస్కరణలకు నారాయణ శ్రీకారం

## సాంకేతిక సహకారానికై గూగుల్ క్లౌడ్ ఇండియాతో అవగాహన ఒప్పందం



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** విద్యారంగంలో నవ శకానికి నాంది పలికే విధంగా ఆసియాలో అతి పెద్ద విద్యాసంస్థలలో ఒకటైన నారాయణ విద్యాసంస్థ, గూగుల్ క్లౌడ్ ఇండియాతో సాంకేతిక సహకారం కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తాజా జనరేటివ్ ఏఐ, క్లౌడ్ పరిజ్ఞానంతో విద్యారంగంలో నూతన సంస్కరణలు చేపట్టేందుకు, విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నారాయణ విద్యాసంస్థ గూగుల్ క్లౌడ్‌తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, అద్భుతమైన ఫలితాలు సాధించేలా విద్యను అందించడంలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఒప్పందం ప్రకారం, నారాయణ సంస్థ తమ మొత్తం డిజిటల్ మౌలికసదుపాయాలను గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫ్లామ్ (జిసిపి)తో అనుసంధానం చేయనుంది. దీనివల్ల విద్య మరింత మెరుగు పడుతుంది. ముఖ్యంగా భారత్‌లోని చిన్న పట్టణాలు, గ్రామాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా విద్య రంగంలో కొత్త ఆవిష్కరణలకు దోహదపడేలా గూగుల్ క్లౌడ్‌కి అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందించనుంది. నారాయణ సంస్థ గూగుల్ క్లౌడ్ అస్టేటెడ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ జెమినీ 2.5 ప్రొ, జెమినీ ఫ్లాష్ లను వెర్టెక్స్ ఏఐ ద్వారా వినియోగించబోతున్నారు. దీని ద్వారా ప్రతి విద్యార్థి అవసరాలకు అనుగుణమైన సౌకర్యవంతమైన లెర్నింగ్ సిస్టమ్స్ అభివృద్ధి చేయబడతాయి. ప్రతి విద్యార్థి ప్రతిభ, నేర్చుకునే వేగం, విద్యాశైలి ఆధారంగా ఏఐ ఆధారిత విద్యా ప్రయాణాలు రూపొందించబడతాయి. నారాయణ సంస్థ గూగుల్ భాగస్వామ్యం, భారత విద్యా రంగాన్ని ప్రస్తుతానికి తగ్గట్టుగా కొత్త మార్గాల్లో ముందుకు తీసుకెళ్లబోతోంది. నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ గూగుల్ క్లౌడ్ ఇండియాతో కలిసి విద్యను కొత్త దిశగా తీసుకెళ్తుంది. కొత్త ఒప్పందం ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత అవసరాలపై దృష్టి పెట్టే, అందరికి ఉపయోగపడే విధంగా ఫలితాలను ఆవిష్కరించే విద్యావిధానాలను అభివృద్ధి చేయనుంది. నారాయణ గ్రూప్ తమ డిజిటల్ వ్యవస్థను పూర్తిగా గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫ్లామ్‌తో అనుసంధానించనుంది. దీని వల్ల నారాయణ విద్యను మరింత మెరుగుపరిచేందుకు, ప్రత్యేకించి చిన్న పట్టణాలు, గ్రామాల్లోని విద్యార్థులకు మంచి విద్య అందించేందుకు మార్గం సుగమమవుతుంది. గూగుల్ క్లౌడ్ ఆధునిక ఏఐ టెక్నాలజీతో విద్యా రంగంలో కొత్త సాధనాలు అభివృద్ధి చేయటానికి అవసరమైన సాంకేతిక మద్దతును అందిస్తుంది. నారాయణ, గూగుల్ క్లౌడ్ రూపొందించిన పెద్ద లాంగ్వేజ్ మోడల్స్ (జెమిని 2.5 ప్రొ, జెమిని ఫ్లాష్) ఆధారంగా స్టూడెంట్లకు అనుగుణంగా పనిచేసే స్మార్ట్ లెర్నింగ్ టూల్స్ తయారు చేయనుంది. నారాయణ విద్యాసంస్థల అధ్యక్షుడు పునీత్ కొత్తవ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి ప్రత్యేకం. అందుకే అతని చదువూ ప్రత్యేకంగా ఉండాలి. ఈ భాగస్వామ్యం ద్వారా నారాయణ డిజిటల్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, విద్యార్థులకి అవసరమైన విధంగా ఏఐ ద్వారా సహాయం అందించబోతున్నామన్నారు. ఈ టెక్నాలజీ అంతా నారాయణ గ్రూప్‌కి చెందిన ఎన్ లెర్న్, ఎన్ కాన్సెప్ట్ అనే డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ద్వారా అందించబడతాయన్నారు.

# టిడిపి హయాంలోనే అసలైన మద్యం అవినీతి

## - వైయస్ఆర్‌సిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తరపతినిధి:** సీఎం చంద్రబాబు చంద్రబాబు తన అవినీతిపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే లేని లిక్కర్ స్కాంను సృష్టించారని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.నేరాలు,దుర్మార్గాలు చేయడం అవి ఎదుట పక్షంపై వాటిని నెట్టడం చంద్రబాబుకు అలవాటైందన్నారు.ఆయన భజన సంస్థలు వైకాంగ్రెస్ పార్టీపై విష్రచారం చేస్తున్నారని, ప్రజలు వారికి తగిన మూల్యమే చెల్లిస్తారన్నారు.విజయవాడలోని ఏసీబీ కోర్టు బయట మీడియాతో మాట్లాడుతూ కట్టుకథలు, పిట్టకథలతో లిక్కర్ స్కాం దర్యాప్తును రోజుకో మలుపు తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడో దొరికన నోట్ల కట్టలకు, లిక్కర్ స్కాంలో అక్రమ కేసులు బనాయించిన వారికి అంటగట్టి కుట్రపూరితంగా బురదచల్లే కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 2014- 19 మధ్య చేసిన అవినీతి నుంచి తప్పించుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు లిక్కర్ స్కాంను సృష్టించారు. ఈ స్కాంతో దుబాయ్, హైదరాబాద్‌లకు సంబంధం ఉందని, ఎన్నికల్లో ఈ డబ్బును ఖర్చు చేశారని, బంగారం కొన్నారని ఇలా నోటికి ఏది వస్తే దానిని మాట్లాడుతున్నారు. మొదట్లో మొత్తం రూ.50 వేల కోట్లు అన్నారు, తరువాత దానిని తగ్గించుకుంటూ వచ్చి ఇప్పుడు రూ.3500 కోట్లు అంటున్నారు. కనీసం ఎక్కడ స్కాం జరిగిందో, ఎలా చేశారో కూడా సిట్ అధికారులకే ఒక స్పష్టత లేదు. వైయస్ఆర్‌సీపీ హయాంలో లిక్కర్ స్కాంలో ఎక్కడ పాలసీని ఉల్లంఘించారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా అన్నదాతా సుఖీభవ

## - పిఎం కిసాన్ పథకం అమలు - కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 1, ప్రభాతవార్త** మన జిల్లాలో అన్నదాత సుఖీభవ మొదటి విడతలో మొత్తం 1,95,866 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం 97.933 కోట్లు రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందని తెలిపారు. అదే విధంగా పి యం కిసాన్ 20వ విడత కింద జిల్లా వ్యాప్తంగా 1,68,350 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున 33.67 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందన్నారు. ఈ పథకం రాష్ట్ర స్థాయి ప్రారంభ కార్యక్రమం ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని దర్శి నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ వీరయ్యపాలెం గ్రామంలో ఆగస్టు 2న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగనుందని, అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు మరియు అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరగనుందని వివరించారు. అలాగే జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ఆగస్టు 2న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు వారణాసిలో ఉదయం 11 నుండి 12 గంటల మధ్య ప్రారంభించనున్నారని తెలిపారు. దీనిద్వారా సాగుదారుల కుటుంబాలు అనగా స్వంతంగా సాగు భూమిని కలిగిన రైతు కుటుంబాలు మరియు ఆర్ఓఎఫ్ఆర్ భూములు సాగుచేసే కుటుంబాలకు రూ.20,000 వార్షికంగా ప్రయోజనం లభిస్తుంది.

ఇందులో రూ.6,000 కేంద్ర ప్రభుత్వం నుండి పీఎం కిసాన్ పథకం ద్వారా, రూ 14000 రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ విడతలో ప్రతి రైతుకు ఏడిఎస్‌బి కింద 5 వేలు, పీఎం కిసాన్ కింద 2 వేలు కలిపి మొత్తం 7 వేల ఆర్థిక సహాయం లభిస్తుందని తెలిపారు. ఒకవేళ ఈ విడత లో అర్హత కల్గిన రైతులు ఆర్థిక సహాయం పొందనట్లయితే మీ సమీపంలో ఉన్న రైతు సేవకేంద్రము ను సంప్రదించి అవసరం అయిన పత్రాలు సమర్పిస్తే మలివిడత లో మొత్తం పొందవచ్చునని వివరించారు. అలాగే 2025 - 26 సంవత్సరానికి సంబంధించిన నియోజకవర్గాల వారీగా, అన్నదాత సుఖీభవ -మొదటి విడత మరియు పీఎం కిసాన్ 20వ విడత లబ్ధిదారుల వివరాలను పట్టిక ద్వారా అందజేయడమైనది.

# తప్పుచేస్తే ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే:మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గత బుధవారం శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయ పున:ప్రతిష్ఠోత్సవాల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కాన్సిస్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సమీప బంధువు బీసీ మదనభూపాల్‌రెడ్డి చేయిచేసుకున్న విషయం విధితమే. విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై చేయిచేసుకోవడం తన బంధువైనా తమ్ముడైనా ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరగడానికి ఏమాత్రం తావు లేదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి తమ తమ్ముడైనా మరేవరైనా తప్పుచేసిన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వైభవంగా ముగిసిన అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు..

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా ముగిసాయి. ఈ మేరకు ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున శుక్రవారం తెలిపారు. చివరి రోజు 5,000 మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జూలై 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహించామని.. చివరి రోజు గురువారం మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగిసిన్నట్లు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విశేష హోమాలు కార్యక్రమంలో పాల్గొని.. స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించారని మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి కృషిచేసిన దాతలు, టీటీడీ అర్చక స్వాములు, వేద పండితులు, సేవకులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## సచివాలయంలో ఆగస్ట్ 10 నుంచి ప్లాస్టిక్‌బాటిళ్ల నిషేధం

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సచివాలయంలో ఆగస్ట్ 10 నుంచి ప్లాస్టిక్ బాటిళ్ల నిషేధాన్ని విధించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఒక్కో స్టీల్ వాటర్ బాటిల్ సచివాలయంలోని ఉద్యోగులందరికి ఇస్తామని ప్రకటించింది. అన్ని శాఖలకు రీ యూజబుల్ బాటిళ్లు అందిస్తామని తెలిపింది. సచివాలయానికి ఎవరు కూడా బయట నుంచి వాటర్ బాటిళ్లు తేకూడదని స్పష్టం చేసింది.గతంలో సీఎం చంద్రబాబు సే నో..టు ప్లాస్టిక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశం ఏపీలోని ముఖ్య నగరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చాలన్నది. అయితే ఈ కార్యక్రమం పూర్తిగా కార్యరూపం దాల్చకపోవడంతో సే నో..టు ప్లాస్టిక్ అనేది కేవలం నినాదంగానే మిగిలిపోయింది.ప్లాస్టిక్ నిషేధంపై ఏపీ ప్రభుత్వం తనదైన రీతిలో కొత్త కార్యచరణ మొదలుపెట్టింది. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్న తీరులో ప్లాస్టిక్ నిషేధాన్ని ఏపీ సచివాలయం నుంచి మొదలుపెట్టనుంది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిర్మూలించాలన్న ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ బాటిళ్లను నిషేధిస్తూ.. తీసుకున్న నిర్ణయం చూస్తుంటే మరోసారి ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధానికి శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.



8లో

## టీడీపీ పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదు..
# పార్టీ శ్రేయస్సే ప్రథమం

పాలకొండ నేతల పనితీరుపై
టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అసంతృప్తి

# నాతవరం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న



నర్సీపట్నం, ఆగస్ట్ 1, ప్రభాతవార్త

నాతవరం మండలం, గునుపూడి గ్రామంలో శుక్రవారం పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరై స్వయంగా లబ్ధిదారులవద్దకు వెళ్లి, తమ చేతులమీదుగా పింఛన్లు అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏ ఇతర రాష్ట్రంలో జరగని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మన రాష్ట్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతోంది" అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి విషయాన్ని 8వ పేజీలో

# నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలి

విద్యుత్ శాఖ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వితేజ్



పాడేరు, ఆగస్ట్1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు విద్యుత్ శాఖ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వి తేజ్ అల్లూరి జిల్లాలో శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అరకులోయ మండలం సుంకరమెట్ట గ్రామాన్ని, పివిటిజి గృహాలను సిఎండి పృధ్వి తేజ్ సందర్శించారు. అనంతరం ఏపీ ఈపిడిసిఎల్ పాడేరు సర్కిల్ కార్యాలయంలో కార్యాల య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండీ పృధ్వి తేజ్ మాట్లాడుతూ నిరం తరం విద్యుత్ సరఫరా కొనసాగించడానికి, విద్యుత్ అంతరాయం లేకుండా కొనసాగించడానికి సిబ్బందికి పలు సూచనలు అయన చేసారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఎస్ఈ జి.ఎన్.ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ ఎల్‌సి హెచ్.పాత్రుడు, ఫైనాన్సు ఆఫీసర్ ఏ.శ్యామలరావు, పాడేరు డివిజన్ ఇంజనీర్ వేణుగోపాల్, రంపచోడవరం ఈఈ టి.గాబ్రియల్, ఎంఅర్టీ ఈఈ చెల్లి బాబు, సర్కిల్ సెక్షన్ సిబ్బంది సర్కిల్, డివిజన్ సిబ్బంది, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల జెడ్పీటీసీ గెలుచుకుని
# నీ స్థాయి నీకు తెలియజేస్తాం

అవినీతి సొమ్మంతా కేంద్ర దర్యాప్తు సంస్థలు కక్కిస్తాయి.. జగన్‌కు సీఎం రమేష్ హెచ్చరిక



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త

"ఉప ఎన్నికలో బీటెక్ రవి భార్యను పులివెందుల జెడ్పీటీసీగా గెలిపించుకుని నీ స్థాయి నీకు తెలియజేస్తాం" అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబులతో కలిసి శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందుల నుంచి ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్యమంత్రిగా పనిచేసిన కుటుంబం ఆ ప్రాంతాన్ని కనీసం అభివృద్ధి చేయలేదని.. రాజ్యసభ సభ్యుడిగా తాను 100 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడమే నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ హయంలో జరిగిన అవినీతి, అరాచకాలపై రాష్ట్ర పోలీస్ బిజీగా ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ, ఎన్ ఫోర్స్ మెంట్‌లు రంగంలోకి దిగి అవినీతి సొమ్ము కక్కిస్తాయని హెచ్చరించారు. వైసీపీ 8వ పేజీలో

# ఘనంగా దామా సుబ్బారావు జన్మదిన వేడుకలు



పెద్ద సంఖ్యలో హాజరైన వైసీపీ శ్రేణులు


8లో

# పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ


8లో

# హామీల అమల్లో పూర్తిగా విఫలమైన కూటమి..

ప్రభుత్వం, ప్రతిపక్షం ఒత్తిడి చేస్తే తప్ప ప్రభుత్వంలో చలనం లేదు -కూటమి పాలనపై శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర ఆక్షేపణ


9లో

# మహా వృక్షాలు పరిరక్షణ కోసం రాఖీ కట్టాలి


8లో

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత -చెట్లకు పవిత్రదారాలు కట్టి కాపాడడం మన సాంప్రదాయం : కెఎస్ విశ్వనాథన్ మెట్రోపాలిటన్ కమిషనర్


# బాబోయ్.. కుళ్ళిన మాంసంతో వంటలు..!

రుచి, రంగు కోసం కెమికల్స్ వినియోగం
-గడ్డ కట్టిన రొయ్యలు, చేపలు, పీతలు, ఇతర సీ ఫుడ్ నిల్వలు -పాటించని పరిశుభ్రత..
కొంపుకొట్టే వంట గదులు -రంగంలోకి దిగిన ఫుడ్ సేఫ్టీ లీగల్ మెట్రాలజీ అధికారులు
-విశాఖలో పలు హొటళ్లల్లో 40 మంది అధికారుల తనిఖీలు -42 ఆహార శాంపిల్స్ సేకరణ.. టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు తరలింపు
-17 కేసులు నమోదు.. 10 ఇంప్రూవ్ మెంట్ నోటీసులను జారీ

ఆకలేస్తే ఆర్డరేయడమే.. ఇప్పుడు ఇదే స్టైల్ నడుస్తోంది. రుచికరమైన, శుచికరమైన ఆహారాన్ని వండుకుని తినడం ఈ రోజుల్లో బోర్ కొట్టే విషయం.. అలా ఏ రెస్టారెంట్‌కో, హొటల్‌కో వెళ్లి చికెన్ బిర్యానీయో, మటన్ బిర్యానీయో ఆర్డరిచ్చి లాగించేయడమే లేటెస్ట్ ట్రెండ్.. రెస్టారెంట్‌కు వెళ్లే ఓపిక లేకపోతే స్విగ్గీ.. జొమోటో లాంటి ఆన్‌లైన్ ఫుడ్ సంస్థలు ఎలానూ ఉన్నాయి. ఫోన్‌లో ఒక మీట నొక్కితే డోర్ దగ్గరకు వేడివేడిగా మాంసాహారం వచ్చేస్తుంది. అయితే హొటళ్లు, రెస్టారెంట్లు అందిస్తున్న ఆ మాంసాహారం నాణ్యత ఎలాంటిది? ఆ రుచి వెనుక దాగి ఉన్న భయంకరమైన నిజాలు ఏంటి? లొట్టలేసుకుని తింటున్న ఆ మాంసం ఎన్ని రోజుల నుంచి నిల్వ ఉంటుంది? అసలు రెస్టారెంట్ల కిచెన్ రూమ్‌లో ఏం జరుగుతోందనీ తెలుసుకుంటే ఆహార ప్రియులు ఖంగు తింటారు.. కుళ్లిన చికెన్, గట్టిన చేపలు, మాగిపోయిన పీతలు, ముద్దగా మారిన రొయ్యలు, రోజుల తరబడి పైగా నిల్వ ఉంచిన మసాలా ముద్దలు.. వీటితో తయారు చేసిన వంటకాలనే విశాఖలోని ప్రముఖ రెస్టారెంట్లలో వడ్డిస్తున్నారంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.. తాజాగా విశాఖ నగరంలోని పలు హొటల్స్‌లో సేఫ్టీ లీగల్ మెట్రాలజీ అధికారులు జరిపిన తనిఖీలలో ఈ విషయాలు వెలుగు చూసాయి..


9లో

## మిల్లేనియం అప్టిట్యూడ్ అండ్ కోడింగ్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త

"అప్టిట్యూడ్ టెస్టులు మన అందరిలో ఉన్న సహజ ప్రతిభ, బలాలు, పరిమితులను బయటపెడతాయి" అని మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవి కుమార్ అన్నారు. గురువారం ద్వారకానగర్ బ్రాంచ్లో "మిల్లేనియం అప్టిట్యూడ్ అండ్ కోడింగ్ టెస్ట్- 2025" పోస్టర్ను ఆవిష్కరిస్తు, ఇలాంటి పరీక్షలు విద్యార్థుల ఆలోచనా స్థాయిని పెంపొందిస్తాయని, తద్వారా వారు పోటీ పరీక్షలను సులభంగా అధిగమించగలరని తెలిపారు. ప్రొఫెషనల్ నాలెడ్జ్తో పాటు క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ను కూడా విద్యార్థులు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మేక్ట్ అనేది ఇప్పటివరకు మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే మిల్లేనియం అప్టిట్యూడ్ టెస్ట్కు అప్డేటెడ్ వెర్షన్ అని వివరించారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా కంప్యూటర్ స్ట్రీమ్ విద్యార్థుల కోసమై కోడింగ్ టెస్ట్ ను కూడా ప్రవేశపెట్టామని చెప్పారు. ఆమెజాన్, టెస్లా, టీసీఎస్, ఇన్ఫోసిస్ తదితర అంతర్జాతీయ కంపెనీలు ఇంటర్వ్యూకు ముందు అప్టిట్యూడ్ టెస్టును నిర్వహిస్తున్న నేపథ్యంలో మేక్ట్ వంటి పరీక్షలు విద్యార్థులు తమ స్థాయిని తెలుసుకోవడానికి ఉత్తమ అవకాశం అని వివరించారు. గత సంవత్సరం సుమారు 5500 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనగా, 1000 మంది విద్యార్థులు మెరిట్ స్కాలర్షిప్లకు ఎంపికయ్యారని మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్.ఆర్ మేనేజర్ బి.దివ్య జ్యోతి అన్నారు. ఈ సంవత్సరం మేక్ట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులకు రూ. 50 లక్షల విలువైన స్కాలర్షిప్ లు అందించబడతాయని ఆమె ప్రకటించారు. పరీక్షలు అనుసూచించిన షెడ్యూల్ ప్రకారం కళాశాలలలో మరియు ఆగస్టు 2 నుండి సెప్టెంబర్ 28, 2025 వరకు ప్రతి శనివారం మరియు ఆదివారం మిల్లేనియం క్యాంపస్లో నిర్వహించబడతాయని వివరించారు. పరీక్షలో పాల్గొనదలచిన అభ్యర్థులు ఆగస్టు 1 నుండి వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఇతర సమాచారం కోసం 92487 53106, 91540 84157 నంబర్లకు సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ (బిడిఎం), అశోక్ (బిడిఈ) ఇతరులు పాల్గొన్నారు.

## ఫించన్ల పంపిణీలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి



నర్సీపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీ మణి చింతకాయల పద్మావతి శుక్రవారం తెల్లవారు జామున 6 గంటల నుండి నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి, అర్హులైన వృద్ధులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హుడికీ రూ.4,000 చొప్పున పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు. ఇది ప్రజలలో ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం," అని పేర్కొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రోత్సాహంతో నర్సీపట్నం పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతోందని పద్మావతి అన్నారు. గత సంవత్సరంలో మున్సిపాలిటీకి రూ.21 కోట్ల నిధులను తీసుకురాగా, తాజాగా మరో రూ.6 కోట్ల రూపాయలను మంజూరు చేయించినందుకు స్పీకర్కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజ్లు, కలవట్లు, స్మశానాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ఐదేళ్లతో పోలిస్తే మున్సిపాలిటీలో సేవల నాణ్యత మెరుగుపడిందని, అదే కారణంగా నర్సీపట్నం దేశవ్యాప్తంగా ఓడీఎఫ్ ప్లస్ కేటగిరీలో 30వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నర్సీపట్నాన్ని తొలి స్థానంలో నిలబెట్టేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు లులూకు ప్రభుత్వ భూముల కేటాయింపులను రద్దు చేయాలి

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త



బహుళజాతి వ్యాపార సంస్థ లులూకు ప్రభుత్వ భూములను కారుచవకగా కట్టబెట్టాల్సిన అవసరం ఏముందని కూటమి ప్రభుత్వాన్ని అఖిలపక్ష రాజకీయ పార్టీలు నిలదీశాయి. పెద్ద ఎత్తున పెట్టుబడులతో భారీ స్థాయి వ్యాపారం చేసుకునే లులూ మాల్ స్వచ్ఛంద సంస్థ కాదని కూటమి పెద్దలు గ్రహించాలని హితవు పలికాయి. లులూ సంస్థకు విశాఖ నగరంలో వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) విశాఖ జిల్లా సమితి శుక్రవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో అఖిల పక్ష రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, సీపీఎం కార్యదర్శి జగ్గు నాయుడు లు మాట్లాడుతూ విశాఖ నగరంలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని వ్యాపారం చేసుకునే లులూ గ్రూప్ కు కారు చవకగా కట్టబెట్టేందుకు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండు చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. అత్యధికధరమైన విశాఖ సాగర తీరంలో ఉండే కోట్ల విలువైన 13.74 ఎకరాల ప్రభుత్వ భూమిని నిబంధనలకు విరుద్ధంగా లులూకు కేటాయించి, ఆమేరకు జీవోను విడుదల చేయడాన్ని అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా తప్పుబట్టింది. కూటమి ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే క్రమంలోనే ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటోందని మండిపడింది. లులూ సంస్థ యాజమాన్యంతో ప్రభుత్వ పెద్దలు రహస్యంగా చేసుకున్న ఆర్థిక ఒప్పందాల కారణంగానే ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొంది. లులూ చేసేది పక్కా వ్యాపారమే అయినప్పుడు అత్యంత కారుచవకగా భూములను ఎందుకు ఇవ్వనున్నట్లో తెలపాలని డిమాండు చేసింది. ఆ సంస్థ నిర్వహించే మాల్లో ఎంతమందికి ఉద్యోగాలు లభిస్తాయో చెప్పకుండా భారీగా ఉపాధి అవకాశాలు వస్తాయంటూ కూటమి పెద్దలు ఊదరగొడుతూ నగర ప్రజలను మోసగించడమేనని పేర్కొంది. లులూ మాల్ వలన బీచ్ రోడ్డులోని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వేల మంది ఉపాధిని కోల్పోతారనే విషయం ప్రభుత్వ పెద్దలకు తెలియదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. బిడ్డు కూడా ఆహ్వానించకుండా నిబంధనలను తుంగలోతొక్కి సాగర తీరంలో ఉండే రూ 13.74 ఎకరాల భూమిని 99 ఏళ్ల పాటు (అంటే శాశ్వతంగా) అప్పగించడం వెనుక పెద్ద కుంభకోణం ఉందని అభిప్రాయపడింది. ఇప్పటికైనా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పనులు మానుకుని లులూ కు చేసిన భూ సంతర్పణను నిలిపివేయాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండు చేసింది. లేని పక్షంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్టు స్పష్టం చేసింది. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) ఫ్లోర్ లీడర్ బి.గంగారావు, సీపీఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ - ఏం. కొండయ్య, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపోరు - దేవ, సిపిఐ జిల్లా కార్యవర్గం ఎం.పైడిరాజు, కె.సత్యనారాయణ, ఎం. మన్మధరావు, సి. ఎన్ క్షేత్రపాల్, ఆర్. శ్రీనివాస్, ఎం. ఎ బేగం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో గందరగోళం

### అరుబయట తిరుగుతున్న విద్యార్థులు

### -పాఠశాల ఆవరణలో మద్యం లీలలు -పట్టించుకోని ఉపాధ్యాయులు

సింహాచలం, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఎందరో విద్యార్థులకి విద్య అందించిన అడివివరం ఏపీ ఆర్ గురుకుల పాఠశాల క్రమశిక్షణ కరువు యంది. విద్యార్థులు అరుబయట తిరుగుతున్నట్లు విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. పూర్తి వివరాలు లోకి వెళ్లగా కొంత మంది విద్యార్థుల తల్లితండ్రులు బయట ఉన్న హెూటల్ కి, షాప్ లకి ఫోన్ పే చేయడం జరుగుతుంది అని, అక్కడికి విద్యార్థులు వచ్చి చిరు పదార్థాలు తింటున్నారు అని పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిదంగా విద్యార్థుల అనారోగ్యం ఉన్నపుడు వార్డెన్ గాని సంబది త ఉపాధ్యాయ లు పట్టించుకోవడం లేదు అని? ఇటీవలే నలుగురు విద్యార్థులు మద్యం బోటల్ తో పాఠశాల పి.డి. దొరకడం వారిని మందలించడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయ. పాఠశాల దగ్గరలో మద్యం షాప్ ఉండడం కూడ ఒక ప్రధాన కారణం అని స్థానికులు వాపోతున్నారు. గతంలో ఎప్పుడు ఇటువంటి ఆరోపణలు లేవు అని, విద్యార్థుల క్రమశిక్షణ తగ్గింది అని దీనిపై అధికారులు దృష్టిపెట్టాలి ఆని విద్యార్థుల తల్లితండ్రులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఒక స్కూల్ కమిటీ వేసి విద్యార్థుల సమస్య పై పోరాడవలసి ఉంది ఇంత జరగుతున్న స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు ఎందుకు ప్రశ్నించలేదు.




# ఘనంగా దామా సుబ్బారావు జన్మదిన వేడుకలు

















విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త

స్థానిక 86వ వార్డులో శుక్రవారం దామా సుబ్బారావు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఘనంగా జరిగాయి. వివిధ పార్టీల నాయకులు, దామా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. సహజంగా ప్రతిఏటా దామా జన్మదిన వేడుకలు జరగడం ఒక ఎత్తు. ఈసారి రాజకీయ నేపథ్యంలో ఘనంగా జరగడం విశేషం. వార్డులో పలు ప్రాంతాల్లో దామా జన్మదిన వేడుకలలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దామా కార్పోరేటర్గా ఓటమి చెందడం వార్డులో ప్రజలకి మింగుడుపడలేదు. వార్డులో దామా పట్ల సానుభూతి పవనాలు గట్టిగానే కనిపిస్తున్నాయి. కాగా, గత స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసిన దామాను వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు వాళ్ల స్వార్థప్రయోజనాల కోసం ఓడగొట్టిన విషయం అందరికీ తెలిసిందే.. ఆయన ఏ పార్టీలో చేరితే అందులో చేరాలని దామా అభిమానులు ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ జన్మదిన వేడుకలు ప్రాధాన్యతను సంతరించుకుంది. అందుకనే జన్మదిన వేడుకలలో వివిధ పార్టీలకు చెందిన శ్రేణులు పాల్గొన్నారు. వాస్తవానికి దామా కార్పోరేటర్గా ఓటమి చెందడం వెనుక కొంతమంది వైసీపీ నాయకుల హస్తం ఉంది. దీంతో మనస్తాపానికి గురైన దామా వైసీపీకి దూరంగా ఉన్నారు. కూటమి పార్టీలలో చేరుతారని, ప్రధానంగా బీజేపీలో చేరుతారనే పుకార్లు షికారు చేశాయి. వైసీపీలో దామా బలమైన నాయకుడు కావడంతో ఆయనను బుజ్జగించాలనే ఉద్దేశంతో వైసీపీ నాయకులు జన్మదిన వేడుకలకు హాజరు అయినట్లు తెలుస్తోంది. అలాగే బీజేపీ నాయకులు కూడా దామా జన్మదిన వేడుకలలో హల్ చల్ చేయడం విశేషం. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, మాజీ ఏపీ టీఎస్ చైర్మన్, టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి, వెలుగుల పరశురాముడు, చేగొండి శ్రీనివాసరావు, భూపతిరాజు శ్రీనివాసరాజు, రామచంద్రరాజు, శ్రీనివాస్ పట్నాయక్, రాజ్కుమార్ ఆచార్య, చిట్టి దేవుడు, బాలకృష్ణ, పరదేశి, నిర్మల, వరలక్ష్మి, అల్లావుద్దీన్, నజీర్, నజీమ్, దేవా, మస్తాన్, సుబ్బరాజు, సాయి, అర్జున్, రెడ్డి, నరేంద్ర, దుర్గమ్మ, అభిమా నులు, కార్యకర్తలు మహిళలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నాతవరం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న

7వ తరువాయి ..

ప్రస్తావిస్తూ, రెండు రోజుల క్రితం రూ.11 కోట్లు బయటపడిన ఉదాహరణను సూచించారు. మద్యం కుంభకోణంలో మొత్తం రూ.10వేల కోట్ల వరకు నిధులు దారి మళ్లించబడ్డాయని ఆరోపించారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతో, నూతన ప్రభుత్వం ఆర్థికంగా కష్టపడాల్సి వస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 14 వేల పంచాయతీల్లో పింఛన్లు పంపిణీ జరుగుతున్నాయని, ఈ నెలలో మొత్తం 64 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 41,882 మంది లబ్ధిదారులకు రూ.18 కోట్లు, నాతవరం మండలంలో 11,093 మందికి రూ.4.62 కోట్లు ఖర్చవుతోందన్నారు. ప్రత్యేకంగా గునుపూడి గ్రామంలోనే 716 మందికి రూ.27.63 లక్షలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల వితంతు మహిళలకు రూ.700 కోట్లు, కొత్తగా అర్హత పొందిన 1.08 లక్షల మందికి రూ.43.40 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఈ కొత్త లబ్ధిదారుల్లో నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన 750 మందికి రూ.30 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా, అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో మొత్తం రూ.20 వేలు జమ అవుతాయని చెప్పారు. ఇందులో రూ.14వేలు రాష్ట్ర ప్రభుత్వం, రూ.6వేలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇది మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. జిల్లాలో మొత్తం 2.31 లక్షల మందికి రూ.161 కోట్లు, నాతవరం మండలంలో 10,596 మందికి రూ.7.42 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు. గ్రామ అభివృద్ధి కోణంలో కూడా స్పీకర్ స్పష్టమైన హామీలు ఇచ్చారు. గునుపూడిలో రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే రూ.49.55 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. తాండవ ప్రాజెక్టుకు ఈ ఏడాది రూ.8 కోట్లు మంజూరు చేయించామని, మరిన్ని నిధులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్పీకర్ అకస్మికంగా గునుపూడి జడ్పీ హైస్కూల్ను సందర్శించి, పాఠశాల పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులకు కావలసిన వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, ఆట వస్తువులు తానే స్వయంగా అందిస్తానని చెప్పారు. స్కూల్ టాయిలెట్లకు అవసరమైన 16 తలుపులు, స్కూల్ పెయింటింగ్ కోసం నిధులు, విద్యార్థుల కోసం 10 స్టడీ టేబుల్స్ మంజూరు చేస్తానని ప్రకటించారు. తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, గ్రామస్తుల సహకారంతో మరో 10 టేబుల్స్ అందించనున్నట్లు తెలిపారు. స్పీకర్ తన ప్రసంగం చివరిలో, "ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం ప్రతి నాయకుని బాధ్యత" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, నందిపల్లి వెంకట రమణ , నియోజకవర్గం జన సేన ఇంచార్జ్ నాయకులు సూర్య చంద్ర,నర్సీపట్నం ఆర్డీఓ వివి రమణ, నాతవరం తహసీల్దారు వేణుగోపాల్ ,నాతవరం మండల అభివృద్ధి అధికారిని,మాజీ ఎంపీపీ లు కొండబాబు ,విజయ్ కుమార్ గునుపూడి గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎస్ స్వామి నాయుడు తెలుగు యువత మండల అధ్యక్షులు శెట్టి లోవ,వెలగల వెంకటరమణ ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య వివిధ గ్రామాలనుండి టీడీపీ నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదు..

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాలకొండ నియోజకవర్గ నాయకుల నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం విశాఖపట్నం పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన పార్టీనేతల పనితీరుపై సమీక్షా సమావేశంలో, పార్టీ కీలక కార్యక్రమాలపై నేతల ప్రవర్తనను ఆయన తీవ్రంగా విమర్శించారు. టీడీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు "సుపరిపాలన-తొలి అడుగు" వంటి కార్యక్రమాల్లో పాలకొండ నేతల నిర్లక్ష్యం వ్యవహరించారని పల్లా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత స్వార్థం కోసం గ్రూప్ రాజకీయాలు చేస్తే, అధినాయకత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదని, ఇది కార్యకర్తల పార్టీ.. ప్రతి ఒక్కరు పార్టీ విధానాల్ని గౌరవిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జి పాలకొండ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతాన్నికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి పాతాళ భూదేవి, టీడీపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో రహదారి వృద్ధికి శ్రీకారం : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, ఆగస్ట్ 1, ప్రభాతవార్త



"ప్రతి గ్రామానికి సరైన రవాణా సౌకర్యాలు అందించడమే నా లక్ష్యం. అందుకే రహదారి వనరులపై ప్రత్యేక దృష్టి సారించాను," అని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజక వర్గంలోని నర్సీపట్నం, గోలుగొండ, నాతవరం, మాకవరపాలెం మండలాల్లో నాబార్డ్ నిధులతో మొత్తం తొమ్మిది రహదారి నిర్మాణాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వెల్లడించారు. "ఇవి మంజూరైన జీవోఆర్టీ నెంబర్ 309 ప్రకారం, రూ.6.55 కోట్ల వ్యయంతో 20.08 కిలోమీటర్ల రహదారులు నిర్మించబోతున్నాం," అని చెప్పారు. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా కొన్ని పనులకు కాంట్రాక్టర్లు ఎంపికవగా, మరికొన్ని టెండర్లు ముగిసిన దశలో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు.

### మండలాల వారీగా ఆయన వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి:

గొలుగొండ మండలంలో నర్సీపట్నం-కాకరపాడు రోడ్డును అమ్మపేట వరకు విస్తరించేందుకు రూ.50 లక్షలు, పీకే గూడెం-లక్ష్మీపురం: 1.60 కిమీ రహదారి కోసం రూ.50 లక్షలు, గడంపాలెం మార్గంలో చొడియం, విప్పలపాలెం మీదుగా: రూ.60 లక్షలు, కాకరపాడు- జోగంపేట మార్గం (సలికమల్లవరం మీదుగా): 2 కిమీకి రూ.75 లక్షలు నిధులతో నిర్మిస్తామని అన్నారు. నర్సీపట్నం మండలంలో వేములపూడి-పెదఉప్పారగూడెం: 1.60 కిమీ రోడ్డుకు రూ.60 లక్షలు, కృష్ణాపురం%-%వేములపూడి (బుచ్చన్నపాలెం మీదుగా): 3.68 కిమీ బీటీ రీన్యూవల్స్ కు రూ.90 లక్షలు, నాతవరం మండలంలో తాండవ ప్రాజెక్ట్ జంక్షన్ నుంచి కురువాడ వరకు (పూటమల్ల, మదవనగరం మీదుగా): 3 కిమీకి రూ.135 లక్షలు, కాకరపాడు-దారపాలెం (కోతపాలెం మీదుగా): 3 కిమీకి రూ.90 లక్షలు, మాకవరపాలెం మండలంలో తాల్లపాలెం ఆర్ రోడ్డు నుంచి గంగావరం వరకు 1.60 కిమీకి రూ.45 లక్షలు నిధులతో నిర్మిస్తామని చెప్పారు. "ఈ రహదారులు పూర్తయిన వెంటనే గ్రామాల మధ్య రవాణా మరింత వేగవంతం అవుతుంది. ఇది పల్లె అభివృద్ధికి దోహదం చేస్తుందని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే నా అభిమతం," అన్నారు.

## పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త

స్థానిక 41వ వార్డు పరిధిలో జ్ఞానాపురం ప్రాంతంలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా ఆయన పింఛన్ సొమ్మును అందించారు. అలాగే వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలు క్షేమంగా, సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జోనల్ కమిషనర్ రాము, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, కూటమి పార్టీల అధ్యక్షులు అంథోని శేఖర్, మధు బాబు, సంజీవరావు తో పాటు కూటమి నేతలు రమణ, సన్నీ, సునీత, రవి, దేవి, ఫ్రాన్సిస్, చిన్ని రెడ్డి, ఏ పి డి పుణ్యవతి, కూటమి పార్టీల వార్డు ఇంచార్జి బానోజీ రావు పాల్గొన్నారు...

## పులివెందుల జెడ్పీటీసీ గెలుచుకుని నీ స్థాయి నీకు తెలియజేస్తాం

7వ తరువాయి ..

పాలనలో ఇసుక, లిక్కర్, భూములు, మెడికల్, విద్య తదితర రంగాల్లో జరిగిన అవినీతి నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనేక లేఖలు రాశానన్నారు. కక్ష సాధింపు రాజకీయాలను రాష్ట్రానికి పరిచయం చేసిన జగన్మోహన్ రెడ్డి ఆ పంథా మార్చుకోవాలని చుట్టూ ఉన్నవాళ్లు చెబుతున్నా ఇప్పటికీ వినడం లేదని తనకు సమాచారం ఉందన్నారు. సింహాచలం ధర్మకర్తల మండలి చైర్మన్ విషయంలో గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును ఎన్ని ఇబ్బందులు పెట్టారో గుర్తు చేశారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు కూటమి నేతలు ఎవర్నీ వేధించకుండా వదిలిపెట్టని జగన్మోహన్ రెడ్డి.. ప్రతిపక్షంలో ఉండగా ఇప్పుడు కక్షసాధింపు గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా వేధించిన పార్టీ గురించి, వ్యక్తుల గురించి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు వద్ద ప్రస్తావిస్తే.. "రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మీరు కూడా మీ మైండ్ సెట్ మార్చుకోండి" అని విస్పష్టంగా చెప్పి తన ఆవేశం మీద నీళ్లు చల్లారని వ్యాఖ్యానించారు. బీజేపీ విజయనగరం ఎంపీ స్థానానికి పోటీ చేసి పకడ్బందీ రాజకీయ వ్యూహంతో ఎన్నికలకు వెళ్తే వైసీపీకి నాలుగైదు సీట్లు కూడా వచ్చేవి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో రాష్ట్రానికి విశేష ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. చంద్రబాబు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ కాగా, జగన్మోహన్ రెడ్డిని అరాచకానికి బ్రాండ్ అంబాసిడర్ అని సీఎం రమేష్ అభివర్ణించారు. కూటమి పార్టీ నాయకులు తప్పు మాట్లాడితే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అమిత్ షా మందలిస్తారని.. మహిళలను కించపరిచేలా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని వెనకేసుకుని రావడం జగన్మోహన్ రెడ్డి నైజాన్ని తెలియజేస్తుందన్నారు.

### లిక్కర్ స్కాంలో జగన్ దోషిగా తేలడం ఖాయం: గంటా

జగన్మోహన్ రెడ్డి పర్యటనను అడ్డుకోవాలనుకుంటే అసలు ఆయన కాలు బయట పెట్టగలడా అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును బయటకు రానివ్వకుండా గేటుకు తాళం వేయడం, హౌస్ అరెస్ట్ చేయడం తమకు కూడా వచ్చని.. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పార్టీ కావడం వల్ల అలాంటి చర్యల జోలికి తాము వెళ్లడం లేదన్నారు. లిక్కర్ స్కాంలో వేళ్లన్నీ జగన్ వైపే చూపిస్తున్నాయని, ప్రధాన దోషిగా తేలడం ఖాయమని చెప్పారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టించుకోకుండా, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పైన ఇప్పుడు చంద్రబాబు కక్ష సాధిస్తున్నారన్న జగన్ మాటల్లో పస లేదన్నారు. అధికారానికి ఎప్పుడూ దగ్గర కాలేననే వాస్తవాన్ని గుర్తించిన జగన్మోహన్ రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లి మతి భ్రమించినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

### జగన్ నైజం ఫ్యాక్షనిజం : పంచకర్ల

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు రాజకీయాలను ప్రోత్సహించినట్టయితే జగన్ పరామర్శలు.. పర్యటనలు.. చేయగలిగేవాడే కాదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపైకి మా వాళ్లను పంపి హత్యలు చేయిస్తే అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యానాల ద్వారా నిజమైన ఫ్యాక్షన్ లీడర్ బుద్ధి బహిర్గతం చేసుకున్నారని విమర్శించారు. రాజకీయాల్లో ఉన్నవారు సైతం సిగ్గు పడేట్టుగా జగన్మోహన్ రెడ్డి పదజాలం ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి గాడు అప్పలనాయుడు కూడా పాల్గొన్నారు.

## మహా వృక్షాలు పరిరక్షణ కోసం రాఖీ కట్టాలి

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త

మహా వృక్షాలు పరిరక్షించుకోవాలని, పరిరక్షణ కోసం రాఖీ కట్టాలి అని విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నంలోని దొండపర్తి రైల్వే గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న 138 సంవత్సరాల మహా మర్రి వృక్షానికి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో నేతృత్వంలో సెంట్ జోసెఫ్ కళాశాల, లిటిల్ ఏంజెల్స్ విద్యార్థినులతో రాఖీ కట్టి పూజించిన తర్వాత ఆయన మాట్లాడారు. ఈ మహా వృక్షానికి రాఖీ కట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాన్ని గుర్తు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బిష్ణోయి తెగ త్యాగాలను, సుందర్ లాల్ బహుగుణ సాగించిన ఉద్యమం, పిప్లాంత్రి గ్రామంలో ఆడపిల్ల పుడితే 111 మొక్కలు నాటి సాగిస్తున్న పండగ కార్యక్రమం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. వాటిని దృష్టిలోనికి తీసుకుని 2000 సంవత్సరం నుండి గ్రీన్ క్లైమేట్ టీం ఈ మహా వృక్షాన్ని కాపాడి చెట్లకు పవిత్రధారాలు కట్టి కాపాడడం మన సాంప్రదాయంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మోహన లక్ష్మీ మాట్లాడుతూ సమస్త జీవరాశిని కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు. భూమి మీద ఏ జీవి అంతరించిన దాని ప్రభావం మానవాళి మీద ఉంటుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వృక్షాబంధన కార్యక్రమం నిర్వహించడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అత్యధికులను భాగస్వాములు చేయాలని ఆమె కోరారు. విశాఖపట్నం పోర్టు ఉద్యానవన శాఖ అధికారిణి రాధిక మాట్లాడుతూ విద్యార్థినులతో వృక్షాబంధన్ కార్యక్రమం ఆనందదాయకం అన్నారు. మన తల్లి మనకు జన్మనిస్తే చెట్లు మనకి ప్రాణవాయువుని అందిస్తున్నాయన్నారు. అందుకే మనం చెట్లను కాపాడుకోవాలి, పెంచాలి అని కోరారు. ఈ నేపథ్యంలో తమ సంస్థ 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా చేయి చేయి పట్టుకుని మహా మర్రి మాను చుట్టు ఒక వలయంలా తయారై మహా వృక్షాలను తాము కాపాడుకుంటామని పేర్కొన్నారు. చెట్టును పట్టుకొని చెట్టుకి మనిషికి విడదీయరాని సంబంధం ఉన్నదని గుర్తుంచుకోవాలని నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో వనమాలి సీటిజి గ్రూప్ విద్యార్థులకు మొక్కలు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జె వి రత్నం, కోఆర్డినేటర్ జె రాజేశ్వరి, వనమాలి సిటిజి అడ్మిన్ మళ్ళ సరిత, ప్రతినిధులు విజయలక్ష్మి, చింతకాయల సుభారమా ఐఐఏఎం నుండి డాక్టర్ వరలక్ష్మి, సమత డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## హామీల అమల్లో పూర్తిగా విఫలమైన కూటమి..

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త

ప్రజలకిచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహంవ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతగల ప్రతిపక్షంగా ఒత్తిడి చేస్తే తప్ప హామీలు అమలుకు ముందుకు రావడం లేదని మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కేవలం వైయస్సార్సీపీ ఒత్తిడి ఫలితంగానే అమ్మఒడి అరకొరగా వాయిదాల పద్ధతిలో అమలు చేయగా.. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలుకు ముందుకు వచ్చిందని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కాగా, పాలన పూర్తిగా పడకేసిందని ఆక్షేపించారు. వైయస్సార్సీపీ నేతలను అక్రమ కేసులతో జైల్లో పెడితే వారిని పరామర్శించడానికి వెళ్లిన జగన్మోహన్ రెడ్డి పర్యటనపై అడుగడుగునా బ్రిటీష్ పాలన తరహాలో ఆంక్షలు విధించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. అయినా ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తు తరలి రావడంతో భరించలేకోలేని మంత్రులు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై చట్టవిరుద్ధంగా అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడితే, ఆయనను పరామర్శించడానికి గురువారం మా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నెల్లూరు వెళ్లే... ఆయన్ను చూడ్డానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారని అన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి జరిగిన నేపథ్యంలో.. ఆయన్ను పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి వెళ్లిన నేపథ్యంలో పోలీసులు చేసిన దుశ్చర్యలు అందరూ చూశారని అన్నారు. కార్యకర్తలు రాకుండా చేయడానికి ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టడంతో పాటు రహదారులను ప్రొక్లెయినర్లతో తవ్వి రాకుండా అడ్డుపడ్డారని, బ్రిటీష్ పాలన కంటే కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని అన్నారు. అయినా జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తే.. వారిని చూసి భరించలేకోలేని ఈ ప్రభుత్వ మంత్రులు, అధికార పార్టీ నేతలు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని. అధికార పార్టీ నేతలు ఎందుకు సహనం కోల్పోతున్నారు.? మా పార్టీ మాజీ ఎమ్మెల్యే ఇంటిమీద అత్యంత దారుణంగా దాడి జరిగినప్పుడు పార్టీ అధ్యక్షుడు పరామర్శిస్తే దాన్ని కూడా తప్పుపడతారా.? అయన మాట్లాడిన మాటలను మీరు సమర్ధిస్తున్నారా.? అని అన్నారు. చట్ట వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే ఎవరూ దాన్ని సమర్ధించరు. మరి అదే సమయంలో మా పార్టీ మాజీ మంత్రి ఆర్కే రోజా పై మీ పార్టీ నేతలు మాట్లాడిన మాటలను తప్పని ఖండించాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కూటమి పార్టీలకు లేదా.? అప్పుడు మీ జ్ఞానం ఏమైంది.? నిన్నంతా మా పార్టీ అధ్యక్షుడిపై మంత్రులు ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడారు. ఒక వేలు ఎదుట వారిపై చూపిస్తే.. మిగిలిన నాలుగు వేళ్లు మీ వైపు చూపిస్తున్నాయన్న విషయం మర్చిపోవద్దని అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా విశాఖలో ఇటీవల కాలంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి. కొద్ది రోజుల కిందటే కొంతమంది యువకులు డ్రగ్స్తో పట్టుబడిన నేపథ్యంలో.. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన నేతల సన్నిహితులు, బంధువులు ఉన్నారని ఓ పోలీసు ఉన్నతాధికారి మీడియాకు సమాచారం లీక్ చేసినట్లు వార్తలు వచ్చాయని అన్నారు. లూలు సంస్థకు ఉద్యోగాల కోసం భూములు ఇస్తున్నారా..? లాలూచీ పడి భూమి ఇస్తున్నారా..? భూములను బహిరంగా వేలం వేసి భూమి కేటాయించవచ్చు కదా..? లులు సంస్థకి భూమి కేటాయించడం చూస్తుంటే ప్రభుత్వ దోపిడీ కనిపిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు భూములు కేటాయిస్తోంది. బహిరంగ మార్కెట్ లో వాళ్లు పెట్టిన పెట్టుబడి చాలా తక్కువ. కానీ వాళ్లకు ఎక్కడా లేని విధంగా 99 సంవత్సరాలకు లీజు ఇస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మేలు చేయాలనుకుంటే బహిరంగ వేలం వేసి లీజు ఇవ్వచ్చు కదా అన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీల అమలుకే ఈ ప్రభుత్వానికి దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రభుత్వం పారదర్శకంగా చేస్తే కచ్చితంగా సమర్ధిస్తామని, తప్పుడు విధానాలను ప్రతిపక్షంగా ఎందుకు సమర్థిస్తాం.? అని అన్నారు. ఫీజులు చెల్లిస్తే తప్ప సర్టిఫికెట్లు ఇవ్వమని కాలేజీలు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని అన్నారు. వ్యవసాయం పరిస్థితి మరీ దారుణంగా ఉందని, చాలాచోట్ల సరైన వర్షాలు లేక నాట్లు వేయలేని పరిస్థితి. అలాంటి వారిని ప్రభుత్వమే, ఇన్సూరెన్స్ కంపెనీలో ఆదుకోవాలని అన్నారు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రైతుల తరఫున ఇన్సూరెన్స్ చెల్లిస్తే... ఈ ప్రభుత్వం రైతులకే ఆ భారం వదిలేసిందని అన్నారు. ఏడాది కాలంలో గొప్పగా రోడ్లు గుంతలు పూడ్చే కార్యక్రమం చేశామని చెప్పారు. ఒకటి అరా చేసిన వారికి బిల్లులు చెల్లించలేదు. దీంతో వారు కూడా పని నిలిపివేశారు. రోడ్ల నిర్మాణానికి ఎక్కడా టెండర్లు పిలిచే కార్యక్రమం కూడా లేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి సొంత డబ్బా కొట్టి ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజల బాగోగులు పట్టడం లేదని బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, శాసనమండలి సభ్యులు పెనుమత్స వీరవెంకట సూర్యనారాయణరాజు (సురేష్ బాబు) పాల్గొన్నారు.

## బాబోయ్

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

బిర్యానీ.. నాన్ వెజ్ డిష్లు కమ్మటి గుమ గుమల వాసనలతో నోరూరిస్తుంటాయి. అందుకే ఆహార ప్రియులు వాటి పేరెత్తితే చాలు ఆహా అనేస్తుంటారు. బిర్యానీతో పాటుగా నాన్ వెజ్ వంటకాలు తినే వారి సంఖ్య తీవ్రత్వం అన్నట్లుంది. సందర్భమేదైనా సరే బిర్యానీ బుక్ చేసేద్దామా అనేస్తుంటారు. లేదా రెస్టారెంట్కు వెళ్లిపోదామా అనేస్తుంటారు. కానీ వ్యాపారులెన్నో నిజాలు తెలుసుకుంటే ఆహార ప్రియులు వాంతులు చేసుకుంటారు.. అలాంటి నిజానిజాలనే ఫుడ్ సేఫ్టీ అధికారులు బట్టబయలు చేస్తున్నారు. ఏపీ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ వీర పాండ్యన్ ఆదేశాల మేరకు స్టేట్ ఫుడ్ సేఫ్టీ జాయింట్ డైరెక్టర్ రామచంద్రరావు నేతృత్వంలో 20 బృందాలు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు 40 హోటల్స్, రెస్టారెంట్స్, దాబాలపైన ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు 42. వివిధ ఆహార పదార్థ నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించారు. ఎనాలసిస్ నిమిత్తం స్టేట్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. పలు ఉత్తర పాటించని పలు రెస్టారెంట్లు, దాబాలకు ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేశారు. ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పాడైపోయిన ఆహార పదార్థాలను గుర్తించి 17 కేసులను నమోదు చేశారు. 42 ఆహార పదార్థ శాంపిల్స్ ను పరీక్షల అనంతరం, ఫుడ్ ఎనలిస్ట్ రిపోర్ట్ ఆధారంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. సుమారు 10 ఇంప్రూవ్ మెంట్ నోటీసులను జారీ చేశారు. ఈ దాడులలో వివిధ జిల్లాల నుండి వచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులు, సహాయ ఆహార నియంత్రణ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

### దాడులు కొనసాగిస్తాం : స్టేట్ ఫుడ్ సేఫ్టీ జాయింట్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు

విశాఖలో ఏకకాలంలో 20 చోట్ల ఫుడ్ సేఫ్టీ లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీలు చేయగా అక్కడ విస్తుపోయే దృశ్యాలు బయటపడ్డాయి. ఫ్రిజర్లలో రోజుల తరబడి నిల్వ చేసిన మాంసాలను ఉపయోగిస్తున్నారు. పైగా వాటిల్లో వాడే మసాలాలు నిల్వతో బూజుపట్టి ఉండడం గమనించారు. జగదాంబ జంక్షన్లోని ఆల్ఫా హోటల్లో తనిఖీలు చేస్తున్న స్టేట్ ఫుడ్ సేఫ్టీ జాయింట్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, సిబ్బంది ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 20 మంది ఫుడ్ సేఫ్టీ అధికారులు, 20 మంది లీగల్ మెట్రాలజీ అధికారులతో విశాఖలోని పలు హోటల్లో తనిఖీలు చేసామన్నారు. ఈ హోటల్లో ఫ్రిజ్ చేసిన ఫుడ్స్ గుర్తించాం అన్నారు. వంటల్లో ఎక్కువగా కలర్స్ వాడుతున్నట్లు తెలిపారు. కిచెన్లో పరిశుభ్రత పాటించడం లేదన్నారు. గుర్తించిన ఆహార పదార్థాలను టెస్టింగ్ కోసం ల్యాబ్కు పంపిస్తున్నాం అన్నారు. రిజల్ట్ వచ్చిన తర్వాత కేసులను నమోదు చేస్తాం అన్నారు. ఈ తనిఖీలు కంటిన్యూ అవుతాయని, నిబంధనలు పాటించని వాళ్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాయిజన్ ఫుడ్తో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడేవాళ్లను క్షమించేది లేదని హెచ్చరించారు.

## మావోయిస్టుల సమాచారం ఇవ్వండి

### వారికి సహకరించకండి చింతూరు సిఐ గోపాలకృష్ణ

చింతూరు ఆగస్టు 1 ప్రభాతవార్త



చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామాలైన మల్లంపేట, నారకొండ, బండి గుంపు తదితర గిరిజనులతో సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ శుక్రవారం సంతలో ముఖాముఖి నిర్వహించారు. వారితో మాట్లాడుతూ మావోయిస్టులు తమ గ్రామాలకు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే వారికి సహకరిస్తే నేరస్తులై శిక్షించబడతారని అన్నారు. గ్రామాల్లోని సమస్యలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతోటి సంప్రదించి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. త్వరలో ప్రతి గ్రామాన్ని సందర్శించి మౌలిక వసతులు, ఇతర సమస్యలు గూర్చి పరిశీలన చేస్తామని తెలిపారు. సిఐ, ఎస్సైలతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

### రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, ఆగస్టు 01, ప్రభాతవార్త

నియోజవర్గంలోని మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు క్రొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ (నానాజీ) తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, జనసేన నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, కొట్టూరు శ్రీనివాసరావు, రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ 2025కు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

నీట్, జేఈఈ లో టాప్ ర్యాంకులు సాధించాలనుకునే వారికి ఇస్తున్న శిక్షణకు సంబంధించి 100% రాయితీ పొందే విధంగా ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ 2025 పరీక్షను నిర్వహిస్తూ స్కాలర్షిప్లు, బహుమతులను ప్రకటిస్తున్నట్టు ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ స్టేట్ అకాడమిక్ హెడ్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి, బిజినెస్ హెడ్ నిశాంత్ మిస్రా తెలిపారు. శుక్రవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 8 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం ఈ స్కాలర్షిప్ టెస్టు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా 250 కోట్ల విలువైన నగదు బహుమతులను ఆకాష్ ఇన్ విక్టస్ కు అర్హత సాధించేందుకు అవకాశం కల్పించేందుకు ఈ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అర్హత పరీక్ష ఆగస్టు 24, 31, సెప్టెంబర్ 7 తేదీలలో ఆన్లైన్ ఆఫ్లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నృత్య కళాకారుని కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త



మహిళా నృత్య కళాకారుని (డాన్సర్) రమ ప్రమాదవశాత్తూ మృతి చెందగా, ఆయా కుటుంబాన్ని ఆదుకునేందుకు విశాఖ డ్యాన్సర్స్, డాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ కి చెందిన మహిళా కళాకారులు రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఆర్థిక సహాయం బాండ్ ను శుక్రవారం సాయంత్రం వీఎంఆర్డీయే చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ చేతుల మీదుగా రమ భర్త అప్పలరాజు కి అందజేశారు. అలానే మహిళా నృత్య కళాకారులకు ప్రత్యేక ప్రదర్శనల సమయంలో దుస్తులు మార్పు చూసుకునేందుకు వీలుగా ఉండేలా గ్రీన్ రూమ్స్ వంటి సామాగ్రిని కూడా అందజేశారు. విశాఖ డ్యాన్సర్స్ అండ్ డాన్స్ మాస్టర్స్ అసోసియేషన్, కరుణ ఈవెంట్స్ సయుక్తంగా సామాగ్రికి అవసరమైన ఆర్థిక సాయం చేయటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ తోటి కళాకారుని కుటుంబాన్ని ఆదుకునేందుకు మహిళా కళాకారులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. కళాకారులు తన కళ ద్వారా వినోదాన్ని పంచుతారని, అలాంటి నృత్య కళాకారులకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రదర్శనలు జరిగిన సమయంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకోసం వారికి ప్రయోజనకరంగా ఉండేలా దుస్తులు మార్పు చూసుకునేందుకు వీలుగా గ్రీన్ రూమ్ టెంట్లు అందించటం మంచి విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విడిడిఎంఎ అసోసియేషన్ కార్యదర్శి కరుణ, నృత్య కళాకారులు దుర్గ, సుగుణ, మంజు, నాగు, శివ,ఎర్ని బాబు, మౌనిక, గణేష్, రమ్య, విజయలక్ష్మి,, ప్రసాద్, మణి పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి

### పిజిఆర్ఎస్కు 81 అర్జీలు -జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ




పాడేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

వినతుల పరిష్కారానికి అధికారుల చొరవ చూపాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు. పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ డా.ఎంజె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డిఆర్ఓ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన తాగునీటి, రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అటవీ హక్కు పత్రాలు, రోడ్డు విస్తర్ణలో దుకాణాలు నష్టపోయి దుకాణాలకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయింపుపై ఫిర్యాదులు అర్జీదారుల నుండి 81 వినతులు స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని, తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ను సంప్రదించవచ్చన్నారు. ఎస్డిసి, ఎంవిఎస్ లోకేశ్వర రావు, జిల్లా పంచాయతీ అధికారి కెపి చంద్ర శేఖర్, ల్యాండ్ సర్వే రికార్డ్స్ సహాయ సంచాలకులు కె దేవేంద్రుడు, ముఖ్య ప్రణాళిక అధికారి పివిఎల్ ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ, జిల్లా ఖాజా అధికారి ప్రసాద్ బాబు, ఎస్టిఓ కృపారావు, పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

## పేదల సేవలో జాయింట్ కలెక్టర్

### కొత్తగా 1824 మందికి స్పౌస్ పెన్షన్స్ మంజూరు -జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ



పాడేరు,ఆగష్టు1, ప్రభాతవార్త

పేదల సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ పాల్గొన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా పాడేరు మండలంలోని మినుములూరులో గ్రామంలో జరిగిన పింఛన్ల పండుగ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు జాయింట్ కలెక్టర్ పింఛన్లను అందజేశారు. పింఛన్లు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ల పండగ జిల్లావ్యాప్తంగా జరుగుతోందని, జిల్లాలో ఈ నెల 1824 మందికి కొత్తగా స్పౌస్ పెన్షన్స్ మంజూరు అయ్యాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కనీస పింఛను నాలుగు వేల రూపాయలను అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు కింద వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, కదలలేని స్థితిలో ఉన్నవారికి, అన్ని రంగాలకు చెందిన వారికీ కనీస పింఛను నాలుగు వేల రూపాయలు కాగా గరిష్టంగా పదిహేను వేల రూపాయల వరకు అందించడం జరుగుతుందని చెప్పారు.పేదల సేవలో భాగంగా జిల్లాలో 1,23,046 మందికి రూ.51.78 కోట్లు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వి.మురళీ, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా, అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయంతో కొన్న ఆస్తులు రూ.1.4 కోట్లు విలువగల ఆస్తులు సీజ్.ఫ్రీజ్

### జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి

పాడేరు, ఆగస్ట్ 1,ప్రభాతవార్త



అల్లూరి,అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో పలు గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు సంబంధించిన సంబంధించిన రూ.కోటీ 40 లక్షల రూపాయలు విలువగల ఆస్తులు ఎప్పటి వరకూ సీజ్ చేసి బ్యాంక్ లావాదేవీలను ఫ్రీజ్ చేసినట్టు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణా, అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయంతో కొన్న ఆస్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు మరియు విజయ నగరం జిల్లాలు, అలాగే పద్వా (ఒడిశా) దమ్మపేట (తెలంగాణ)లో నమోదు చేయబడిన పలు కేసుల్లో గంజాయి నిందితుడుగా ఉన్న పెరుమల్ శ్రీను గంజా రవాణ, అమ్మకం ద్వారా సుమారు రూ.17లక్షల,11వేల 805 విలువగల ఆస్తులను సంపాదించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయిందన్నారు. దీంతో ఈ ఆస్తులు అతని భార్య, బంధువుల పేర్లలో నమోదు చేయబడ్డాయన్నారు. ఆర్థికపరమైన విచారణ అనంతరం పోలీసులు ఎన్డిపీఎస్ చట్టం–1985 క్రింద చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. ఈ ఆస్తులను ఎవ్వరికి బదిలీ చేయకుండా లేదా అమ్మకం చేయకుండా నిరోధించడానికి సెక్షన్ 68ఎఫ్ క్రింద సీజ్, ఫ్రీజ్ ఆర్డర్లు జారీ చేసామని ఎస్పీ పేర్కొన్నారు.

### జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరిక..

గంజాయి, ఇతర మత్తుపదార్థాల సంబంధిత నేరాలపై జీరో– టోలరెన్స్ విధానాన్ని పునరుద్ఘాటించామని ఎస్పీ తెలిపారు. ప్రజలను ఎల్లప్పుడూ ఏదైనా ఆస్తిని కొనుగోలు చేసే ముందు దాని చట్టపరమైన స్థితిని ధ్రువీకరించుకొని కొనుగోలు చేయవలసిందిగా ఎస్పీ సూచించారు. "నేర మార్గాల ద్వారా సంపాదించిన ఆస్తులు చట్టం ప్రకారం జప్తు చేయబడతాయి" ఎస్పీ హెచ్చరించారు.

## కూటమి ప్రభుత్వంలోనే సుపరిపాలన.. ఎమ్మెల్యే శిరీషాదేవి

రాజవొమ్మంగి, ఆగస్టు 01, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలోనే ఆంధ్రప్రదేశ్లో సుపరిపాలన సాగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శుక్రవారం మండలంలో తంటికొండ, దూసరపాము, రాజవొమ్మంగి గ్రామాల్లో ఎన్.టి.ఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా నడిపిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. తంటికొండ గ్రామంలో కమ్యూనిటీ హాలు జాతీయ రహదారి ప్రక్కన వీధి లైట్లు కావాలని, జి సీసీ డిపో ద్వారా సరుకులు ఇచ్చేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. సీసీ రోడ్డు కావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సాధికార సర్వేలో అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వలన సంక్షేమ పథకాలను కోల్పోతున్నామని అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కె వెంకటలక్ష్మి,సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు,పలువురు అంగన్వాడీ యూనియన్ నాయకులు కలసి పలుసమస్యలుతో వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు ఇచ్చి వివరించారు. వర్కర్లను,హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వేళతానని, అవసరమైతే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పరిశీలకులు రమేష్, ఏయం.సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, రాజవొమ్మంగి మండలపార్టీ అధ్యక్షులు జి. పెద్దిరాజు, మాజీ అధ్యక్షులు జి.తాతారావు, స్థానిక సర్పంచులు శుభలక్ష్మి, చీడి శివ, గొల్లపూడి రమణి, ఎంపీటీసీ సత్తిబాబు, ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, కూటమి పార్టీ నేతలు నాయకులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సి.ఐ గౌరీశంకర్, ఎస్. ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

## రాజవొమ్మంగి సిడిపిఓగా సుజాత

రాజవొమ్మంగి, ఆగస్టు1, ప్రభాతవార్త



స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాజవొమ్మంగి ప్రాజెక్టు ఆఫీసర్గా సుజాత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె విశాఖపట్నం పెందుర్తిలో గ్రేడ్–1 సూపర్ వైజర్గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకూ రాజవొమ్మంగి ఇంచార్జ్ సిడిపిఓగా పనిచేస్తున్న దేవామణి యధావిధిగా కొయ్యూరు ప్రాజెక్టులో తన విధులు నిర్వహిస్తారు. కొత్తగా జాయిన్ అయిన సిడిపిఓకు కార్యాలయ సిబ్బంది ఆహ్వానం పలికి అభినందించారు. ఈ కార్యక్రమంలో యు.డి.సి సత్యకుమారి, సూపర్ వైజర్ వీరయమ్మ, బి.పి.ఎ. సోనీ డి.ఇ.ఓ చక్రవేణి ఉన్నారు.

## జగన్ వ్యాఖ్యలు దేనికి సంకేతం ?

### టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర



అరకులోయ, ఆగస్టు 1, ప్రభాతవార్త

వైసిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి రెచ్చగొట్టే లా వ్యాఖ్యలు చేస్తున్నారని, ఓ పార్టీ అధినేతకు ఉండాల్సిన లక్షణం ఇదా? అని, ఈ తరహా వ్యాఖ్యలు దేనికి సంకేతమని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టిసి విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. అరకులోయ మండల పరిధిలోని మాడగడ పంచాయతీ కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను దొన్ను దొర అధికారులతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రతినెలా ఒకటో తేదీన ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తున్నారా? లేదా? అన్న విషయంపై ఆరా తీశారు. స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై దొన్ను దొరకి వివరించారు. పెన్షన్ల పంపిణీ అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పింఛన్ను 4000 రూపాయల కు పెంచడం జరిగిందన్నారు. అలాగే వికలాంగులకు 6 వేల రూపాయలు, మంచానికే పరిమితమైన వారికి 10 వేల రూపాయలు పింఛన్ను కూటమి ప్రభుత్వం ఇస్తుందని, ఇదివరకు ఎన్నడూ లేని విధంగా సామాజిక పెన్షన్లను పెంచిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ దారుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్న ఉద్దేశంతో ఒకటో తేదీని సామాజిక పరిషన్ పంపిణి జరుగుతుందని చెప్పారు. మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, ఏఎంసి చైర్మన్ బోరి బోరి లక్ష్మి, మాడగడ పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కొర్రా సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ శెట్టి చందు నిర్మల, మాజీ ఎంపీపీ పొద్దు అమ్మన్న, మాజీ జెడ్పిటిసి కూన రమేష్, మండల కార్యదర్శి శెట్టి రాజు, యూనిట్ ఇన్చార్జి కొర్ర శేఖర్, భూత్ ఇన్చార్జి కోడింగ్ కాశిరావు, సొన్ను, బాకా బాలరాజు, గోమాంగి బుద్దు, పీసా కమిటీ అధ్యక్షుడు వంతల సన్యాసిరావు, ఉపాధ్యక్షుడు కొర్ర జగబంధు, టిడిపి నాయకులు వంతల వెంకటరావు, బోరి బోరి పోతురాజు, సమర్థి రామ్ చందర్, పాడి చందు, కోఆర్డినేటర్ పెట్టెలి బాలు, ఎంపీడీవో లవరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

### మారుమూల పంచాయతీల్లో వైసిపి పంచాయితీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

### -వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, పార్టీ శ్రేణులు

ముంచంగిపుట్టు, ఆగస్టు 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం పరిధి జర్జుల, ఏనుగురాయి, జోలాపుట్టు, మాకవరం పనసపుట్టు, బాబుశాల, బంగారుమెట్ట, దారేలా, పెదగుడ, పంచాయితీల పరిధిలో పలు గ్రామాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం అరుకు నియోజకవర్గం శాసనసభ్యులు రేగం మత్స్య లింగం ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ పాంగి పద్మారావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోషన్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ ఎన్నిక,నిర్వహించారు. ఆయా పంచాయితీలో పంచాయితీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని పద్మారావు తెలిపారు. ఈ ఎన్నికల్లో వర్గ విభేదాలు, గొడవలకు తావు లేకుండా సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు పలువురు మాట్లాడారు. పంచాయతీ పరిధి గ్రామాలలో వైయస్ఆర్సీపీ పార్టీ బలోపేతానికి పంచాయతీ కమిటీ పనిచేయాలని సూచించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంతో ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ వారి పరిపాలన ఏవిధంగా ఉందో ప్రజలకు తెలియజేసే విధంగా ప్రతి ఒక్క పంచాయతీ కమిటి సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని వారు నూతన కమిటీ సభ్యులకు సూచించారు. బూటకపు హామీలు ఇచ్చి ఈరోజు వరకు హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుండడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు అని వారు కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. అల్లూరి జిల్లా వైఎస్ఆర్సిపి జెసిఎస్ ప్రధాన కార్యదర్శి, అరబీరు జగబంధు, వైఎస్ఆర్సిపి నేతలు,జె వివిఎన్ మూర్తి, జయదేవ్, సన్యాసిరావు, తిరుపతి రావు, ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయితీ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,పాల్గొన్నారు.

## అఖిల భారత యూత్ కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శిగా చంద్రకళ అప్పన్న

అరకు రూరల్, ఆగస్టు1, ప్రభాతవార్త



అఖిల భారత యూత్ కాంగ్రెస్ కమిటీలో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం నుండి అరకులోయకి చెందిన నోగిలి చంద్రకళ అప్పన్న సంయుక్త కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం చంద్రకళ అప్పన్న విలేకరుల తో మాట్లాడుతూ తనను అఖిల భారత యూత్ కాంగ్రెస్ కమిటీలో సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సంయుక్త కార్యదర్శిగా నియామకం చేసిన ఏఐసిసి అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గే, అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కే.సి వేణు గోపాల్, ఏ ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి, ఏఐసీసీ కమిటీ పెద్దలకు, ఆర్జీపిఆర్ఎస్ పెద్దలకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పెద్దలకు, యూత్ కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చంద్రకళ అప్పన్న తెలియజేశారు. కాగా సంయుక్త కార్యదర్శిగా నియామకమైన చంద్రకళ అప్పన్నకు, అరకులోయ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవా?

### పాడేరు మాజీ శాసన సభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి

చింతపల్లి ఆగస్టు1 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవా అని పాడేరు మాజీ శాసన సభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఇటీవల మన్య ప్రాంతంలో విస్తారంగా కురిసిన వర్షాల కారణంగా లోతుగెడ్డ వంతెన దగ్గర నుంచి బలపం వెళ్లే ప్రధాన రహదారి మూల కొత్తూరు వరకు గతుకుల మయమై అధ్వాన్నంగా మారిన నేపథ్యంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూడాలనే లక్ష్యంతో మావోయిస్టు వారోత్సవాలను సైతం లెక్కచేయకుండా శుక్రవారం ఆమె లోతుగెడ్డ వంతెన వద్దకు చేరుకున్నారు. వంతెన సమీపంలోనూ ప్రధాన రహదారి గతుకులమయం కావడమే గాక, గుంతలలో వర్షపు నీరు నిలిచి వాహనాలు తిరిగేందుకు కూడా ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితిని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆ మార్గం గుండా ప్రయాణించే గిరిజనులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. గర్భిణీలు, రోగులు ఆ రహదారి గుండా సమీప ఆసుపత్రులకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులను, గర్భిణి, బాలింతలు, ద్విచక్ర వాహనదారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రహదారుల కల్పనకై గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం మన్య ప్రాంతంలో రహదారుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. లోతుగెడ్డ వంతెన నుంచి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన బలపం పంచాయితీకి వెళ్లేందుకు గల అధ్వాన్నంగా మారిన ప్రధాన రహదారి పరిస్థితి ని, గుంతలమయమైన రహదారిలో గుంతలను కూడా ఈ ప్రభుత్వం పూడ్చలేదన్నారు. స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, బలపం సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపీటీసీలు తాంబేలీ మోహన్ రావు, గెమ్మెలి సోనీ, తాజంగి ఉపసర్పంచ్ రవి, వైకాపా నాయకులు బచ్చుల బాబురావు, గెమ్మెలి రమణ, పసుపులేటి యోసేపు, శ్రీరాములు, గోపాల్ పాల్గొన్నారు.

## 5000 లీటర్ల నాటు సారా పులుపు ధ్వంసం

హుకుంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



హుకుంపేట మండలం రాతులు పుట్టు గ్రామంలో సారాపై దాడులు నిర్వహించి 5000 లీటర్లు పాటు సారా పులుపు ధ్వంసం చేశామని హుకుంపేట సీఐ సన్యాసినాయుడు తెలి పారు. పాడేరు డిఎస్పి ఉత్తర్వుల మేరకు లోకల్ పోలీస్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో దాడులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఇంతకు ముందు పోసలగరువు రాతులపుట్టు గ్రామాలలో వరుస దాడులు నిర్వహించామన్నారు. ఇలా నాటుసారా తయారు చేసే గ్రామాలకు పోలీస్ల విజ్ఞప్తి మేరకు దయచేసి ఇటువంటి సంఘవిద్రోహ కార్యక్రమాలకు పాల్పడ వద్దని చట్ట విరోధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంఘ విద్రోహ కార్య కలాపాలపై గట్టి నిఘా విభాగాలు ఏర్పాటు చేయడం జరిగిందని అటువంటి చట్ట వ్యతిరేక పనులు చేసినట్లయితే తమకు సమాచారం అందించి తమకు సహకరించాలని కోరారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, BOBBA VENKATESWARLU S/O BOBBA VENKATA REDDY previously called BOBBA VENKATESWARA REDDY R/O 33-12-25, DEVANGULA STREET, ALLIPURAM, VIZAG now changed my name from BOBBA VENKATESWARA REDDY to BOBBA VENKATESWARLU Henceforth I will be called as BOBBA VENKATESWARLU for all purposes.
(Ro.No.16885)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నిర్వాసితులకు ఇళ్ళు పట్టాలు ఇవ్వడం కాదు.. ప్యాకేజీ ప్రకటించండి.. నిర్వాసితులు ఆందోళన!

(నక్కపల్లి, ప్రభాతవార్త )



మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్‌లో ఇల్లులు కోల్పోతున్న వారుకి ఇళ్ళు స్థలాలు పట్టాలు లాటరీ నిర్వహించడం కాదని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా 25 లక్షలు విషయం తేల్చి చెప్పాలని ఆ తర్వాతే డ్రా తీయాలని డిమాండ్ చేస్తూ సభా వేదిక దగ్గరలో నిర్వాసితులు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, సిపిఎం నాయకులు అప్పలరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, రైతు నాయకులు సూరకాసులు గోవిందు, తల్లా భార్గవ్, గంట తిరుపతిరావు, ఎం.రాజేష్ తదితరులు నాయకత్వంలో ఆందోళన చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గురువారం ఆర్డీఓ వివి రమణ ఆధ్వర్యంలో అమలాపురం పంచాయతీ.-పాటి మీద నిర్వాసితులకు డ్రా ద్వారా ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి, వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ ఆర్ అండ్ ఆర్ అధికారి వి.వి.రమణ మాట్లాడుతూ వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ సందర్భంగా ఇళ్ళులు కోల్పోతున్న వారు కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఐదు సెంట్లు స్థలం ఇస్తామని, గ్రామాలు వారీగా అందులో కుటుంబాలు వారీగా స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు కలుగజేసుకుని మాట్లాడుతూ ఈ సభలో పాల్గొన్న నిర్వాసితులు ఎవరు మొఖాలల్లో ఆనందం లేదని, వారు మాటలలో సంతోషం లేదని తీవ్రమైన నిరుత్సాహం, నిరాశ ఉందని,ఇక్కడే పుట్టి, ఇక్కడే వ్యవసాయం చేసుకుంటూ ఈ ప్రాంతంతో ఎంతో అనుబంధం ఉండి, ఇప్పుడు ఇల్లులు,ఈ ప్రాంతాన్ని ఎలా ఖాళీ చేసి వెళ్ళాలని ఆవేదన చెందుతున్నారు.,ఇళ్ల పట్టాలు పొందడం అనేది నిర్వాసితులు హక్కు అని, ముందు ప్యాకేజీ విషయం తేల్చాలని ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని, నిర్వాసితులకు ఆర్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మనవుడు, మనవరాళ్ళు కు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్పందిస్తూ ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు పెంచాలని, ఆర్ కార్డులు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం, ప్యాకేజీ చెల్లించకుండా, ఆడ పిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలని,షెడ్డులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, దీనిపై ఆర్ అండ్ ఆర్ అధికారి స్పందించకపోవడంతో నిర్వాసితులు సభను బోయ్ కట్ చేసి సభా ప్రాంగణం బయట బైఠాయించి ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు ఇవ్వాలని,ఆర్ కార్డులు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనేక మంది నిర్వాసితులు ఇళ్ల పట్టాలు లాటరీ లో పాల్గొ కుండా ప్యాకేజీ పెంచే వరకు మాకు ఇళ్ళు పట్టాలు వద్దని తేల్చి చెప్పారు. అనంతరం ప్యాకేజీ పెంచాలని కోరుతూ ఆర్డీవో వివి రమణకు వినతిపత్రం అందజేశారు. ముందుగా ఈ విషయంపై పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ప్యాకేజీ అనేది న్యాయబద్ధమేనని ఇప్పటికే ప్యాకేజీ విషయం రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ వస్తున్నారని నిర్వాసితులకు న్యాయం జరిగేటట్లు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. స్పందించిన ఆర్డీవో వివి రమణ మాట్లాడుతూ మీ సమస్యలను పూర్తిస్థాయిలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్డిఓ చెప్పిన మాట ప్రకారం విరమించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి తహాశీల్దార్ ఆర్. నరసింహమూర్తి తోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా నర్సీపట్నం పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, నక్కపల్లి, అడ్డు రోడ్డు సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీవో 'దెందుకూరి'

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని అన్ని సచివాలయాలు పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన నూతన పింఛన్లు కార్యక్రమం మండలంలోని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆగస్టు నెల పింఛన్లు పంపిణీకి సంబంధించి నూతనంగా మంజూరైన వాటితో కలిపి సక్రమంగా పంపిణీ అవుతుందా లేదా అనేది తెల్లవారుజామునుంచే ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పరిశీలించారు. మండలంలోని ఉపమాక, రాజయ్యపేట, నక్కపల్లితో పాటు అన్ని గ్రామాల్లో ఆయా కార్యదర్శుల ఆధ్వర్యంలో సక్రమంగా జరుగుతుందా లేదనేది ఎప్పటికప్పుడు సమాచారం అందుకొని పరిశీలించారు. ఉపమాక గ్రామంలో ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులతో కలిసి పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీ అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న శానిటేషన్ పరిశీలించారు చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాల పరిస్థితులను పరిశీలించారు. ఆయనతోపాటు సచివాలయ సిబ్బంది కార్యదర్శులు జయప్రకాష్ ,మజ్జి శ్రీనివాసరావు, సత్యం, నర్సింగరావు, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## నాగబాబును సత్కరించిన 'తోట నగేష్'

(నక్కపల్లి, ప్రభాతవార్త)

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కె.నాగబాబును జనసేన పార్టీ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ మర్యాద పూర్వకం గా విశాఖలో జరిగిన కార్యక్రమంలో కలిశారు. ఆ సందర్భంలో ఆయనను ఘనంగా సత్కరించారు.

## బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు కోరుతూ భారీ ర్యాలీ.!


(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లిలో ఈనెల ఆరోవ తేదీన జరపతలపెట్టిన బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం నక్కపల్లిలో సారిపల్లి పాలెం జంక్షన్ వద్ద నుండి నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వాసితులతో కలిసి నిరసన ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. శుక్రవారం ర్యాలీగా వచ్చిన నిర్వాసితులు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు శీరం నరసింహమూర్తితో పాటు పలువురు కలిసి డిప్యూటీ తహశీల్దార్ నారాయణరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కొరకు తయారు చేసిన పర్యావరణ ప్రభావ నివేదిక అంతా తప్పులు తడక అని, వాస్తవాలను వక్రీకరించి నివేదికలో అవాస్తవాలు పొంది పర్చి బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడానికి అనుకూలంగా నివేదిక తయారు చేసారని తెలిపారు. పర్యావరణ వేత్తలు, మేధావులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో చేతులు కలిపి ఇక్కడ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు అయితే నక్కపల్లి ప్రాంతం అంతా అణుబాంబు మీద ఉన్నట్లు ఉంటుందని తెలిపారు. ఇక్కడ అభివృద్ధి జరగక పోగా ఈ ప్రాంతంలో పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. ఈ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కారణంగా మత్స్యకారుల మనుగడే ప్రమాదంలో పడుతుంది.బల్క్ డ్రగ్స్ కంపెనీలు వ్యర్థ రసాయన జలాలను సముద్రంలోకి వదలడం వలన మత్స్య వేట నశించి పోయి మత్స్యకారులు ఉపాధి కోల్పోతారని తెలిపారు. అంతేకాకుండా ప్రజలు అనారోగ్యాలకు గురౌతారని వివరించారు, కాకినాడ జిల్లా తొండంగి ప్రాంతంలో ప్రజలు వ్యతిరేకిస్తే ఇక్కడ నెలకొల్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ ,వైఎస్సార్ సిపి మండల అధ్యక్షులు శీరం నరసింహ మూర్తిలు మాట్లాడుతూ ప్రజలు ప్రాణాలకు, మత్స్యకారుల జీవనోపాధికి ప్రమాదం కలిగించే బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు ప్రజాభిప్రాయ సేకరణ అడ్డు కుంటామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యులు గోసల కాసులమ్మ, నాయకులు లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, ఎం.రాజేష్,ఎరుపల్లి నాగేష్, ఎం.మహేష్ బాబు,పిక్కితాతీలు,చొక్కా కాశీ,జి సోమేశ్వరరావు, బొంది గోవింద్, ఎం.బాల్కి,కె.కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ చక్రవర్తిని కలిసిన 'మెరుగు'

(నక్కపల్లి, ప్రభాతవార్త)



భైరవ ఫౌండేషన్ అధినేత భైరవ దిలీప్ చక్రవర్తిని హైదరాబాదులోని పెద్దిరెడ్డి మెరుగు నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలు ఆయనతో మాట్లాడారు.

## అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు

చోడవరం, ఆగస్టు 1, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు చెప్పారు. దాంట్లో భాగంగా చోడవరం మండలంలో 202 నూతన జీవిత భాగస్వామి పెన్షన్ లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. శుక్రవారం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత కూడా అమలులోకి వస్తుందని జెబుతూ పని చేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా నూతన లబ్ధి దారులకు ఎమ్మెల్యే పెన్షన్ అందజేశారు. ప్రతినెల 1వ తేదీన ఉదయం ఆరు గంటలకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశామని ఎంపీపీ గాడి కాసులమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంపిణీ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు చోడవరం మండల పార్టీ అధ్యక్షులు కరనెడ్డి మల్లేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు [illegible], గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ నాగ గంగాధర్,ఎంపీటీసీ కొట్టపు రూపా దేవి చిన్నా, వార్డు మెంబర్లు టి శ్రీనివాస్, దివ్య, పట్టాల సంతోష్, బాలి బోయిన దేవుళ్ళు, బి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విస్సు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.....

ఎలమంచిలి, ఆగస్టు 01, ప్రభాతవార్త



ఎలమంచిలి పరిధిలో గల ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగినట్లు సంఘ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీవో హెూంలో నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కే. సత్యారావు ఎన్నికల అధికారిగా వ్యవహరించినారని తెలిపారు. తిరిగి మరొకసారి సంఘ అధ్యక్షునిగా చంద్రమౌళి సోమేశ్వరరావు అధ్యక్షునిగాను. గౌరవ అధ్యక్షునిగా కె. వందనం, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె ఎస్ సన్యాసిరావు, జనరల్ సెక్రటరీగా జి సాంబమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి చిట్టిబాబు, ట్రెజరర్‌గా కె కామేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా బి నరసింహమూర్తి, ఏపీజే జగన్నాథం, ఎన్ సూర్యనారాయణ. జాయింట్ సెక్రటరీలుగా వి లక్ష్మణరావు, జి సత్యనారాయణ, ఎస్ ఎన్ ఎస్ మని, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 20 మందితో నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు సోమేశ్వరరావు తెలిపారు.

## బీచ్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఆరిలోవ, ఆగస్టు 1, ప్రభాతవార్త



జోడుగులపాలెం బీచ్‌లో శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో గుర్తు తెలియని మృతదేహం ఒడ్డుకి కొట్టుకు వచ్చింది. దీంతో స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఆరిలోవ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి స్థానికులు వద్ద నుండి వివరాలు సేకరించారు. అయితే మృతుని చేతిపై జగదీష్ అనే పచ్చబొట్టు ఉందని, చాతిపై అమ్మని మరో పచ్చబొట్టు రాసి ఉన్నట్లు ఎస్సై వై కృష్ణ తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తించినట్లయితే ఆరిలోవ పోలీస్ స్టేషన్కు సంప్రదించాలని సిఐ హెచ్ మల్లేశ్వరరావు కోరారు.

## ఎంఎస్ఎంఈల డిజిటల్ పరివర్తనకు వైజాగ్ టాక్స్ నిపుణుల తోడ్పాటు

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త:



భారతదేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈల) అకౌంటింగ్, అనుగుణ్యత అవసరాలను పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో వైజాగ్‌లోని టాక్స్, అకౌంటింగ్ కమ్యూనిటీ అందించిన గణనీయమైన సహకారాన్ని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి భారతదేశ అగ్రగామి బిజినెస్ ఆటోమేషన్ సాఫ్ట్ వేర్ ట్యాలీ సొల్యూషన్స్ గుర్తించి వేడుక నిర్వ హించింది. జీఎస్టీపీలు, అకౌంటెంట్లు, టాక్స్ న్యాయవాదులు, ఇతర నిపుణుల అత్యుత్తమ కృషిని గుర్తించి, వారి ప్రయత్నాలను గౌరవించడానికి 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ట్యాలీ సొల్యూషన్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమం తమ వృత్తి పట్ల ఆదర్శప్రాయమైన నిబద్ధత, అంకితభావాన్ని ప్రదర్శించిన, వైజాగ్ కు చెందిన 9 మంది విశిష్ట నిపుణుల విజయాలను వేడుక చేసింది. ఈ సందర్భంగా టాలీ సొల్యూషన్స్ సౌత్ జోన్ జనరల్ మేనేజర్ అనిల్ భార్గవన్ మాట్లాడుతూ, "వైజాగ్‌లోని టాక్స్ అండ్ అకౌంటింగ్ కమ్యూనిటీ అద్భుతమైన సహకారాన్ని వేడుక చేసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. టెక్నాలజీని స్వీకరించడంలో వారి అంకితభావం నేటి డైనమిక్ వాతావరణంలో సవాళ్లను అధిగ మించడానికి, అభివృద్ధి చెందడానికి ఎంఎస్ఎంఈలను శక్తివంతం చేయడంలో కీలకమైనదన్నారు. మా 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' చొరవ ద్వారా, మేం వ్యక్తిగత శ్రేష్ఠతను మాత్రమే కాకుండా, పరిశ్రమలో పురో గతిని నడిపించే సమిష్టి ప్రయత్నాన్ని కూడా గౌరవిస్తాం. కలిసి, టెక్నాలజీ స్వీకరణ ద్వారా అన్ని వ్యాపారా లకు సుస్థిర వృద్ధి, నిబంధనల పాటింపునకు దారితీసే పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : పెందుర్తి సీఐ సతీష్ కుమార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ అన్నారు.. శుక్రవారం పురుషోత్తపురం లోని మహతి స్కూల్ నందు విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిల్లలకు స్పష్టంగా, సులభంగా వివరిస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు.. గంజాయి లాంటి చెడు పదార్థాలు తినడం వల్ల జీవితమే నాశనం అవుతుందని తెలిపారు. చిన్న వయస్సులో నేరాల్లో ఇన్వాల్వ్ అయితే, తర్వాత చదువు, ఉద్యోగం, జీవితంపై చాలా ప్రభావం పడుతుందని అన్నారు.సైబర్ నేరాల గురించి కూడా వివరించారు. ఫోన్, ఇంటర్నెట్ వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎవరికీ వ్యక్తిగత విషయాలు చెప్పకూడదని చెప్పారు. పోలీసులు మీ స్నేహితులూ, రక్షకులూ అని చెప్పారు. ఎటువంటి సమస్య వచ్చినా భయపడకుండా పోలీసులను సంప్రదించాలన్నారు.

## సత్తా చాటిన హెూంగార్డ్ పిళ్ళా వెంకట బాలాజీ

**ఐటీ కోర్‌లో విధులు నిర్వహిస్తూనే కానిస్టేబుల్‌కు ఎంపిక -తన కంటే 20 ఏళ్ళు తక్కువ వయస్సు ఉన్న అభ్యర్థులతో పోటీ**

**-6 నిమిషాల్లో 1600 మీటర్ల దూరం పరిగెత్తి సత్తా చాటినమైన -మూడు ఈవెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ**

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనీ దానికి వయసు అడ్డం కాదని విశాఖ నగరానికి చెందిన ఓ హెూంగార్డు నిరూపించారు.. తనకంటే 20 ఏళ్ల తక్కువ వయసు కలిగిన వారితో పోటీమరీ అదరగొట్టాడు.. ఓవైపు సిటీ పోలీస్ శాఖలో ఓ విభాగంలో ఉద్యోగం చేస్తూనే మరోవైపు అకుంఠిత దీక్షతో రాత్రి, పగలు కష్టపడి అతని ఆశయం కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించుకున్నాడు. లక్ష్యాలకు వయసు అడ్డు కాదని నిరూపంచాడు.. పిళ్ళా వెంకట బాలాజీ విశాఖ సిటీ పోలీసు శాఖలో 2016లో హెూంగార్డ్‌గా విధులలో చేరాడు. గత తొమ్మిదేళ్లుగా సంవత్సరా లుగా ఐటీ కోర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇదిలా ఉండగా ఒకవైపు హెూంగార్డుగా పని చేస్తూనే మరోవైపుగా కానిస్టేబుల్ అయ్యేందుకు కృషి చేశాడు..తాను 40 వ ఏట లో అడుగు పెడుతున్న వేళ తన కంటే 20 ఏళ్ళు తక్కువ వయస్సు ఉన్న అభ్యర్థులతో పోటీ పడ్డాడు..6 నిమిషాల్లో 1600 మీటర్స్ దూరం పరిగెత్తి, మూడు ఈవెంట్స్ లో ఉత్తమ మార్కులు సాధించి యువతకు ప్రేరణగా నిలిచాడు.. విశాఖ సిటీ సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించిన అతి ఎక్కువ వయస్సు గల అభ్యర్థి కావడం విశేషం. దీంతో విశాఖ నగర పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పిళ్ళా వెంకట బాలాజీ ను అభినందించారు..

## రీసర్వే వల్ల తగ్గుముఖం పట్టిన భూ సమస్యలు

పద్మనాభం, ఆగస్టు1, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే వల్ల భూ సమస్యలు తగ్గుముఖం పట్టాయని రాష్ట్ర ఎస్ ఎస్ ఎల్ ఆర్ అడిషనల్ డైరెక్టర్ ఆర్ గోవిందరావు అన్నారు. శుక్రవారం గందవరం గ్రామ సచివాల యం వద్ద ఏర్పాటు చేసిన భూముల రీ సర్వే గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భూముల రీసర్వే అక్షాంశాలు, రేఖాంశాలు ప్రకారం కచ్చితమైన సర్వే జరిగిందని ఆయన అన్నారు.దీంతో సుమారు 85 శాతం భూ సమస్యలు తగ్గాయని అన్నారు.అలాగే భవిష్యత్తులో భూములు ఆక్రమణలు జరగవని అన్నారు.ఈ సందర్భంగా రైతులు బి రఘురామరాజు, స్వామినాయుడు మాట్లాడుతూ రీసర్వే రైతులకు బాగా ఉపయోగపడిందని, చిన్నచిన్న సమస్యలు ఉంటే తహాశీల్దారు ఆనందరావు పరిష్కరిస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఒ సంగీత మాదూర్, సర్వేవిభాగ ఎ డి సూర్యారావు,సర్పంచ్ మురళీరాజు,ఎంపిటీసీ రమణరాజు,పి ఎ సి ఎస్ చైర్మన్ గణేష పాల్గొన్నారు.

## వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ నిధులతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మించేందుకు స్థల పరిశీలన చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మధురవాడలోని కొమ్మాది జంక్షన్ ఆంధ్ర బ్యాంకు కాలనీ వెనుక, అలాగే ముడసర్లోవ ప్రాంతంలోని పైనాపిల్ కాలనీలో స్థలాలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖలో మూడు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మించేందుకు నిధులు సమకూర్చిందని వీటిని మధురవాడ, ముడసర్లోవ, గాజువాకలోని ఆటో నగర్‌లో నిర్మించేందుకు స్థల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు కె వి ఎన్.రవి, డీసీపీ హరిదాస్ సర్వేయర్ ప్రభాకర్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మేనేజర్ ఆనంద్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విమల, హాస్టల్ వార్డెన్ ఎం.ఎస్. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ నగర్‌లో రేషన్ డిపో ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, ఆగస్టు 1, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలో గల నెహ్రూ నగర్‌లో శుక్రవారం రేషన్ డిపోను ప్రారంభించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై ఆయన చేతులు మీదుగా ఫ్యాషన్ డిపోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో స్థానికంగా రేషన్ డిపో లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడేవారని, దూరప్రాంతాలకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకునే వారిని, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు తన దృష్టికి ఈ సమస్యను తేవడంతో వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొమ్ము సన్యాసిరావు వార్డ్ అధ్యక్షులు గాడి సత్యం నెహ్రూ నగర్ అధ్యక్షులు శీ రెడ్డి అప్పారావు, రాగుల తిమోతి, గోపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పేద్ద పీట..అర్హులందరికీ సంక్షేమ పథకాలు : భీమిలి ఎమ్మెల్యే గంటా

ఆనందపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త



అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళ్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో రూ.1.90 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు మంచినీటి కొళాయిలకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంత్రిగా ఎమ్మెల్యేగా రూ. 4, 700కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశానని తెలిపారు. అర్హుల్కెన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని 62.95 లక్షల మందికి సామాజిక పెన్షన్ల కింద రూ.32.520కోట్లు 67లక్షల మందికి తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు ఇస్తున్నామని వివరించారు. 46,85లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద మూడు విడతల్లో రూ.20వేల పెట్టుబడి సాయాన్ని అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం రూ. 2,684 కోట్లు మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. కొత్తగా 1,09 లక్షల వితంతువు పెన్షన్లు మంజూరు చేశారని భీమిలికి 768కేటాయించగా ఆనందపురం మండలం తర్లువాడలో కొమ్మాదిలో కొత్త వితంతువు పెన్షన్లనున ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లబ్ధిదారులకు అందజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గంటా శ్రీనివాసరావు ఆనందపురం మండలం తర్లువాడలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి మంచినీటి కొళాయి సరఫరాలను ప్రారంభించారు. స్థానిక ఎంపీపీ ఆఫీస్ సమీపంలోని మహిళ మార్ట్‌లో ఆనందపురం శొంఠ్యాం బొయిపాలెం, లక్ష్మీపురం, పెద్ద నాగమయ్యపాలెం రెడ్డిపల్లి, తాళ్లవలస, చిప్పాడ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఎగ్‌కార్ట్ వాహనాలను పంపిణీ చేశారు. భార్యభర్తల జీవన విధానంపై అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ కేంద్రాన్ని గంటా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె సంగీత్ మాధుర్ ఎం పి డి ఓ జానకి ఎమ్మార్వో ఎస్ శ్రీనుబాబు ఆనందపురం టీడీపీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, తర్లువాడ సర్పంచ్ లు బి ఆర్ బి నాయుడు, బలిరెడ్డి మల్లికార్జునరావుపార్టీ నాయకులు కోరాడ వైకుంఠం కురుమిన లీలావతి గంద్రెడ్డి సోమినాయుడు, కె శ్రీకాంత్‌రాజు, పిల్లా వెంకట్రావు గరే గుర్నాథ్, మామిడి దుర్గారావు నాగోతి సత్యనారాయణ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి పాలిటెక్నిక్ కాలేజీ వద్ద విజిబుల్ పోలీసింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పాలిటెక్నిక్ కాలేజీ వద్ద శుక్రవారంఉదయం పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ మార్గదర్శ కత్వంలో పెందుర్తి ఎస్సై విజయ్ కుమార్ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. అక్కడున్న విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి పలు సూచనలు చేశారు. నేటి యువతగా బాధ్యతాయుతంగా నడవాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, నిషేధిత మాదక ద్రవ్యాల రవాణా, గంజాయి సేవనంలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల ప్రభావం గురించి వివరంగా చర్చిం చారు. విద్యార్థులలో నైతిక విలువలు, శ్రమతో కూడిన జీవితమే నిజమైన విజయం అందించగలదని ప్రేరణా త్మకంగా వివరించారు. ఎలాంటి అపరిచిత లింకులు, సోషల్ మీడియా వంచనలకు లోనవకూడదని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినపుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు.. రిమాండ్..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో ఓ వ్యక్తిని నాలుగో పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చారు. తనకు ఉద్యోగం ఇప్పిస్తానని లక్షల కాజేసిన మోసగాడి పై చర్యలు తీసుకోవాలని గత కొంత కాలంగా వేపాడ పవన్ కుమార్ అనే వ్యక్తి పోలీసుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన సంగతి తెలిసిందే..ఈ మేరకు పవన్ మనస్థాపానికి గురైన బాధితుడు గత సోమవారం ఉదయం పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద పిజిఆర్ఎస్ జరుగుతుం డగా పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోగా పక్కనే ఉన్న పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం నాలుగవ పట్టణ పోలీసు లు బాధితుడు అయిన పవన్ వద్ద వివరాలు చేకరించి విచారించగా హింగుల సంజయ్ రెడ్డి ఉద్యోగం పేరిట లక్షల్లో వసూలు చేసినట్లు బ్యాంక్ స్టేట్ మెంట్లు ఆధారాలు బాధితుడు పోలీస్ లకు అందించారు. అనంతరం మోసగాడు హింగుల సంజయ్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నంబర్ 159/2025, 21(1),(2),(3), 318(4) సెక్షన్ల తో కేసు నమోదు చేశారు. అనంతరం సంజయ్ రెడ్డిని కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

## ఔషధాల వినియోగంలో అప్రమత్తత అవసరం

### గీతంలో డిసిఎఫ్ సహాయ డైరెక్టర్ విజయకుమార్

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త



ప్రజారోగ్య సంరక్షణలో ఔషధాల పాత్ర కీలకం అని ముఖ్యంగా నిషేధిత ఔషధాలను అవసరం లేకపోయిన యాంటీబయాటిక్‌లను వాడటం వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాద్యత ఫార్మసిస్టులపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) సహాయ డైరెక్టర్ ఎస్ విజయకుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో ఫార్మశీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సహజ సిద్ధమైన ఔషధ వినియోగం నుంచి సంథటిక్ ఔషధాల వినియోగం ఎలా అభివృద్ధి చెందిందో ఆయన వివరించారు. వైరల్ ఇన్‌ఫెక్షన్‌లకు యాంటీబయాటిక్‌లను విచ్చలవిడిగా వాడటం ఎంతటి ప్రమాదికరమెూ తెలియజేశారు. ప్రజలలో ఔషధ నిరోధక శక్తి తగ్గిపోవడానికి మితిమిరీన యాంటీబయాటిక్ ఔషధాలు కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. ఫార్మసిస్టులు నైతిక ప్రవర్తనతో ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఔషధాలను ప్రజలకు అందేవిధంగా చూడాలని సూచించారు. డిసిఎ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎమ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృత్రిమ మేధ ఫార్మశీ, వైద్య ఆరోగ్య రంగంలో పెనుమార్పులను తీసుకువస్తోందని దానికి తగ్గట్టుగా విద్యార్థులు లోతైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. గత 13 సంవత్సరాలలో పరిశ్రమలలో పని చేసిన అనుభవంతో ప్రభుత్వ రంగంలో సేవలు అందిస్తున్నాట్లు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొ.ఎస్ శ్రీనివాస్ గీతంలో ఫార్మశీ పరిశోధనలు వివరించారు. డా.జి.సౌజన్య సంధాన కర్తగా వహించారు.

## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 20 వినతులు

### జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం ఆగస్టు-01 ప్రభాతవార్త




మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కి సంబంధించి 20 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్ లో నందు సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 05, 3వ జోన్ కు 06, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 02, 6వ జోన్ కు 01, 8వ జోన్ కు 04 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## సమాజంలో అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### నూతన వితంతు పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్

విశాఖపట్నం ఆగస్టు 01 ప్రభాతవార్త



సమాజంలో అన్ని వర్గాల సంక్షేమము, అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం మని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 8వ జోన్ 96 వ వార్డు పరిధిలోని దుర్గా ఆదర్శనగర్ లో నూతన వితంతు పింఛన్లు తోపాటు వృద్దులు దివ్యాంగులకు ప్రభుత్వ సామాజిక పింఛన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సమాజంలో పేద, బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువుల కష్టాలను తగ్గించి వారికి గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతినెలా ఒకటవ తేదీన సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఒక్కటి అంచెలంచెలుగా అమలు చేస్తుందని, అందులో భాగంగా ఆగస్టు 15వ తేదీ నుండి రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. అలాగే 96వ వార్డు దుర్గ ఆదర్శనగర్ లో వితంతు పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏపీడి చిరంజీవి, వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు ఆళ్ల రమేష్, కిల్లి రమేష్, పీలా జితేంద్ర, వానపల్లి నర్సింగరావు, మహేష్, పవన్ పుత్ర, పెంటకోట శ్రీను, వెల్ఫేర్ కార్యదర్శి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెదుళ్ళవలస యువతకు పోలీసు ఉద్యోగాలు



గరివిడి ఆగస్టు,1 ప్రభాత వార్త

మండలంలోని వెదుళ్ళవలస గ్రామానికి చెందిన ఐదుగురు యువతీ,యువకులు పోలీసు ఉద్యోగాలకు అర్హత సాధించి ఉద్యోగాలకు ఎంపికయ్యారు.నలుగురు, యువకులు, ఒక యువతి ఉద్యోగాలు పొంది వెదుళ్ళవలస గ్రామ కీర్తి నిలిపారు. ప్రభుత్వ పోలీసు ఉద్యోగ భర్తీలో వెదుళ్ళవలస యువత రాత పరీక్ష,శారీరక దారుఢ్య పరీక్ష,వైద్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందడం ముదావహం. నిరంతర శ్రమ,నిత్యసాధన తో ఒకే గ్రామానికి చెందిన సుంకరి రమేష్ ( సివిల్), అగురు వసంత ( సివిల్), ఎత్తుల సురేష్ (ఏపీఎస్పీ), గుడివాడ షణ్ముఖ( ఏపీఎస్పీ), విసినివిరి శ్రీను (ఏపీఎస్పీ), లు పోలీసు ఉద్యోగాలు పొందడం పట్ల ఆగ్రామ సర్పంచ్, పెద్దలు,తో పాటు బిజెపి చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావుతదితరులు హర్షం వ్యక్తం చేసి యువతకు అభినందించారు.

## ఫేకర్ సమస్య పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కిమిడిని కలసిన ఫేకర్ కార్మికులు

గరివిడి ఆగస్టు ,1ప్రభాత వార్త



ఫేకర్ కర్మాగారం కూల్చివేత నిలుపుదల చేసి,కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఫేకర్ కార్మికులు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావుకి విన్నవించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనకు సమర్పించి సమస్య పరిష్కరిం చాలని వారు అభ్యర్థించారు.కార్మికులను ఉపాధి కి దూరంచేసే విధానం పై కార్మికలోకం ఆందోళన వ్యక్తం చేసింది. కాగా ఎమ్మెల్యే కళా వెంకట రావు సానుకూలంగా స్పందించారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. కోడూరు మాజీ సర్పంచ్ అడపా సూర్యనారాయణ నేతృత్వంలో కూడా ఎమ్మెల్యేకి , గరివిడి తహసీల్దార్ చింత బంగార్రాజు కి పెక్కు సంఖ్యలో కార్మికులు ఫేకర్ కర్మాగారం కూల్చివేత నిలుపుదల కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు.

## ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు పేదలకు వరాలు : చింతల రామకృష్ణ



రామభద్రపురం, ఆగస్టు ,1ప్రభాత వార్త

ఈరోజు పెన్షన్ పంపిణి టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, శ్రీకాకుళం జిల్లా నియోజకవర్గం పరిశీలకులు చింతల రామకృష్ణ ఎంపీడీవో సి.హెచ్ సన్యాసిరావు బుసాయవలస, రామభద్రపురం గ్రామ పంచాయతీలో పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ నెల మన మండలానికి కొత్తగా 152 స్పౌస్ పెన్షన్స్ శాంక్షన్ కావడం జరిగినది.2019 నుంచి ఇప్పటివరకు పెన్షన్ తీసుకున్న భర్త చనిపోయినట్లయితే వాళ్ల భార్యకు పెన్షన్ సాంక్షన్ కావడం జరిగినది.ఈ కార్యక్రమంలో బుసాయవలస(మరక తిరుపతి, గంట సాయి, వార్డు మెంబర్లు) రామభద్రపురం చింతల రామకృష్ణ ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగినది.

## టిడిపి మండల కమిటీ అధ్యక్షుడిగా సత్యనారాయణ మరోసారి ఎన్నిక

భోగాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ భోగాపురం మండల కమిటీ అధ్యక్షులుగా పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భోగాపురం లోని పార్టీ కార్యాలయంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం "కార్యకర్తే అధినేత" అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. భోగాపురం మండల పార్టీ కమిటీలను నియమిం చుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిప్రాయం మేరకు భోగాపురం మండలం పార్టీ నూతన అధ్యక్షులుగా కర్రోతు సత్యనారాయణ ను కొనసాగించేందుకు పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా తీర్మానించారు. పార్టీ పరిశీలకుడు పరిశీలకులు ఎండి నజీర్ ,మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ,క్లస్టర్ ఇంచార్జ్ దాసరి అప్పలస్వామి ,భోగాపురం సీనియర్ నాయకులు నీలాపు అప్పల రామిరెడ్డి, కోరాడ తాతారావు , సిరపు శ్రీను , పిడుగు వెంకట సత్యం , గరి వెంకటరమణ , కోల రామసూరి , రౌతు రామకృష్ణ, రీసు రమణ,కర్రోతు రాజు ,పతివాడ శంకర్రావు,మౌళి వర్మ టిడిపి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను సద్వినియోగం చేసుకోవాలి



భోగాపురం,ఆగస్టు 1, ప్రభాతవార్త

నిరుపేదలయిన వృద్ధులు, వితంతువులు, దివ్యంగులకు ఆసరాగా కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ లోకం నాగ మాధవి సూచించారు. మండల కేంద్రం భోగాపురం గ్రామ పంచాయతీలో పలువురు లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్ సొమ్మును ఆమె శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు రక్ష ఎన్టీఆర్ భరోసా పెన్షన్ : ఏపీమార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రా జు

నెల్లిమర్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త



రాష్ట్రంలోని నిరుపేదలైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను రక్ష వంటిదని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగారు రాజు అన్నారు. చింతపల్లి, పతివాడ గ్రామాల్లో శుక్రవారం జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భర్త లేదా భార్యను కోల్పోయిన పింఛనుదారుల స్థానంలో కొత్తగా మంజూరైన పింఛన్ సొమ్మును బంగారు రాజు తన చేతుల మీదుగా పంపిణీ చేశారు.మాజీ జెడ్పీటీసీ ఆకిరి ప్రసాద్ రావు ,రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం , ఎంపీటీసీలు మైలపల్లి తాత , కొమర దేవుడమ్మ , సర్పంచ్ పైడి రమణ, పార్టీ నాయకులు పతివాడ వెంకటరమణ ఆకుల రామ నాయుడు, ఆకుల రమణ, నూకరాజు, నమ్మి రమణ ఎంపీడీవో ఎం.రాధిక ,సచివాలయం సిబ్బంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం : ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి



మెరకముడిదాం, ఆగస్టు 1, ప్రభాతవార్త

తల్లి పాలు బిడ్డ హక్కు అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు శ్రీదేవి అన్నారు. శుక్రవారం బైరిపురం, మండలంలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా బైరిపురం అంగన్వాడీ కేంద్రంలో పర్యవేక్షకురాలు శ్రీదేవి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకి అమృతం వంటివని బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి పాలు బిడ్డకుఇవ్వాలన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వడమే శ్రేయస్సుకరం అన్నారు. బిడ్డకు పాలివ్వడం తల్లి ఆరోగ్యానికి మంచిదన్నారు.తల్లిపాలు తొలి టీకా కాబట్టి కుటుంబ సభ్యులు బిడ్డకు పాలివ్వడం లో తల్లిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం తల్లిపాల ఆవశ్యకతను తెలియచేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం రామలక్ష్మి, ఆశ, లబ్దిదారులు కలిసి ర్యాలీ నిర్వహించారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక సందర్శన.. ఎమ్మార్సీలో రికార్డుల పరిశీలన

### గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 విద్యార్థులకు దిశా నిర్దేశం

మెరకముడిదాం, ఆగస్టు 1, ప్రభాతవార్త



శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యాల నాయుడు గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల రిజిస్టర్లను రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మమేకమై, వారి అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు నోటు పుస్తకాలను కూడా పరిశీలించి తగు సూచనలు సలహాలు విద్యార్థులకు ఇచ్చారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు డైట్ అధ్యాపకులు పాల్గొన్నారు.గ తేడాది మాదిరే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా%జ%ను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఉపాధ్యాయులను, విద్యార్థుల్ని కోరారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గర్భాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సూర్యనారాయణ, మండల రెండో విద్యాశాఖ అధికారి టి. ధర్మశ్రీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నగర్ పంచాయతీకి 65 కొత్త పింఛన్లు మంజూరు



నెల్లిమర్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర్ పంచాయతీ పరిధిలోని నెల్లిమర్ల జర జాబు పేట గ్రామాలకు 65 కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయి. వీటి పంపిణీ కార్యక్రమానికి నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని శుక్రవారం కొండపేటలో లాంఛనంగా శ్రీకారం చుట్టారు. నగర పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికార తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు లబ్ధిదారు లకు పింఛన్ సొమ్మును అందజేశారు. చైర్ పర్సన్ సరోజినీతోపాటు, టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు, ఆల్తి శ్రీనివాసరావు, ఆల్తి తేజేశ్వరరావు, నడిపేన నారాయణరావు, కౌన్సిలర్ పైల భారతి, జనసేన నాయకులు శంకరరావు, భాను ప్రకాష్ కమిషనర్ టి.జయరాం, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని వల్లూరు పెద్దతరమి బొడ్డపేట గ్రామాల్లో శుక్రవారం జరిగిన కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ హాజరై తన చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు.

## పింఛన్లు పంపిణీలో రాజకీయ క్రీడలు.. వత్తాసు పలుకుతున్న సిబ్బంది

శృంగవరపుకోట,జూలై1,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వృద్ధులు,వితంతువులు,వికలాంగులు ఒంటరి మహిళలకు పింఛన్ల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తెల్లవారుజామున ఆరు గంటల నుంచే కార్యక్రమం ప్రారంభించిన సంగతి తెలిసిందే. కానీ మండలంలో మూల బొడ్డవర పంచాయతీలోని పింఛన్లు పంపిణీలో కార్యక్రమంలో రాజకీయ క్రీడలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.పంచాయతీలో కొత్తగా పది మందికి పైగా వితంతువులకు పింఛన్లు మంజూరయ్యాయని సమాచారం. అయితే ఇందులో ఎస్టీ,బీసీ,ఓసి వారన్నారు. వారందరికీ ఇంటికి వెళ్లి సచివాలయం సిబ్బంది లేదా కార్యదర్శి పింఛన్లు అందించాల్సి ఉంది.అయితే వారికి ఫించన్లు అందక పోవడంతో శుక్రవారం వారందరూ ఫించన్లు కోసం తెల్లవారు జామున బొడ్డవర సచివాలయం దగ్గరకు వచ్చి ఫించన్లు డబ్బులు అడిగారని అయితే మధ్యాహ్నం వరకు ఆగాలని ముఖ్యమైన వ్యక్తులు వచ్చి మీకు ఫించన్ల డబ్బులు అందజేస్తారని సచివాలయం కార్యదర్శి చెప్పినట్లు సమాచారం.ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రతీ నెల ఒకటవ తేదీన ఫించన్ లను వారి ఇంటి వద్దకే తీసుకెళ్లాలని నిబంధనలు ఉన్నా రాజకీయ క్రీడలు కారణంగా సచివాలయంకు ఫించన్లు కోసం వచ్చిన వితంతువులను తెల్లవారు జామున నుంచి మధ్యాహ్నం వరకు వేచి ఉంచడం సబబు కాదని పలువురు వితంతువులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.కూటమి ప్రభుత్వాన్ని నమ్ముకోవడం వలన మాకు అనతికాలంలోనే ఫించన్లు మంజూరు చేశారని ఇక ఇలా ప్రభుత్వంలో కొందరు రాజకీయ క్రీడలు ఆడుతున్నారని అలాగే సచివాలయం సిబ్బంది కూడా వారికి వత్తాసు పలకడం మంచిది కాదని పలువురు వితంతువులుతో పాటు వృద్ధులు,వికలాంగులు కూడా ఆరోపణలు వ్యక్తం చేశారని సమాచారం.ఇలా అయితే ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దృష్టికి అలాగే కలెక్టరేట్ దృష్టికి తీసుకెళతామని హెచ్చరించినట్లు తెలుస్తుంది.

## కూటమి ప్రభుత్వం లోనే మహిళలకు భద్రత-టీడీపీ అధ్యక్షులు.



శృంగవరపుకోట,జూలై1,ప్రభాతవార్త.

కూటమి ప్రభుత్వం లోనే మహిళలకు భద్రత ఉంటుందని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు తెలిపారు.ఆదివారం ఎస్.కోట పందిరప్పన్న జంక్షన్ కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భర్త మరణిస్తే భాగస్వామ్యమైన భార్యకు పింఛన్ మంజూరు చేయడానికి గత వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం అలా కాకుండా వెంటనే వితంతువుకు పింఛన్ మంజూరు చేస్తుందన్నారు.మండలానికి కొత్తగా 170వితంతు పింఛన్లు మంజూరయ్యాయని ఈసందర్భంగా కూటమి ప్రభుత్వానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## నవోదయలో ఘనంగా ముగిసిన రీజియన్ హ్యాండ్ బాల్ పోటీలు.

శృంగవరపుకోట,ఆగస్టు1,ప్రభాతవార్త



మండలంలోని కిల్తపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన హైదరాబాద్ రీజియన్ హ్యాండ్ బాల్ పోటీలు ఘనంగా ముగిసాయి.నవోదయ ప్రిన్సిపాల్ వి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ హెచ్ఎఫ్ఐ సెక్రటరీ ఎస్.రాజారావు నేతృత్వంలో హ్యాండ్ పోటీలు జరిగాయి.పోటీల్లో ఎనిమిది క్లస్టర్ల నుంచి 378మంది అథ్లెట్ లు పాల్గొన్నారు.ఇందులో బాలురు బాలికలు ఉన్నారు.పోటీల్లో యానం క్లస్టర్ అథ్లెట్లు మంచి ప్రతిభను ప్రదర్శించి ఓవరాల్ చాంపియన్ షిప్ ను గెలుచుకున్నారు.పోటీల్లో ఎంపికైన అథ్లెట్‌లు త్వరలో బీహార్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో హైదరాబాద్ రీజియన్ తరుపునప్రాతినిధ్యం వహించనున్నారని అసోసియేషన్ కార్యదర్శి రాజారావు తెలిపారు.పోటీల్లో గెలుపొందిన అథ్లెట్ లకు ప్రిన్సిపాల్ దుర్గాప్రసాధ్ బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు.ఈకార్యక్రమంలో రిఫరీలు,పిఇటీలు,ఎస్కార్టు,ఉపాధ్యాయులు, అథ్లెట్ లు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నేత పతివాడ అప్పారావుకు ఎంఎల్‌సిలు.. బొత్స, సురేష్ బాబు పరామర్శ



నెల్లిమర్ల, ఆగస్టు 1,. ప్రభాతవార్త

మండలంలోని కొండగుంపాం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు, నెల్లిమర్ల జూట్ మిల్ శ్రామిక సంఘం మాజీ అధ్యక్షుడు పతివాడ అప్పారావును మాజీ మంత్రి, శాసన మండలి లో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ శుక్రవారం పరామర్శ చేశారు. అప్పారావు గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం విశాఖలో ఉన్న తన కుమారుడి ఇంటి వద్ద ఉంటున్నారు. విషయం తెలుసుకున్న బొత్స సత్యనారాయణ అప్పారావ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి అప్పారావును కలుసుకున్నారు. అనారోగ్యం నుంచి వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), పార్టీ సీనియర్ నాయకుడు అంబల్ల శ్రీరాముల నాయుడు, అప్పారావు కుమారుడు వెంకటేష్, సోదరుడు రమణ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఓ వరం..

గజపతినగరం, ఆగస్టు 1(ప్రభాతవార్త)



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు ఓ వరమనీ స్థానిక ఏఎంసీ చైర్మన్ పి.వి.వి. గోపాలరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ఏం. వెంకటాపురం గ్రామంలో చేపట్టిన కొత్త పెన్షన్లు పంపిణీ కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. కొత్త పింఛన్దారుల ఇంటింటికి వెళ్లి పింఛన్ల మొత్తాన్ని అందజేశారు. వృద్ధులు వితంతువులకు దివ్యాంగులకు ఈ పెన్షన్ ఎంతో భరోసాగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు :డిసిసిబి చైర్మన్ నాగార్జున..



చీపురుపల్లి ఆగస్టు1 ప్రభాతవార్త

ఉద్యోగ సమయంలో ప్రజలకు అందజేసిన సేవలతోనే ఉద్యోగులకు సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పనిచేసి పదవీ విరమణ పొందిన తమ్మిన వెంకట నరసింహమూర్తి పదవీ విరమణ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఉద్యోగస్తులు తమ అనుభవాలను మిగిలిన ఉద్యోగస్తులకు వివరిస్తూ మరింత మన్ననలు పొందాలనరు.నరసింహమూర్తి దంపతులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఇజ్జురోతు రాంబాబు, తమ్మిన అమ్మారావు, రేగిడి వాసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శ్రావణమాసం మన సంధ్యమ్మ గిఫ్టులు

సాలూరు,ఆగస్ట్ 1 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో మంత్రి సంధ్యారాణి నివాసంలో శ్రావణమాసం శుక్రవారం మహాలక్ష్మీ పూజ ఎంతో వేడుకగా నిర్వహించారు. ఈ మేరకు పూజ కార్యక్రమంలో పట్టణ ఇంకా చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి వచ్చిన మహిళలు సుమారు 15 వందలమంది పాల్గొని పూజ నిర్వహించడం పెద్ద హైలెట్. దీంతో మంత్రి సంధ్యారాణి ఆహ్వానం మేరకు స్పందించి పూజా కార్యక్రమం విజయవంతం చేసినందుకు అమ్మవారి ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టారు. అంతేకాకుండా వచ్చిన మహిళలు అందరికీ మన సంధ్యమ్మ గిఫ్ట్ సంచులు అందజేయడంతో మహిళలు ఆనందానికి హద్దులు లేవు.

## ఎర్ర సామంతవలస ఆశ్రమ పాఠశాల సందర్శన




మక్కువ ఆగస్టు1 ప్రభాతవార్త

పనసభద్ర పంచాయతీ ఎర్ర సామంతవలస గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో మరియు హాస్టల్ నోడల్ అధికారి డిడి స్వరూపారాణి శుక్రవారం సందర్శించారు. హాస్టల్ మోనిటరింగ్ మరియు వెల్ఫేర్‌లో భాగంగా హాస్టల్‌ను సందర్శించడం జరిగిందన్నారు. హాజరు, భోజన మెనూ, శానిటేషన్, విద్యార్థుల సిక్ రూమ్, వంటశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అందుతుందా లేదన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు వినియోగిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి 20 బాత్రూంలకు రిపేర్లు అవసరమని, పాఠశాల ఆవరణకు 200 మీటర్ల ప్రహరీ గోడ అవసరమని గుర్తించామన్నారు.

## నూతన పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కురుపాం, ఆగస్ట్ 1ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలిస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఎంపీడీవో బివై నాగభూషణరావు ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పౌజ్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారమే సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు.ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి,మండల కన్వీనర్ కెవి కొండయ్య, ఈఓపిఆర్డి వై.వెంకటనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గరివిడి పట్టణంలో 28 కొత్త పింఛన్లు మంజూరు



గరివిడి ఆగస్టు,1 ప్రభాత వార్త

గరివిడి పట్టణంలో గల మూడు సచివాలయాల పరిధిలో కొత్తగా 28 పింఛన్లు మంజూరు అయ్యాయి.ఈ మేరకు మంజూరు అయిన పింఛన్లు ని రెండవ సచివాలయం పరిధిలో వితంతువులకు పట్టణ టిడిపి అధ్యక్షుడు తూట శ్రీను, టిడిపి నాయకులు శీరపు శ్రీను, దుక్క రామకృష్ణ, పాకలపాటి వర్మ రాజు,గొట్టిముక్కల సత్తిరాజు, టేకు నరసింగరావు పంపిణీ చేశారు.భర్త మృతి చెందిన నేపథ్యంలో భార్యకు అందించే ఫౌజ్ పింఛన్లను పట్టణ పరిధిలో మంజూరు అవడం పట్ల పలువురు మహిళలు నాయకులు కి కృతజ్ఞతలు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## 15 లీటర్ల నాటుసారా స్వాధీనం



కురుపాం .ఆగస్ట్ 1 ప్రభాతవార్త

15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు నీలకంఠాపురం ఎస్సై నీలకంఠరావు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొండెంఖల్ గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్న సమయంలో నాటుసారా అమ్ముతుండగా పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశామని అలాగే కొత్త వ్యక్తులు రాకపోకలు గూర్చి గ్రామస్తులు దగ్గర వివరాలు సేకరించి ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలు రహదారి భద్రత నియమాలు పై పలు సూచనలు సలహాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

గరుగుబిల్లి,జులై1, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమంలు, తది తర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేక ములు తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదం ను అందజేయడం జరిగిందని తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా చంద్రన్న పెన్షన్ల పండుగ



పార్వతిపురం,ఆగష్టు01, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా చంద్రన్న పెన్షన్ల పండుగ వైభవంగా జరుగుతోందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన 80 వితంతు పెన్షన్లను శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో పట్టణ కార్యదర్శి మంచి వెంకటేష్‌తో కలిసి ఉదయం పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయచంద్ర క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ అధికారులు, మెప్మా ఎండి, కౌన్సిలర్స్, టిడిపి, నాయకులు, పాల్గొన్నారు.

## అరసాడలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

బలిజిపేట ఆగస్టు 1 ప్రభాతవార్త



బలిజిపేట మండలం అరసాడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం బాబు సూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ఎంపీపీ గుడివాడ నాగమణి ఆధ్వర్యంలో జరిగింది కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు 16 నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాన్ని ప్రవేశపెట్టి నేటికీ ప్రజలకు కనీస పథకాలు అందకుంట బాబు అంకెల మాసం చేస్తున్నారని ఎంపీపీ గుడివాడ నాగమణి తెలిపారు జడ్పిటిసి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను గాలికి వదిలి తన ప్రలోభాలకు ప్రధానంగా సీఎం కుర్చీలో కూర్చోవడమే తన ప్రధాన ఉద్దేశం అని ప్రజలకు ఎటువంటి మేలు జరగకుండా ప్రభుత్వం చూస్తున్నదని వ్యక్తావా చేశారు

## ఆర్ఎంపి, మందుల షాపులు తనిఖీలు

గరుగుబిల్లి,జులై 1, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్ర సాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు ఆదేశాల మేరకు శుక్రవారం వైద్య రెవిన్యూ పోలీస్ అధికారులు మందుల షాపులతోపాటు ప్రైవేటు క్లినిక్ లను తనిఖీ చేశారు. మండల తహశీల్దార్ పి బాలతో పాటు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఎంఎం కె తిరుమల ప్రసాద్, పోలీస్ అధికారులు మండల కేంద్రంలో మందుల షాపులను తనిఖీ చేయడంతో పాటు, ప్రైవేట్ క్లినిక్‌లను తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు



బలిజిపేట, జులై 1, ప్రభాతవార్త

బలిసిపేట మండలం అరసాడ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ పిఓ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పల్లిపాలు వారోత్సవాలు ర్యాలీ జరిగింది తల్లిపాలు యొక్క ఆవశ్యకత ఏ వయసు నుండి ఏ వయసు వరకు తల్లిపాలు తాగించాలి కలిగే లాభాలు గురించి వివరిస్తూ గ్రామాల్లో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు త్వరలోనే న్యాయం జరుగుతుంది-ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట,జూలై1,ప్రభాతవార్త

జిందాల్ నిర్వాసితులకు త్వరలోనే న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.ప్రభుత్వం, జిందాల్ యాజమాన్యం నిర్వాసితుల సమస్యలు పట్టించుకోవడం లేదని అందువలన కోర్టులను ఆశ్రయించామని త్వరలోనే న్యాయం జరుగు తుందని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను వితంతువులకు రక్ష : మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్

పాచిపెంట, జూలై1,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట సీఎం చంద్రబాబు నాయుడు వేశారని మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్ అన్నారు. ఒకటవ తేదీ కావడంతో శుక్రవారం ఆయన పాంచాలి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద భర్త చనిపోయి భార్యలకు (వితంతువులు) నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల కేంద్రమైన పాచిపెంటలో ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు మరియు యువ నాయకుడు నడిపిల్లి బాబా చేతుల మీదగా పింఛను పంపిణీ చేశారు.

## తల్లిపాల బిడ్డకు శ్రీరామరక్ష : సిడిపిఓ అనంతలక్ష్మి



పాచిపెంట, జూలై1,ప్రభాతవార్త

తల్లి పాలు బిడ్డ కు శ్రీరామ రక్ష అని పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి అనంతలక్ష్మి అన్నారు. మండలంలో శుక్రవారం సారాయివలస గొలుగువలస గ్రామాల్లో ఐసిడిఎస్ అంగన్వాడి కార్యకర్తలు రాలి నిర్వహించారు., మండలంలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతను వివరించారు.సూపర్వైజర్ ఇందిరా అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

### ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ సస్పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోటఔ జూలై1,ప్రభాతవార్త



ఆగష్టు పేదల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఎక్కువ మందికి లబ్ది చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసి నూతనంగా 1.09 లక్షల మందికి పంపిణీ చేస్తున్నదని న్ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారిలి తెలిపారు. లక్కవరపుకోట మండల కేంద్రం లక్కవరపుకోట గ్రామంలో శుక్రవారం భర్త చని పోయిన వారికీ భర్త పెన్షన్నో భార్యకి ఇచ్చే స్పౌజ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు పుట్టా సుధాకర్,జామి గణేష్,ఎంపీడీఓ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్బిలిలో ఏనుగులు అలజడి

కురుపాం, ఆగస్ట్ 1,ప్రభాతవార్త



మండలంలోని దుర్బిలి గిరిజన గ్రామ పరిసర కొండల్లో గల జీడి, మామిడి తోటల్లో ఏనుగుల గుంపు సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ గిరిజన ప్రజలు పోడు వ్యవసాయం నిమిత్తం కొండలు పైకి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ వెళ్లాలని అలాగే పరిసర ప్రాంతాల ప్రజలు ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆ రహదారి వెంట ప్రయాణించాలని సూచిస్తున్నారు.




SHOWROOMS: ANDHRA PRADESH: RENAULT SRIKAKULAM Ph: 8448481380. RENAULT VISAKHAPATNAM Ph: 8527240397.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.